ISSN : 0971-8729

# యోజన

సంపుటి : 46 సంచిక : 10 అభివృద్ధి మాసపత్రిక ఆగష్టు, 2018 ₹ 22

## సామాజిక సాధికారత

సామాజిక న్యాయం, సాధికారత
నీలం సహాని

దళితులు, గిరిజనులలో సామాజిక మార్పు
ఎస్ శ్రీనివాసరావు, సుందరేశ డి.ఎస్.

దివ్యాంగులకు సాధికారత
డాక్టర్ సంధ్యా లిమాయే

ప్రత్యేక వ్యాసం :
బలహీనవర్గాల సాధికారత - అభివృద్ధి అవకాశాలు
డాక్టర్ మునిరాజు ఎస్.బి.

విశిష్ట వ్యాసం :
సమ్మిళితవృద్ధి - బలహీనవర్గాలలో పారిశ్రామిక స్ఫూర్తి
డాక్టర్ సునీల్ శుక్లా





SHIELD OF PROTECTION
FOR YOUR CAR ENGINE
SERVO® FUTURA-G+
SLUDGE
SERVO
WEAR
HEAT
2% FUEL ECONOMY*
• Engine oil for petrol & diesel cars/SUVs
• Protects cylinder liner & cam from wear
SERVO
FUTURA-G+
5W-30
IndianOil SERVO®
WORLD-CLASS LUBRICANTS
facebook.com/IndianOilCorpLimited | twitter.com/IndianOilcl | www.servo.in
* As per M111 Fuel Economy Test

ISSN : 0971-8729

మమ్మల్ని కలవండి: https://www.facebook.com/pages/Yojana-journal

e-mail : yojanatelugu@gmail.com e-mail : yojana.telugu@nic.in

**ఆగష్టు, 2018** **సంపుటి : 46** **సంచిక : 10** **యోజన**

ఆనోభద్రా క్రతవోయన్తు విశ్వతః
(ఉత్తమ భావాలు అన్నివైపుల నుండి రావాలి)

**1973 నుండి**

ముఖ్య సంపాదకులు : **దీపికా కచ్చల్**
సీనియర్ సంపాదకుడు : **విజయకుమార్ వేదగిరి**
సంపాదకుడు : **మహమ్మద్ సిరాజుద్దీన్**

దేశం ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక సమస్యలపై విస్తృత చర్చకు యోజన ఒక వేదిక. దీనికోసం ప్రభుత్వ విధానాలపై పరిశీలనకు వ్యాసాల రూపంలో వెసులుబాటు కల్పిస్తోంది. యోజన కేవలం ప్రభుత్వ వాణిని వినిపించే బాకా కాదు. ఈ మాస పత్రిక అస్సామీ, బెంగాలీ, ఇంగ్లీష్, గుజరాతీ, హిందీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడియా, పంజాబీ, తమిళ్, తెలుగు మరియు ఉర్దూ భాషలలో ప్రచురించబడు తున్నది.

చీఫ్ ఎడిటర్ కార్యాలయం: రూం నెంబర్-660 సూచనాభవన్; సి.జి.ఓ. కాంప్లెక్స్; లోధీ రోడ్; న్యూ ఢిల్లీ-110 003. ఫోన్: 011-24362971.
ఈ-మైల్: yojanace@gmail.com:
వెబ్ సైట్: www.yojana.gov.in;
www.publicationsdivision.nic.in

యోజన ఇంగ్లీష్; రూం నెంబర్ 647; సూచన భవన్; సి.జి.ఒ. కాంప్లెక్స్; లోధీ రోడ్; న్యూ ఢిల్లీ-110 003.

సంయుక్త సంచాలకుడు (ప్రోడక్షన్) : **వి.కె. మీనా**

మా ప్రతినిధులు: ఆహ్మదాబాద్: శ్రీమతి అమిత మారు; బెంగుళూరు: కుమారి ఎస్. పునీత; చెన్నై: ఏ. ఇలంగోవన్; గువహటి: ఆనుపమ దాస్; హైదరాబాద్: విజయకుమార్ వేదగిరి; కొల్ కత్తా: శ్రీమతి రమా మండల్; ముంబై: ఉమేష్ సదాశివరావు ఉజ్గరె; తిరువనంతపురం: శ్రీమతి కె. ధన్య సన్యాల్; జలంధర్: శ్రీమతి గగన్ దీప్ కౌర్ దేవగన్; భుబనేశ్వర్ గిరీష్ చంద్ర దాస్.

**సూచన:** ఈ పత్రికలోని వివిధ వ్యాసాలలో వెలువరించిన అభిప్రాయాలు ఆయా వ్యాస కర్తలవే గానీ, ప్రభుత్వానివి కావు.

వ్యాసాలలో ఉపయోగించిన ఏ దేశానికి చెందినవైనా జెండాలు, మ్యాపులు కేవలం సూచనప్రాయమేగానీ, అధికార మ్యాపులను ప్రతిఫలించవు. చట్టపరమైన సూచికలు కూడ కావు.

ఈ పత్రికలో వచ్చే ప్రకటనలలోని నిజనిజాలను పాఠకులు ముందుగా నిర్ధారించుకోవలసిందిగా మనవి. వీటిలోని ఏ అంశానికీ యోజన బాధ్యత వహించదు.

**చందా:**

యోజన మాసపత్రిక ఏ భాషదైనా సంవత్సర చందా రూ. 230/- రెండు సంవత్సరాలకు రూ. 430/- మరియు మూడు సంవత్సరాలకు రూ 610/- విదేశాలకైతే ఇవే చందారేట్లతో పాటు, ఇండియా పోస్టు వారు నిర్ణయించిన ఎయిర్ మెయిల్ ఛార్జీలను చెల్లిస్తే చాలు.

**నూతన చందాలు, నవీకరణలు, ఫిర్యాదులకు సంప్రదించండి : యోజన (తెలుగు), రూం.నం. 205, సి.జి.ఒ. టవర్స్, కవాడిగూడ, హైదరాబాద్ - 80.**
ఫోన్ **040-27546313; 011-24367453** లేదా
**ఈ-మెయిల్: yojanatelugu@gmail.com; www.pdjucir@gmail.com**

## ఈ సంచికలో...

1. సామాజిక న్యాయం, సాధికారత
– *నీలం సహాని.....................5*

2. దళితులు, గిరిజనులలో సామాజిక మార్పు – *ఎస్ శ్రీనివాసరావు*
– *సుందరేశ డి.ఎస్...............9*

3. దివ్యాంగులకు సాధికారత
– *డాక్టర్ సంధ్యా లిమాయే....12*

4. బలహీనవర్గాల సాధికారత – అభివృద్ధి అవకాశాలు
– *డాక్టర్ మునిరాజు ఎస్.బి........15*

5. సమ్మిళితవృద్ధి – బలహీనవర్గాలలో పారిశ్రామిక స్ఫూర్తి
– *డాక్టర్ సునీల్ శుక్లా...........20*

6. భారత రాజ్యాంగం – ఎస్సీ, ఎస్టీ, బీసీలు – సామాజిక న్యాయం
– *బి.ఎస్.రాములు.............23*

7. మైనార్టీ వర్గాలకు విద్య ద్వారా సాధికారత
– *యస్.యమ్.డి.షరీఫ్........28*

8. విజ్ఞాన విపంచి
– *ప్రాతూరి పోతయ్య శర్మ......30*

9. దర్పణం................................*33*

10. వృధ్యాప్య సమస్యలు ... వాస్తవ పరిశీలన
– *శ్రీమతి షేలు శ్రీనివాసన్.......35*

11. పంచాయతీరాజ్ వ్యవస్థలో అట్టడుగు వర్గాలకు సాధికారత
– *డాక్టర్ టి. బ్రహ్మానందం*
– *డాక్టర్ కె.వి. శ్రీనివాస్...........39*

12. మహిళా సాధికారత తెలంగాణ పథం
– *డా॥ బొల్లేపల్లి సుదక్షణ.....43*

13. మన మాతృమూర్తుల సంరక్షణ
– *మనీషా వర్మ,– పూజా పస్సి ........48*

14. తెలంగానం.........................*51*

15. గ్రామస్వరాజ్యం – సర్వతోముఖాభివృద్ధి
– *టంగుటూరి శ్రీరామ్..........52*

16. గ్రామీణ రైతాంగ వికాసానికి ప్రభుత్వ పథకాలు
– *ఎం. కృష్ణ ఆదిత్య...........54*

**పేజీల సంఖ్య 60**

**Sales Emporia:** New Delhi: Soochna Bhawan, CGO Complex, Lodhi Road; New Delhi-110003 (Phone No: 011-24365610). Delhi: Hall No. 196; Old Secretariat; Delhi-110 054(Phone: 01123890205). Navi Mumbai: 701, B Wing, 07th Floor, Kendriya Sadan, Belapur-400 614 (Phone: 022-27570686). Kolkatta: 8, Esplanade East-700 069 (Phone:033-22486696). Chennai: ‘A’ Wing, Rajaji Bhawan, Basant Nagar-600 090 (Phone: 04424917673). Thiruvananthapuram: Press Road; Near Govt. Press-695 001 (Phone:0471-2330650). **Hyderabad: Room No. 204, Second Floor, CGO Towers, Kavadiguda-500 080 (Phone: 040-27535383).** Bengaluru: First Floor, ‘F’ Wing, Kendriya Sadan, Koramangala-560 034 (Phone:080-25537244). Patna: Bihar State Co-operative Building, Asoka Rajpath-800 004 (Phone:0612-2675823). Lucknow: Hall No.1, Second Floor, Kendriya Bhawan, Sector-H, Aligunj-226 024 (Phone: 0522-2325455). Ahmadabad: Ambica Complex, First Floor, Above UCO Bank, Paldi-380 007 (Phone: 079-26588669). Guwahati: House No. 4, Pension Para Road-781 003 (Phone:030-2665090).


ISSN : 0971-8729

# యోజన

చీఫ్ ఎడిటర్స్ డెస్క్

## సంపాదకీయం

### పదండి ముందుకు




సశక్తీకరణ అంటే వ్యక్తిగా తనపై తాను నియంత్రణను అందిపుచ్చుకోవడం. అదే విధంగా సాంఘిక సశక్తీకరణ అంటే సమాజంలోని అన్నీ వర్గాలూ తమ కాళ్లపై తాము నిలబడి, తమకు సంబంధించిన నిర్ణయాలను తామే తీసుకోగలగడం. అయితే ఇది ఒక్కొక్క వర్గానికీ ఒక్కొక్క విధంగా ఉంటుంది. యువతకైతే, సామాజిక కట్టుబాట్లను లెక్క చేయకుండా తాము ఏమి అనుకుంటే అది చేయడం. పెద్దలకైతే గౌరవప్రదంగా తమ చరమ జీవితాన్ని గడపడం. మగవారికి ఆర్థిక స్వాతంత్ర్యం. ఆడవారికి లింగ వివక్షత లేని ప్రపంచం. సమాజం ప్రగతి పథంలో నడవాలంటే, అన్ని వర్గాలూ సమానంగా అభివృద్ధి చెందటం. అన్ని అభివృద్ధి పథకాలు, కార్యక్రమాలను సమన్వయపరచి అందరికీ సమానంగా అవకాశాలను కలగచేసినప్పుడే ఇది సాధ్యమవుతుంది. ఇందుకోసం ప్రభుత్వం బహుముఖ వ్యూహాన్ని రూపొందించడానికి కృషి చేస్తున్నది.

ఏ దేశానికైనా అభివృద్ధిలో మహిళలు ఒక అనివార్యమైన సాధనం. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ మాటల్లో మహిళల సశక్తీకరణ అంటే, మొత్తం కుటుంబ సశక్తీకరణ. మన దేశంలో నేటి పరిస్థితి అయితే, ఆడపిల్ల జన్మించిన నాటి నుండి పోరాటం మొదలవుతుంది. ఇంకా చెప్పాలంటే, ఆడపిల్ల పుట్టటానికి కూడా పోరాటం చేయవలసి వస్తున్నది. ఈ పరిస్థితిని గమనించి ప్రభుత్వం మహిళా సశక్తీకరణను ప్రాధాన్యతా అంశంగా గుర్తించింది. బేటీ బచావో, బేటీ పఢావో; సుకన్యా సమృద్ధి యోజన; ప్రధాన మంత్రి మాతృ వందన యోజన వంటి అనేక పథకాలను ప్రారంభించింది. వీటివల్ల పరిస్థితి మరింత మెరుగు పడుతుందని ఆశ.

షెడ్యూల్డ్ కులాలు, జాతులు, ఇతర బలహీన వర్గాల వంటి పేద, అల్పాదాయ వర్గాల సశక్తీకరణ అంటే, మామూలుగా మనందరికీ సాధారణంగా అందుబాటులో ఉండే ఎన్నో అంశాలను వారికి అందుబాటులోకి తేవడం. అంటే, ప్రాథమిక విద్య; జీవనాధార మార్గాలు సులభంగా అందుబాటులో ఉండటం; ప్రధాన మంత్రి జన ధన యోజన పథకం; ముద్రా; వెంచర్ కాపిటల్ ఫండ్ పథకం; అంకుర సంస్థలు; స్టాండ్ అప్ ఇండియా; నైపుణ్య భారతం; విద్యా ఉపకారవేతనాలు; ఉద్యోగాలలో రిజర్వేషన్లు వంటి ఎన్నో సౌకర్యాలను, అభివృద్ధి నిధుల సులభ కేటాయింపు వంటి ఎన్నో చర్యలను ప్రభుత్వం చేపట్టింది. వృద్ధులు అంటే జ్ఞానానికి, అనుభవానికి నిధులు. అయినప్పటికీ, వారు జీవిత చరమాంకంలో నిర్లక్ష్యానికి గురవుతున్నారు. వృద్ధులకు సమీకృత కార్యక్రమం; రాష్ట్రీయ వయోశ్రీ యోజన; అటల్ పెన్షన్ యోజన; వయ వందన యోజన వంటి అనేక పథకాలు వృద్ధులకు గౌరవంగా ఆర్థిక స్వాతంత్ర్యంతో జీవించే వెసులుబాటును కల్పిస్తున్నాయి. ఇక దివ్యాంగులదైతే మరో కథ. వారి వైకల్యం అనేకసార్లు, సమాజానికి వారు భారమేమో అనిపిస్తుంటుంది. సశక్తీకరణకు వారి అవసరాలు పూర్తిగా భిన్నమైనవి. వీటికి అనుగుణంగానే పథకాలను రూపొందించాల్సి ఉంటుంది. అనేక సౌకర్యాలను నూతన సాంకేతికత సహాయంతో కల్పించాలి. మాధ్యమిక స్థాయిలో ప్రత్యేక విద్యా విధానం; సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చే విధానాలు; దీనదయాళ్ దివ్యాంగుల పునరావాస పథకం వంటి అనేక ప్రోత్సాహక చర్యలు దివ్యాంగులకు నాణ్యమైన జీవనాన్ని అందిస్తున్నాయి.

గిరిజనులకు, వారి ఉనికికి హామీతోనే సశక్తీకరణ ప్రారంభమవుతుంది. తరచుగా ప్రభుత్వ ప్రధాన కార్యక్రమాలు వారిని ఒంటరి భావనకు గురిచేస్తున్నాయి. ప్రభుత్వం ఇటీవల చేపట్టిన గిరిజన విద్యార్థులకు ఉన్నత చదువులకు ఉపకారవేతనాలు- వృత్తి విద్య శిక్షణ; అటవీ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర; అటవీ హక్కుల పరిరక్షణ చట్టం కింద అంతరించిపోతున్న గిరిజన తెగల ప్రత్యేక పరిరక్షణ వంటి అనేక చర్యలు వారికి కొంత జీవన వెసులుబాటును కలిగిస్తున్నాయి. అభివృద్ధిపథంలో ముందడుగు వేయడమంటే, వెనుకబడిన వారితో సహా అందరినీ కలుపుకునిపోవడమని మనకు తెలుసు. ఈ బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉంటుంది. ప్రభుత్వం ఇప్పటికే తన పథకాల ద్వారా మొదటి అడుగు వేసింది.

■

# సామాజిక న్యాయం, సాధికారత

## (సబ్‌కా సమ్మాన్ సబ్‌కా ఉథ్థాన్)

- నీలం సహాని



**సమాజంలో ఎస్.సి., మరియు ఎస్.టి. వర్గాల వారి గౌరవ మర్యాదలను కాపాడడానికి ఒక ముఖ్య చట్టాన్ని 1989లో తెచ్చారు. షెడ్యూల్డ్ కేస్ట్స్ అండ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీస్) యాక్ట్, 1989 ద్వారా వారికి పూర్తి రక్షణ లభిస్తున్నది. ఈ చట్టానికి మరింత శక్తిని కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం, ఏప్రిల్ 14, 2016 నుండి సవరణలను చేసి అమలు చేస్తున్నది. ఈ సవరణల మేరకు 47 విధాల అత్యాచార నేరాలకు సంబంధించి బాధితులకు చెల్లించే నష్టపరిహారం మొత్తాలను గణనీయంగా పెంచారు.**

సమాజంలో అట్టడుగు స్థాయిలో జీవిస్తున్న, బలహీన వర్గాల ప్రజలందరినీ ప్రధాన జీవన స్రవంతిలో భాగస్వాములను చేసి, వారి అభ్యున్నతికి, వారికి మెరుగైన, గౌరవప్రదమైన జీవనాన్ని సమకూర్చడం, వారందరూ భారతదేశ ప్రగతిలో భాగస్వాములయ్యే రీతిలో, భారత ప్రభుత్వ సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వశాఖ నిరంతరం కృషి చేస్తున్నది. సమాజంలోని వెనుకబడిన వర్గాలైన ఎస్.సి., ఓ.బి.సి., ఇతర బడుగు ప్రజలకు మెరుగైన ఆర్థిక పరిస్థితిని, ఉన్నత విద్యను, సామాజిక సాధికారతను కల్పించడానికి అనేక పథకాలను అమలు చేస్తున్నది. బడుగు వర్గాలకు తమ హక్కుల పట్ల అవగాహన కల్పించి, వారి సమస్యలను పరిష్కరించేందుకుగాను వివిధ ప్రభుత్వ పథకాలలోను, కార్యక్రమాలలోను వారికి ప్రాధాన్యత ఇవ్వడమే ఈ శాఖ ప్రధాన లక్ష్యం. ప్రభుత్వం చేపడుతున్న వివిధ పథకాలు, కార్యక్రమాలలో, దేశంలోని వెనుకబడిన తరగతుల వారందరికీ ప్రత్యేక లక్ష్యాలను నిర్ధారిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం గ్రామ స్వరాజ్ అభియాన్, ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్ ప్రోగ్రాం మరియు మిషన్ అంత్యోదయ తదితర ప్రత్యేక పథకాలను దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నది.

**వెనుకబడిన వర్గాల జనాభా వివరాలు :**

- జనాభా లెక్కలు - 2011 ప్రకారం భారతదేశ జనాభాలో 16.62 శాతం మంది షెడ్యూల్డ్ కులాల వారు ఉన్నారు.
- దేశవ్యాప్తంగా 522 జిల్లాల పరిధిలోని 46,859 గ్రామాలలోని మొత్తం జనాభాలో 50 శాతం కంటే ఎక్కువమంది ఎస్.సి.కు చెందినవారున్నారు.
- స్వాతంత్ర్యం తరువాత ప్రత్యేకంగా ఓ.బి.సి.లకు సంబంధించి జనాభా గణన జరగలేదు. మండల్ కమిషన్ అంచనాల మేరకు దేశ జనాభాలో 52 శాతం మందిని ఓ.బి.సి.లుగా నిర్ధారించగా, ఎన్.ఎస్.ఎస్.ఓ. అంచనాల ప్రకారం 41.7 శాతం మంది ఉన్నారు. (2009-10).
- దేశ జనాభాలో సీనియర్ సిటిజన్స్ (వృద్ధులు) సంఖ్య 10 కోట్ల 36 లక్షలు.
- మొత్తం జనాభాలో ఒక శాతం ప్రజలు వివిధ రకాల హింసలకు గురవుతున్నట్లు భావిస్తున్నారు.

**షెడ్యూల్డ్ కులాల (ఎస్.సి.) అభివృద్ధి :**

దేశంలోని ఎస్.సి.లకు విద్యా సాధికారత కల్పించే లక్ష్యంతో, సామాజిక న్యాయం, సాధికారత శాఖ మొత్తం బడ్జెట్‌లో అధిక భాగం నిధులను విద్యార్థులకు ఉపకార వేతనాలు

కార్యదర్శి, కేంద్ర సామాజిక న్యాయం & సాధికారత మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ
E-mail : secywel@nic.in

(స్కాలర్‌షిప్‌లు) గా మంజూరు చేయడానికి వినియోగిస్తున్నారు. ఈ చర్యల ఫలితంగా ఎస్.సి. విద్యార్థులు చదువులలో మెరుగైన స్థానం సంపాదిస్తున్నారు. ఈ శాఖ చేపట్టిన అనేక పథకాలలో ప్రధానమైనదిగా 1944 నుంచి అమలు చేస్తున్న పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షిప్ ఫర్ ఎస్.సి. స్టూడెంట్స్ (పి.ఎం.ఎస్.ఎస్.సి.) ను పేర్కొనవచ్చును. ఈ పథకంలో ప్రతి సంవత్సరం సుమారు 55 లక్షల మంది విద్యార్థులు పోస్ట్-మెట్రిక్ లేదా పోస్ట్-సెకండరీ దశ విద్యలను అభ్యసిస్తుంటే, కొంతమంది పిహెచ్‌డి స్థాయి వరకూ చదువుతున్నారు. ఈ పథకంలో 2014-18 మధ్యకాలంలో 2,29,30,654 మంది విద్యార్థులకు మొత్తం రూ. 10,388 కోట్లు స్కాలర్‌షిప్‌ల రూపేణా అందించడం జరిగింది. ఈ పథకంతో లక్షిత వర్గాల విద్యాస్థాయి మెరుగు పడటం, డ్రాప్ అవుట్‌లు తగ్గడం, ఎస్.సి. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడం వంటి అనేక సత్ఫలితాలు కనిపించాయి. ఈ చర్యలతో భారతదేశంలోని విద్యావంతులైన మానవ వనరుల సంఖ్య గణనీయంగా పెరిగింది. గత ఆర్థిక సంవత్సరాలలో వినియోగం కాకుండా మిగిలిపోయిన రూ. 8,737 కోట్ల బకాయిలను విడుదల చేయడానికి, ఈ పథకానికిగాను 2018-19లో రూ. 3 వేల కోట్ల రూపాయలు కేటాయించడానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నిధులను వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు అందచేస్తారు. దేశంలోని ఎస్.సి. విద్యార్థుల విద్యాభివృద్ధికి చేపట్టిన మరో పథకం ప్రి-మెట్రిక్ స్కాలర్‌షిప్. యు.జి.సి.కి అనుబంధంగా నిర్వహించే ఈ పథకంలో ఉన్నత స్థాయి విద్యా పథకం ద్వారా ప్రధాన విద్యా సంస్థలలో విద్యను అభ్యసించడానికి నేషనల్ ఫెలోషిప్ పథకాన్ని అమలు చేస్తున్నారు.

సమాజంలో ఎస్.సి., మరియు ఎస్.టి. వర్గాల వారి గౌరవ మర్యాదలను కాపాడడానికి ఒక ముఖ్య చట్టాన్ని 1989లో చేశారు. షెడ్యూల్డ్ కేస్ట్స్ అండ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీస్) యాక్ట్, 1989 ద్వారా వారికి పూర్తి రక్షణ లభిస్తున్నది. ఈ చట్టానికి మరింత శక్తిని కల్పించడానికిగాను ప్రస్తుత ప్రభుత్వం, ఏప్రిల్ 14, 2016 నుండి సవరణలను చేసి అమలు చేస్తున్నది. ఈ సవరణల మేరకు 47 విధాల అట్రాసిటీ నేరాలకు సంబంధించి బాధితులకు చెల్లించే నష్టపరిహారం మొత్తాలను గణనీయంగా పెంచారు. నేరం తీవ్రత ఆధారంగా నష్టపరిహారం మొత్తాలను వర్గీకరించి రూ. 85 వేల నుండి రూ. 8,25,000 వరకు పరిహారం మొత్తాలను పెంచారు. పరిహారం సత్వరమే అందించేలా సవరణలను చేశారు. నిర్ధారించిన పరిహారం సొమ్ము సంబంధిత బాధితులకు 7 రోజులలోగా చెల్లించాలని, కేసును పరిశోధించి 60 రోజులలోగా ఛార్జిషీట్‌ను ఫైల్ చేసి త్వరగా ప్రాసిక్యూషన్ చర్యలు ప్రారంభించాలని చట్టంలో పేర్కొన్నారు. సంక్షేమ పథకాలను నేరుగా అమలు చేయడంతోపాటు, ఈ శాఖ షెడ్యూల్డ్ కులాల కేటాయింపులను పర్యవేక్షిస్తుంది. ఈ పథకాన్ని గతంలో ఎస్.సి. సబ్‌ప్లాన్‌గా అమలు చేస్తుండగా ప్రస్తుతం పేరు మార్చారు. ఎస్.సి., ఎస్.టి. వర్గాలకు ప్రణాళిక నిధులను, వారి అభివృద్ధి కార్యక్రమాలకుగాను కేటాయించ డానికి, జనాభా ఆధారంగా విభజించటంలో సహాయమందించ డానికి 1979-80లో స్పెషల్ కాంపొనెంట్ ప్లాన్ (ఎస్.సి.పి.)ని ఎస్.సి.లకు గాను ఏర్పాటు చేశారు. గతంలో ఉన్న ప్లానింగ్ కమిషన్ షెడ్యూల్డ్ కేస్ట్ సబ్ ప్లాన్ (ఎస్.సి. ఎస్.పి.) అమలు కోసం రూపొందించిన కన్సాలిడేటెడ్ గైడ్‌లైన్స్ మేరకు, అన్ని రాష్ట్రాలు, మంత్రివర్గాలు, శాఖలు తమ మొత్తం ప్రణాళిక నిధులలో, ఎస్.సి. జనాభా శాతం మేరకు ఆ వర్గానికి నిధులను కేటాయించాలి. ఈ పథకానికి 2017లో అల్లోకేషన్ ఫర్ ది వెల్ఫేర్ ఆఫ్ షెడ్యూల్డ్ కేస్ట్స్ (ఎ.డబ్ల్యు.ఎస్.సి.)గా పేరు మార్చారు. నీతి ఆయోగ్ రూపొందించిన విధానం మేరకు, వివిధ రాష్ట్రాలు, శాఖల నుండి పథకాల అమలు, ఫలితాలు, నిధుల వినియోగం తదితర అన్ని వివరాలను సేకరించి, క్రోడీక రించడానికి గాను డేటాను ఆన్‌లైన్‌లో పంపించ డానికి అనువుగా ఒక వెబ్‌సైట్ పోర్టల్ (e-utthaan.gov.in)ను 2017లో ఈ శాఖ ప్రారంభించింది. ఈ పథకాలకు సంబంధించిన ఆర్థిక వ్యవహారాలను పర్యవేక్షించడానికి వీటిని ప్రజా ఆర్థిక నిర్వహణ విధానం (పి.ఎఫ్. ఎమ్.ఎస్.)తో అనుసంధానించారు. దీనితో సకాలంలో పథకాల అమలును సమీక్షించ వచ్చును. క్షేత్రస్థాయి ఫలితాలను సమీక్షించ డానికి పథకాలను అమలుపరచే నోడల్ అధికారు లందరికీ, ఈ పోర్టల్‌కు నేరుగా సమాచారం అందచేయడానికిగాను, లాగ్-ఇన్ మరియు పాస్‌వర్డ్‌లను సమకూర్చారు.

ఎస్.సి.లు నివసించే ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం, ఈ శాఖ విద్యా పథకాలతో పాటు ఇతర పథకాలను కూడా అమలు చేస్తున్నది. ప్రాంతాలవారీగా విద్య, ఆరోగ్యం, పౌష్టికాహారం సరఫరా అంశాలపై దృష్టి కేంద్రీకరించింది. స్వచ్ఛ్ భారత్, ఉపాధి కల్పన, నైపుణాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సమన్వయ పరచి అమలు చేస్తున్నది. కేంద్ర ప్రభుత్వ నిధుల సర్దుబాటు సదుపాయాన్ని సద్వినియోగం చేస్తూ, ఎస్.సి. జనాభా మెజారిటీగా ఉన్న గ్రామాల అభివృద్ధికిగాను ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామయోజన (పి.ఎమ్.ఎ.జి.వై.) పథకం కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. ఎస్.సి. జనాభా 50 శాతం కంటే ఎక్కువగా ఉన్న గ్రామాలలో ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఈ శాఖకు అందుబాటులో ఉన్న నిధులను క్రమబద్ధంగా వినియోగిస్తూ, ఇతర శాఖలు తమ స్వంత నిధులతో అమలు చేస్తున్న కార్య క్రమాలను అనుసంధానించుకుంటూ, మెరుగైన ఫలితాలను రాబడుతున్నది.

## వెనుకబడిన తరగతుల (బి.సి.) అభివృద్ధి

దేశవ్యాప్తంగా అభివృద్ధిలో మరో వర్గం వెనుకబడిన తరగతుల (బి.సి.) కు చెందిన వారు. దేశ జనాభాలో ముఖ్యంగా ఈ బలహీన వర్గాల వారి అభ్యున్నతికి, సంక్షేమానికి 2017-18లో రూ. 1237.30 కోట్లు కేటాయించగా, 2018- 19లో నిధులను 41.03 శాతం మేరకు పెంచి రూ. 1747 కోట్లు

కేటాయించారు. బి.సి.లకు చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలలో కూడా అధిక భాగం నిధులు విద్యార్థుల స్కాలర్‌షిప్‌లకే కేటాయిస్తున్నారు. వీరికి ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయడంతో పాటు, నేషనల్ ఫెలోషిప్‌లు కూడా మంజూరు చేస్తున్నారు. నేషనల్ బాక్‌వార్డ్ క్లాసెస్ ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్.బి.సి. ఎఫ్.డి.సి.) ద్వారా నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలను కూడా అత్యధిక ప్రాధాన్యతాంశంగా నిర్వహిస్తున్నారు. ఈ వర్గం యువకులను వారిని ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా ప్రోత్సహిస్తున్నారు. వారిని ఉద్యోగులుగా, చిన్న మధ్యతరహా పారిశ్రామిక వేత్తలుగా రూపొంది స్తున్నారు. వీరికి ఆర్థికంగా చేయూతనివ్వడానికి గాను వెంచర్ క్యాపిటల్ ఫండ్ ఫర్ ది ఒ.బి.సి. సంస్థను ప్రారంభించాలని ప్రణాళికను రూపొందిస్తున్నారు.

**సామాజిక రక్షణ :**

దేశ ప్రజలలో ఒక ప్రధానమైన, అదే సమయంలో చిన్నచూపు చూడబడుతున్న గ్రూప్–సీనియర్ సిటిజన్స్ (వృద్ధులు). దేశంలో వృద్ధులు, వృద్ధాశ్రమవాసుల సంఖ్య నానాటికీ విపరీత స్థాయిలో పెరిగిపోతున్నది. సీనియర్ సిటిజన్స్‌కు సంబంధించి వారి సామాజిక, ఆర్థిక అవసరాలను తీర్చి, సమాజంలో వారికి గౌరవప్రదమైన స్థానం కల్పించడానికి ప్రభుత్వం అనేక పథకాలను చేపడుతున్నది. దీనితోపాటు వారి సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచడం కూడా ముఖ్యమని గుర్తించిన ప్రభుత్వం ఒక మెరుగైన సీనియర్ సిటిజన్స్ పాలసీని రూపొందిస్తున్నది. ప్రస్తుతం అమలులో ఉన్న ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్ ఫర్ సీనియర్ సిటిజన్స్ నిధులను ఏప్రిల్ 1, 2015 నుండి 110 శాతం మేరకు పెంచి, దరిమిలా ఏప్రిల్ 1, 2018 నుండి 104 శాతం వరకు మరోమారు పెంచారు. దీనితో ఒక వృద్ధాశ్రమం నిర్వహించడానికి మంజూరు చేసే నిధులను ఏప్రిల్ 1, 2015కు ముందు అమలవుతున్న రూ. 5.42 లక్షల నుండి, 288 శాతం మేరకు పెంచి రూ. 21.6 లక్షలకు చేశారు. ఈ పథకంలో నూతనంగా ఫిజియో థెరపిస్ట్ అటెండెంట్, యోగా టీచర్‌లను నియమి స్తున్నారు. వృద్ధాశ్రమాలను రిజిస్టర్ చేసి, పటిష్ట పరచి, స్థాయిని అంచనా వేయడానికి ఏర్పాట్లు చేశారు. **దివ్యాంగులకు, వృద్ధులకు వారి అవసరాల మేరకు యంత్ర, తదితర పరికరాలను అందించడానికిగాను రాష్ట్రీయ వయోశ్రీ యోజన పథకాన్ని ప్రారంభించారు.** ఈ పథకంలో భాగంగా దేశవ్యాప్తంగా 292 జిల్లాలను ఎంపిక చేసి, 52 జిల్లాలలో అసెస్‌మెంట్ క్యాంప్‌లను నిర్వహించి, ఇందులో 39 జిల్లాలలో డిస్ట్రిబ్యూషన్ క్యాంప్‌లను ఏర్పాటు చేసి, 43,865 మంది వృద్ధులకు లబ్ధి చేకూర్చారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వృద్ధులకు మొత్తం 99,431 పరికరాలను పంపిణీ చేశారు. సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డీ–అడిక్షన్ సెంటర్‌లకు ఏప్రిల్ 1, 2018 నుండి, కేటాయిస్తున్న నిధులను 30 శాతం మేరకు పెంచి, మద్యపాన నిషేధం, పదార్థాల దుర్వినియోగం (ప్రివెన్షన్ ఆఫ్ ఆల్కహాలిజమ్ అండ్ సబ్‌స్టెన్స్ (డ్రగ్స్) అబ్యూజ్) పథకానికి మెరుగులు దిద్దుతున్నారు. ఈ సెంటర్‌లకు వంట వారిని, పూర్తికాలం విధులు నిర్వహించే డాక్టర్లను, అదనపు చౌకీదార్లను నియమించారు. దేశంలో మొట్టమొదటిసారిగా "నేషనల్ సర్వే" నిర్వహించి మాదకద్రవ్యాల (డ్రగ్ అబ్యూజ్)కు బానిసలవుతున్న వారిని గుర్తించారు. ఈ సర్వేలో 185 జిల్లాల పరిధిలో, లక్షా 50 వేల గృహాలలో, 6 లక్షల మందిని పరిశీలించాలని లక్ష్యాన్ని నిర్ధారించగా, ఇప్పటికే అనేకమందిని సర్వే చేయడం పూర్తి చేసి, త్వరలోనే మొత్తం లక్షిత వ్యక్తులందరినీ సర్వే చేయడానికి కృషి చేస్తున్నారు.

**పారిశుధ్య పనివారి పునరావాస పథకం – జాతీయ సర్వే :**

జాతిపిత మహాత్మాగాంధీ 150వ జయంతి సంవత్సరంగా అనాదిగా సమాజంలోని ఒక వర్గం ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టడానికి ఈ శాఖ కట్టుబడి ఉన్నది. మానవుల మలమూత్రాలను చేతులతో సేకరించి ఊరికి దూరంగా తరలించే అమానవీయ, అవమానకర వృత్తిని నిర్వహిస్తున్న పారిశుధ్య పనివారిని ఆదుకొని, వారికి పునరావాసం కల్పించి, గౌరవప్రదమైన జీవితాన్ని అందించ డానికి కృషి చేస్తున్నది. ఈ కృషిలో భాగంగా దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాలకు చెందిన 170 గుర్తించిన జిల్లాలలో జాతీయ సర్వే నిర్వహించింది. జాతీయ సఫాయి కర్మచారి ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్.ఎస్.కె. ఎఫ్.డి.సి.) ఆధ్వర్యంలో, వివిధ రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు, సాంఘిక సంస్థల సహకారంతో సర్వే నిర్వహించింది. 125 జిల్లాలలో సర్వే శిబిరాలను పూర్తి చేసి, ఇంతవరకు 5,365 మంది పారిశుధ్య పనివారిని గుర్తించింది. వీరందరికీ ఏకకాల నగదు ప్రోత్సాహకంగా వారి పునరావాసం, ప్రత్యామ్నాయ వృత్తులను చేపట్టడానికి ఒక్కొక్కరికీ రూ. 40 వేల వంతున ఆర్థిక సహాయం అందించారు.

అంతేకాకుండా వీరికి వివిధ వృత్తులలో శిక్షణ ఇచ్చి, గౌరవప్రద జీవితంపై అవగాహన కల్పించి, పునరావాసం కల్పించడానికి ఈ కార్పొరేషన్ కృషి చేస్తున్నది. రికగ్నిషన్ ఆఫ్ ప్రియర్ లెర్నింగ్ (ఆర్.పి.ఎల్.) ప్రోగ్రాం నిర్వహించి, 10 వేల మంది శానిటేషన్ కార్మికులు, చెత్త సేకరణ కార్మికులకు భద్రతతో కూడిన ఆరోగ్యకరమైన, మెకనైజ్డ్ క్లీనింగ్ నిర్వహణలో సమగ్ర శిక్షణ ఇస్తారు. ప్రస్తుతం అమలులో ఉన్న "ప్రొహిబిషన్ ఆఫ్ ఎంప్లాయ్ మెంట్ యాజ్ మాన్యువల్ స్కావెంజర్స్ అండ్ దెయిర్ రిహాబిలిటేషన్ యాక్ట్, 2013" (ఎమ్.ఎస్. యాక్ట్, 2013)లోని వివిధ నిబంధనలపట్ల వారికి అవగాహన కల్పించడానికి ప్రధాన మున్సిపాలిటీల పరిధిలో వర్క్‌షాప్‌లను ఏర్పాటు చేస్తున్నారు. ఆయా మున్సిపాలిటీలలో విధులు నిర్వహిస్తున్న ఇంజనీర్లు, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు, కంట్రాక్టర్లు తదితరులను దీనిలో భాగస్వాము

లను చేస్తున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో కూడా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. శానిటేషన్ సంబంధిత వాహనాలను పరికరాలను కొనుగోలు చేయడానికి పంచాయతీలు, మున్సిపల్ కార్పొరేషన్‌లతో అవగాహనలను కుదుర్చుకుంటున్నారు. దీనితోపాటు అదనంగా శానిటేషన్ కార్మికుల స్వయం సహాయక బృందాలకు రుణ సౌకర్యాలను కల్పిస్తున్నారు. ఈ రుణాలతో వారు వాహనాలు, పరికరాలను కొనుగోలు చేస్తున్నారు. రక్షణలేని, అనారోగ్యకరమైన "మాన్యువల్ క్లీనింగ్" ప్రమాదాల నుండి శానిటేషన్ కార్మికులకు రక్షణ కల్పిస్తున్నారు.

**కార్పొరేషన్లు :**

ఈ శాఖ పరిధిలో మూడు ఆర్థికాభివృద్ధి సంస్థలున్నాయి. అవి నేషనల్ బాక్‌వర్డ్ క్లాసెస్ ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్.బి.సి. ఎఫ్.డి.సి.) నేషనల్ షెడ్యూల్డ్ క్యాస్ట్స్ ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్.ఎస్.కె. ఎఫ్.డి.సి. మరియు ఎన్.ఎస్. ఎఫ్.డి.సి.). ఈ కార్పొరేషన్లు లాభార్జన కంపెనీలుగా కాకుండా, లక్షితవర్గాల ఆర్థిక ప్రగతికి, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు తగిన కార్యకలాపాలను నిర్వహిస్తాయి. వారి ఉపాధికి, నైపుణ్యాభివృద్ధికి, స్వయం ఉపాధి కార్యకలాపాలకు చేయూత నందిస్తాయి. ఈ విధంగా ఈ కార్పొరేషన్‌లు ప్రభుత్వానికి అదనపు విభాగాలుగా ఉంటాయి. ఈ కార్పొరేషన్ల ఆర్థిక, క్షేత్రస్థాయి ఫలితాల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

డా॥ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచనలకు మరింత ప్రాచుర్యాన్ని కల్పించ దానికిగాను ఈ శాఖ డా॥ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌ను నెలకొల్పింది. ఈ సెంటర్‌ను 15, జనపథ్, న్యూఢిల్లీలో డిసెంబర్ 07, 2017న ప్రధానమంత్రి ప్రారంభించారు. ఈ కేంద్రం ద్వారా డా॥ అంబేద్కర్ బోధనలను, మార్గదర్శకాలను ప్రచారంలోనికి తెస్తారు. ఈ ప్రధాన లక్ష్యంతో పాటుగా ఈ కేంద్రం, సాంఘిక, ఆర్థిక అంశాలపై పరిశోధనలను నిర్వహిస్తుంది. అతి ముఖ్యమైన ఈ కార్యక్రమాలతోపాటు అభివృద్ధిలో అందరినీ భాగస్వాములను చేయడంలోను, సంబంధిత సామాజిక, ఆర్థిక సమస్యల పరిష్కారంలో కూడా పరిశోధనలు నిర్వహిస్తుంది.

అంబేద్కర్ జీవిత చరిత్ర, సాధించిన విజయాలను కళ్లకు కట్టినట్లు ప్రదర్శించడానికి, ఆలీపూర్ రోడ్, న్యూఢిల్లీలో నెలకొల్పిన స్టేట్ ఆఫ్ ఆర్ట్ మ్యూజియం, ది డా॥ అంబేద్కర్ నేషనల్ మెమోరియల్ (డి.ఎ.ఎన్.ఎమ్.)ను ఏప్రిల్ 13, 2018న ప్రధానమంత్రి ప్రారంభించారు. ఈ మ్యూజియంను సందర్శించే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది.

**ముగింపు :**

"సబ్‌కా సాథ్ - సబ్ కా వికాస్" కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలకు అనుగుణంగా, ప్రజలకు సామాజిక భద్రత, సంక్షేమం సమకూర్చడానికి, భారత రాజ్యాంగంలోని 38వ ఆర్టికల్‌లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడానికి, ఈ శాఖ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నది. ఈ కార్యక్రమం ద్వారా ప్రగతిని, అభివృద్ధిని సమాజంలోని అట్టడుగు, బలహీనవర్గాల వారికి అందించి, వారిలోని సామర్థ్యాలను వెలికి తీయగలిగినప్పుడే శాఖ లక్ష్యాలు నెరవేరుతాయి.

| వరుస సంఖ్య | పథకం పేరు / ప్రాజెక్ట్ | 2014-2018 | |
|---|---|---|---|
| | | ఫైనాన్షియల్ (రూ. కోట్లు) | లబ్ధిదారుల సంఖ్య |
| 1. | నేషనల్ షెడ్యూల్డ్ కేస్ట్స్ ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ | | |
| | ఎ. క్రెడిట్ బేస్డ్ స్కీమ్‌లు | 1,729.07 | 3,33,245 |
| | బి. స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాం | 52.12 | 62,159 |
| | **మొత్తం** | **1,781.19** | **3,95,404** |
| 2. | నేషనల్ సఫాయి కర్మచారి ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ | | |
| | ఎ. జనరల్ లోన్ స్కీమ్ | 440.88 | 41,645 |
| | బి. మైక్రో ఫైనాన్స్ స్కీమ్ | 176.91 | 42,890 |
| | సి. స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాం | 50.36 | 35,017 |
| | **మొత్తం** | **668.15** | **1,19,552** |
| 3. | నేషనల్ బాక్‌వర్డ్ క్లాసెస్ ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ | | |
| | ఎ. జనరల్ లోన్ స్కీమ్ | 732.58 | 1,32,124 |
| | బి. మైక్రో ఫైనాన్స్ స్కీమ్ | 734.50 | 5,31,870 |
| | సి. స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాం | 59.78 | 57,274 |
| | **మొత్తం** | **1,526.86** | **7,21,268** |

■

# దళితులు, గిరిజనులలో సామాజిక మార్పు

- ఎస్. శ్రీనివాసరావు

- సుందరేశ డి.ఎస్.



**గడచిన కొన్ని దశాబ్దాలలో ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతి చెప్పుకోదగిన రీతిలో సాకారమైనప్పటికీ ఇంకా అభివృద్ధి చెందాల్సింది ఎంతో ఉంది. ఇందుకు తగిన ప్రాతిపదికలు సిద్ధంగా ఉన్నాయి. ఎస్సీ, ఎస్టీ వర్గాల్లో ఉన్నత విద్య పట్ల, ఉద్యోగా వకాశాల పట్ల చైతన్యం పెరిగింది. బహుళత్వానికి ఇది ఎంతో తోడ్పడు తుంది. సామాజిక మార్పునకు దోహదం చేస్తుంది. నాణ్యమైన విద్య, తదనంతరం మంచి ఉద్యోగా వకాశాలతోనే అణగారిన వర్గాల వారి సాధికారత సాధ్యమౌతుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు.**

కొన్ని కులాలు, తెగలు సమాజంలో ప్రత్యేక హక్కులు, సదుపాయాలు కలిగి ఉన్నాయన్నది కాదనలేని వాస్తవం. అలాగే,ఇతర కులాలు, తెగలు ఎటువంటి సదుపాయాలూ, హక్కులకూ నోచుకోలేదన్నది కూడా యధార్థమే. ఇదే కారణంతో రాజ్యాంగ నిర్మాతలు అణగారిన వర్గాలకు వారి వృత్తులు, సమాజపరమైన కట్టుబాట్లు, ఆంక్షల కారణంగా ఇతర వర్ణాలకు దూరంగా ఉన్న షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వారి కోసం ప్రత్యేక రక్షణలు కల్పించారు. నిర్దిష్టమైన చర్యలను రాజ్యాంగంలో పొందు పర్చారు. అంటరానితనం, అస్పృశ్యతా నివారణ, వివక్షతలకు వ్యతిరేకంగా చర్యలు సూచించారు. అలాగే, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు విద్యా సంస్థల్లో, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించారు. ఈ మధ్య ఈ వర్గాల అభివృద్ధి నిధులు దారి మళ్ళకుండా కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లలో ఉప ప్రణాళికలను రూపొందించి అమలుజేస్తున్నారు. ఈ ఉప ప్రణాళికలు షెడ్యూల్డ్ కులాలు, తెగలకు చెందిన యువకులు, ఉత్సాహవంతులు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తయార య్యేందుకు ఎంతో ఉపయోగపడుతున్నాయి. గడిచిన దశాబ్ద కాలంలో ఈ వర్గాల నుంచి ఎంతో మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, వాణిజ్యవేత్తలు తయారయ్యారు.

షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలలో విద్యాధికులైన కొత్త తరం తయారవుతోంది. వీరు వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో కూడా రాణిస్తున్నారు. ప్రభుత్వం అమలు జేస్తున్న విధానాలు ఫలిస్తున్నాయనడానికి ఇదే నిదర్శనం. విద్య, ఉద్యోగ రంగాల్లో లభించిన ప్రోత్సాహంతోనే వీరు రాణిస్తున్నారు. ఇంతవరకూ ఉక్కు చట్రంలా ఉన్న సమాజంలో కొత్త తరం దూసుకొని వస్తోంది. దాంతో వారు సాంఘిక, ఆర్థిక రాజకీయ రంగాల్లో సాధికారతను సాధించారు.

ఈ సాధికారత ప్రభావం విద్యా, సాంఘిక రంగాల్లో స్పష్టంగా కనిపిస్తోంది. విద్యారంగం ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అందుబాటులో ఉండటం వల్ల సాధికారతకు దోహదమవు తున్నది. తమ సాంఘిక,ఆర్థిక ప్రతిపత్తిని పెంచుకోవడానికి తోడ్పడుతున్నది. ఉన్నతమైన మెరుగైన విస్తృతమైన విద్యావకాశాలు అందివస్తున్నాయి.

ప్రభుత్వ విధానాలు బడుగు వర్గాలలో ఆశలనూ, ఆకాంక్షలనూ పెంచాయి. మరిన్ని మెరుగైన విద్యావకాశాల కోసం వారు ప్రయత్నాలు చేస్తున్నారు. ఎస్సీ, ఎస్టీలలో అక్షరాస్యత గతంలో కన్నా బాగా పెరిగింది. బడి మధ్యలో మానేసే (డ్రాప్ అవుట్స్) వారి సంఖ్య

అసోసియేట్ ప్రొఫెసర్, జె.ఎన్.యు., న్యూఢిల్లీ. E-mail : srinivas.zhces@gmail.com

పరిశోధన విద్యార్థి, జె.ఎన్.యు., న్యూఢిల్లీ. E-mail : dssundresh@gmail.com

బాగా తగ్గింది. ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచి మాధ్యమిక విద్యా స్థాయికీ, సెకండరీ స్థాయి నుంచి ఉన్నత విద్యా స్థాయికీ చేరుకునే వారి సంఖ్య పెరిగింది. అయితే, ఇంకా ఆకాంక్షించిన రీతిలో పెరగాల్సి ఉంది.

ఉన్నత విద్యా స్థాయిలో ఎస్సీ,ఎస్టీల భాగస్వామ్యం పెరిగింది. దాంతో సాంఘిక,ఆర్థిక సాధికారత ప్రక్రియ కూడా మెరగవుతోంది. మెరుగైన జీవనానికి,సామాజిక స్థాయికి , ఆర్థిక పరమైన అవకాశాల పెరుగుదలకూ అది పాస్ పోర్టు వంటిది. గడిచిన పదిహేను సంవత్సరాల్లో ఎస్సీ,ఎస్టీ నికర నమోదు నిష్పత్తులు (జిఈఆర్లు) గణనీయంగా పెరిగాయి. ఉదాహరణకు 2005-06లలో జీఈఆర్ 8.4 శాతం ఉండగా, 2014-15లో 19.1 శాతానికి పెరిగింది. ఉన్నత విద్యలో షెడ్యూల్డ్ తెగల నిష్పత్తి 2005-06లో 6.6 శాతం మాత్రమే ఉండగా, 2014-15 నాటికి 13.7 శాతం పెరిగింది. నిజానికి ఈ రేట్లు 1999-2000 నుంచి క్రమంగా పెరుగుతున్నాయి. ప్రభుత్వ విధానాలను నిక్కచ్చిగా అమలు జేయడం, శతాబ్దంలో తొలి దశాబ్దంలో వ్యవస్థీకృతమైన చర్యలను ముమ్మరం చేయడం వల్ల ఇది సాధ్యమైంది. 1999-2000లో ఎస్సీలలో జీఈఆర్ 6.43 శాతం మాత్రమే ఉండగా, 2014-15 నాటికి నాల్గింతలు పెరిగింది. అందుకు భిన్నంగా రిజర్వేషనేతర రంగాలతో సహా అన్ని గ్రూపుల్లో అదే కాలంలో జీఈఆర్ 11.6 శాతం నుంచి 24.3 శాతానికి పెరిగింది.

ముఖ్యంగా, ఎస్సీ, ఎస్టీలలో అధిక సంఖ్యాకులు ఉన్నత విద్య పట్ల ఆసక్తిని ప్రదర్శిస్తున్నారు. ఉన్నత విద్య వల్ల ఆర్థిక, సాంఘిక రంగాల్లో సాధికారత లభిస్తుందన్న వాస్తవాన్ని ఈ వర్గాలు తెలుసుకుంటున్నాయి. ఎస్సీ, ఎస్టీలకు చెందిన మహిళలు ఉన్నతవిద్యా రంగంలో దూసుకొని పోతున్నారు. 2005-06 నుంచి 2014-15 మధ్య కాలంలో వీరి సంఖ్య మూడు రెట్లు పెరిగింది. 2005-06లో ఎస్సీ మహిళలు 6.4 శాతం ఉంటే ఎస్టీ మహిళలు 4.7 శాతం ఉన్నారు. ఈ2014-15 నాటికి ఎస్సీ మహిళల శాతం 18.2కి ఎస్టీ మహిళల శాతం 12.3కి పెరిగింది. ఈ వృద్ధిని బట్టి ఉన్నత విద్య పట్ల ఈ వర్గాల్లో ఆసక్తి ఎంత ఎక్కువగా పెరిగిందో స్పష్టం అవుతోంది.

ఉన్నతవిద్య ప్రయోజనాల గురించి షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల స్త్రీ, పురుషులు క్రమంగా తెలుసుకుంటున్నారు. సివిల్ సర్వీసెస్ పోస్టుల్లో తమ కోటా భర్తీ చేయడానికి ఉవ్విళ్లూరుతున్నారు. అంతేకాక, ఇంజనీరింగ్, వైద్య, విద్యా రంగాల్లో కూడా ఎస్సీ,ఎస్టీ అభ్యర్థుల ప్రాతినిధ్యం క్రమంగా పెరుగుతోంది. అలాగే, న్యాయశాస్త్ర విద్యలో, యూనివర్సిటీ కోర్సుల్లోనూ ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది. అలాగే, ఈ రంగాలకు చెందిన ఉద్యోగాల కోసం ఈ వర్గాలకు చెందిన అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఎస్సీ,ఎస్టీలలో విద్యావంతుల సంఖ్యపెరగడంతో మధ్యతరగతి రూపురేఖలు మారిపోతున్నాయి. అయితే, ప్రభుత్వ శాఖలలోని

ప్రయత్నిస్తుండగా, తమ పిల్లలను పెద్ద ఉద్యోగాల్లో చూడాలని మరి కొంత మంది ప్రయత్నిస్తున్నారు. మొత్తం మీద ఎస్సీ, ఎస్టీ వర్గాల్లో ఉన్నతవిద్య ప్రయోజనాలను తెలుసు కుంటున్నారు. వాటిని సద్వినియోగం చేసు కోవాలనే తపనతో ముందుకు సాగుతున్నారు. దీంతో సామాజిక పరివర్తన జరుగుతోంది.

ఎస్సీ ఎస్టీలలో విద్యావంతులు, వృత్తి విద్యా నిపుణుల సంఖ్యా పెరుగుతోంది, విదేశాల్లో ఉద్యోగావకాశాలను కూడా వారు అందిపుచ్చుకుంటున్నారు. ఆతిధేయ దేశాల్లో ప్రవాస భారత సంస్థలు, సంఘాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇంతవరకూ ఎటువంటి విద్యావకాశాలకూ నోచుకోని వర్గాలు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు, రిజర్వేషన్ల వంటి సదుపాయాలను ఉపయోగించుకుని ఉన్నత శిఖరాలకు చేరుకుంటున్నాయి. ఇదంతా నాణేనికి ఒక వైపు మాత్రమే. మరో వైపు చూస్తే, ఎస్సీ, ఎస్టీ వర్గాల పైన దాడుల విషయంలో ఏ మాత్రం మార్పు లేదనిపిస్తోంది. ఈ మాదిరి దురదృష్టకర సంఘటనలు ఇప్పటికీ జరుగు తున్నాయి.

**కొన్ని ఆందోళనకర అంశాలు:**

కొన్ని పరిణామాలు ఆందోళన కలిగిస్తు న్నాయి. ఉన్నత విద్యారంగంలోకి ప్రైవేటు విద్యా సంస్థలు ప్రవేశించిన తర్వాత ఎస్సీ, ఎస్టీ వర్గాల అవకాశాలు బాగా పరిమితమయ్యాయి. 2000 సంవత్సరం తర్వాత ప్రైవేటు ఉన్నత విద్యా సంస్థల్లో విద్యావకాశాలు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు

**పట్టిక-1 ఉన్నత విద్యలో స్థూలంగా నమోదైన వారి నిష్పత్తులు (2005-06 నుండి 2014-15 వరకు)**

| సంవత్సరం | అన్నీ | | | ఎస్సీలు | | | ఎస్టీలు | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | పురుషులు | మహిళలు | మొత్తం | పురుషులు | మహిళలు | మొత్తం | పురుషులు | మహిళలు | మొత్తం |
| 2005-06 | 13.5 | 9.4 | 11.6 | 10.1 | 6.4 | 8.4 | 8.6 | 4.7 | 6.6 |
| 2014-15 | 25.3 | 23.2 | 24.3 | 20.0 | 18.2 | 19.1 | 15.2 | 12.3 | 13.7 |

ఆధారం : భారత ప్రభుత్వ గణాంకాలు.

కొన్ని ప్రమాణాలను పరిశీలిద్దాం. 2000- 2015 వరకూ అన్ని వర్గాల్లో ఉన్నత విద్యా రంగంలో భాగస్వామ్యం బాగా పెరిగింది. దిగువ స్థాయి ఉద్యోగాల్లో, ప్రైవేటు రంగంలోని సంస్థల్లో స్థిరపడిన ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులు తమ వారసులను ఈ ఉద్యోగాలలోనే పెట్టేందుకు అందుబాటులో లేవు. రాజ్యాంగం హామీ ఇచ్చినట్లుగా ఈ ప్రైవేటు సంస్థలు రిజర్వేషన్లు అమలు జరపకపోవడమే కారణం. దీంతో

ప్రైవేటు ఉన్నత విద్యా సంస్థల్లో ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు హెచ్చుమంది ప్రవేశించేందుకు అవకాశాలు బాగా సన్నగిల్లాయి. అలాగే, ఉన్నత స్థాయి ఉద్యోగాలలోనూ ఈ వర్గాల వారి ప్రాతినిధ్యం తగ్గుతూ వస్తోంది. ప్రస్తుతం ప్రైవేటు రంగంలోనే ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ రంగంలో రిజర్వేషన్లు లేనందువల్ల ఎస్సీ ఎస్టీ వర్గాలకు ప్రాతినిధ్యం లభించడం లేదు. దీంతో ఈ వర్గాల్లో విద్యావంతులైన నిరుద్యోగుల సంఖ్యా పెరుగుతోంది. ఈ రెండు అంశాలు సాంఘిక మార్పుకు దోహదం చేసే అణగారిన వర్గాల అభ్యున్నతిని మందగింప చేస్తున్నాయి. స్వాతంత్ర్యానంతరం ఈ వర్గాలకు లభించిన ఊతం ఇప్పుడు లభించడం లేదు.

**పట్టిక 2 : వివిధ రంగాలలో ఉపాధి పొందుతున్న గ్రామీణ ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు మొత్తం నిష్పత్తి**

| | ఎస్సీ | ఎస్టీ |
|---|---|---|
| మొత్తం గ్రామీణ కుటుంబాల సంఖ్య | 33164085 | 19737399 |
| ప్రభుత్వ | 3.95 శాతం | 4.36 శాతం |
| పబ్లిక్ | 0.93 శాతం | 0.58 శాతం |
| ప్రైవేటు | 2.42 శాతం | 1.48 శాతం |

గమనిక : వివిధ కేటగిరీలలో మొత్తం కుటుంబాల సంఖ్యను బట్టి శాతం



అంతే కాక, అన్ని వర్గాల్లో స్త్రీ పురుషుల మధ్య తేడా, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీలలో ఈ తేడా స్పష్టంగా కనిపిస్తోంది. ఇది కూడా తీవ్రంగా పరిగణించాల్సిన అంశమే. ఉన్నత విద్యా రంగంలో మహిళల ప్రాతినిధ్యం బాగా పెరుగుతుండగా, పురుషుల ప్రాతినిధ్యం తగ్గుతోంది. పట్టణాలు, నగరాలకు చెందిన మహిళలు గ్రామీణ ప్రాంతాల మహిళల కన్నా ముందంజలో ఉన్నారు. దీంతో మహిళలలో అధిక సంఖ్యాకులు ఈ ప్రయోజనాల వల్ల లాభం పొందలేకపోతున్నారు. దాని ప్రభావం సామాజిక మార్పుపై పడుతోంది. అయితే ఉన్నత విద్యా రంగంలో ప్రవేశిస్తున్న ఎస్సీ, ఎస్టీ వర్గాల మహిళలు ప్రభుత్వం కల్పించిన ప్రయోజనాల ద్వారా లబ్ధి పొందిన కుటుంబాలకు చెందిన రెండవ తరం వారు. అందువల్ల మొదటి తరంవారిలో ఈ ప్రయోజనాలు పొందని మహిళలు ఎంతో మంది ఉన్నారు.

ఈ విషయాన్ని లోతుగా పరిశీలించేందుకు గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ వర్గాల్లో ఉద్యోగ రంగాలలోకి ప్రవేశించని వారిని పరిశీలిద్దాం. సమగ్రమైన విధానాలు లేకపోవడం వల్ల ఎస్సీ, ఎస్టీలలో ఇంకా ప్రభుత్వ ప్రయోజనాల లబ్ధి పొందనివారు అధిక సంఖ్యలో ఉన్నారు. అభివృద్ధి, సాధికారతకు దూరంగా ఉన్నారు.

కలవరపరచే మరొక విషయం ఏంటంటే, ప్రభుత్వ శాఖల్లో, సంస్థల్లో ఉద్యోగావకాశాలు బాగా సన్నగిల్లాయి. సరళీకృత ఆర్థిక విధానాలు అమలులోకి వచ్చిన తర్వాత ప్రైవేటీకరణ జోరుగా సాగుతోంది. దీంతో ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటు పరం అవుతున్నాయి, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు లేవు. దీంతో ఎస్సీ, ఎస్టీ వర్గాల సాధికరతకు ఆటంకం కలుగుతోంది. ఉద్యోగావకాశాలు సన్నగిల్లడంతో ఈ వర్గాల్లో ఆసక్తి కూడా మందగిస్తోంది.

అందువల్ల, గడచిన కొన్ని దశాబ్దాలలో ఎస్సీ ఎస్టీ వర్గాల అభ్యున్నతి చెప్పుకోదగిన రీతిలో సాకారమైనప్పటికీ ఇంకా అభివృద్ధి చెందాల్సింది ఎంతో ఉంది. ఇందుకు తగిన ప్రాతిపదికలు సిద్ధంగా ఉన్నాయి. ఎస్సీ, ఎస్టీ వర్గాల్లో ఉన్నత విద్య పట్ల, ఉద్యోగావకాశాల పట్ల చైతన్యం పెరిగింది. బహుళత్వానికి ఇది ఎంతో తోడ్పడుతుంది. సామాజిక మార్పునకు దోహదం చేస్తుంది. నాణ్యమైన విద్య, తదనంతరం మంచి ఉద్యోగావకాశాలతోనే అణగారిన వర్గాల సాధికారత సాధ్యమౌతుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు. సమాజంలో ఇతర వర్గాలతో సమానంగా ఎదిగేందుకు వారికి ఇచ్చే అవకాశం ఇదే. ■

## యోజన చందాదారులకు సూచన:

యోజన తెలుగు మాస పత్రిక డిజిటలైజ్ అయింది. దీనితో ఒక సంవత్సర చందాదారునికి సాలుకు 12 సంచికలు పంపటానికి మాత్రమే వీలవుతుంది. అనగా ఇప్పటి వరకు జరుగుతున్నట్లుగా సంచిక అందలేదని తెలిపితే మరో కాపీని పంపటానికి ఇకపై వీలవదు. కనుక చందాదారులు తమ చిరునామాకు సంబంధించిన పోస్టల్ విభాగంతో తమ ఏర్పాట్లు తామే గట్టిగా చేసుకోవాలి, గమనించగలరు.

**– సీనియర్ ఎడిటర్**

# దివ్యాంగులకు సాధికారత

- డాక్టర్ సంధ్యా లిమాయే



**నగరాలలో దివ్యాంగులకు అనుకూలంగా గల ప్రజా సౌకర్యాల గురించిన సమాచారంతో ఒక మొబైల్ యాప్ అందుబాటులోకి రానున్నది. దివ్యాంగులకు ఉపయోగపడే పరికరాలు, ఉపకరణాల గురించిన కొత్త సమాచారం ఎప్పటికప్పుడు వారికి తెలియజేస్తారు. ఎటిఎంలు, బ్యాంకులు, షాపింగ్ మాల్‌లు, టాయిలెట్‌లు ఎక్కడెక్కడ ఉన్నాయో వారికి సమాచారం ఈ యాప్ ద్వారా అందుబాటులోకి వస్తుంది. అలాగే దృష్టి సంబంధ లోపాలు కలిగిన వారికి టీవీ కార్యక్రమాలు మరింత ఉపయోగపడే విధంగా సెట్ టాప్ బాక్స్‌లు రూపొందించే అంశాన్ని పరిశీలిస్తున్నారు.**

దేశంలో ఎంతో కాలం నిర్లక్ష్యానికి, నిరాదరణకు, వివక్షకు గురైన అతిపెద్ద మైనారిటీ వర్గం దివ్యాంగులు. దివ్యాంగులు నేటికీ అణిచివేతకు గురౌతూ, సమాజంలో తగిన స్థానం పొందలేకపోతున్నారు. వారికి తగిన సమర్థతలేదని, ఆయా పనులకు వారు తగరని, ఇలా రకరకాలుగా సమాజంలో ఒక మూస పద్ధతిలో కొనసాగుతున్న దురభిప్రాయం కారణంగా వారు సహేతుకమైన నాణ్యమైన జీవనానికి నోచుకోలేక పోతున్నారు. 2011 సంవత్సరం నాటి జనాభా లెక్కల అంచనాల ప్రకారం దివ్యాంగుల సంఖ్య 268.14 లక్షలు. దేశ మొత్తం జనాభాలో వీరు 2.21 శాతం. వీరిలో శారీరక వైకల్యం కలిగినవారు గరిష్ఠ స్థాయిలో (54.37), ఆ తర్వాతి స్థానాలలో బధిరులు(50.73), దృష్టి సంబంధ వైకల్యం కలిగిన వారు (50.33) ఉన్నారు.

దివ్యాంగుల పునరావాసం రంగంలో కృషి చేస్తున్నవారి దృష్టి ప్రస్తుతం మారుతూ వస్తోంది. ప్రధానంగా దివ్యాంగుల హక్కుల పరిరక్షణ, వారికి సమాన అవకాశాల సాధన, సమాజంలోని ప్రధాన స్రవంతితో వారిని సమ్మిళతం చేయడం వంటి వాటిపై వీరు దృష్టి పెడుతున్నారు. వివిధ రకాల వైకల్యాలు ఉన్నప్పటికీ వీరు కూడా సాధారణ ప్రజలకు మాదిరిగానే సామాజిక, ఆర్థిక, రాజకీయ, ఆధ్యాత్మిక, భావోద్వేగ, మేధోపరమైన అవసరాలు కలిగి ఉన్నారని అధికారికంగా గుర్తించబడింది. దివ్యాంగులకు సాధికారత కల్పించడం, తద్వారా ఎలాంటి అడ్డంకులు లేని, సమ్మిళిత, హక్కుల ఆధారిత సమాజాన్ని నిర్మించడానికి మనం ఇంకా చేయవలసినది ఎంతో ఉంది. సాధికారత అనేదానికి సామాజిక,సాంస్కృతిక, రాజకీయ సందర్భాలనుబట్టి భిన్న అర్థాలున్నాయి. స్వీయ బలం, నియంత్రణ, ఒకరి హక్కుల కోసం పోరాడే శక్తి, స్వాతంత్ర్యం, స్వయం నిర్ణయాధికారం వంటి పదాలు కూడా ఇందులో ఇమిడి ఉన్నాయి. సాధికారత అనేది వ్యక్తిగత, సామూహిక స్థాయికి అనుగుణంగా ఉంటుంది. ఇది ఆర్థిక, సామాజిక, రాజకీయ మార్గంలో సాధించేదిగా వనరులపై అధికారం, నియంత్రణ పెంచేదిగా ఉండవచ్చు. ఇందుకు సంబంధించిన నిర్ణయాలు వారి జీవితంపై ప్రభావం చూపేవిగా ఉండవచ్చు. సామాజిక సాధికారత అనేది స్థూలంగా సోషల్ వర్క్, కమ్యూనిటీ డవలప్‌మెంట్ సూత్రాల పై పనిచేసేదిగా చెప్పుకోవచ్చు. సోషల్ వర్క్‌లో సాధికారత అనేది వనరుల ఆధారిత చొరవకు సంబంధించిన ప్రాక్టికల్ విధానం.

అసోసియేట్ ప్రొఫెసర్, టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్, ముంబాయి.
E-mail : limaye.sandhya@gmail.com

**1. దివ్యాంగుల సామాజిక సాధికారతకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు....**

దివ్యాంగుల సంక్షేమం, సాధికారతకు సంబంధించిన కార్యకలాపాలు, విధానపరమైన అంశాలపై మరింత దృష్టిపెట్టడానికి 2012 మే 12న ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు. సామాజిక న్యాయ మంత్రిత్వశాఖ నుంచి దీనిని ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈ విభాగం ప్రధాన లక్ష్యం, ఎడిఐపి, ఎస్ పి డి ఎ, డిడిఆర్ ఎస్, ఇతర పథకాలతోపాటు వివిధ స్థాయిలలో దివ్యాంగుల పునరావాసం, సామాజిక సాధికారతకు చర్యలు తీసుకోవడం.

**దివ్యాంగుల కోసం సహాయక వస్తువులు, ఉపకరణాల కొనుగోలు, అమరికకు సహాయం (ఎడిఐపి) :**

ఈ పథకం కింద గత మూడు సంవత్సరాలలో (2014 నుంచి 2017వరకు) దేశ వ్యాప్తంగా 5265 క్యాంపుల ద్వారా 7.03 లక్షల మంది దివ్యాంగులకు ప్రయోజనం చేకూర్చే విధంగా 430.98 కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. తొలిసారిగా, 2014 అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం రోజున ఎడిఐపి పథకం కింద బధిరుల వినికిడి శక్తి పెంపుదలకు కోక్లియర్ ఇంప్లాంట్ పథకాన్ని ప్రారంభించడం జరిగింది. ఇందుకోసం దేశవ్యాప్తంగా 172 ఆస్పత్రులను ఎంపిక చేశారు. 2014-17 మధ్య 794 మందికి సర్జరీ నిర్వహించారు. ఇందులో 667 ఎడిఐపి పథకం కింద, 127 సి.ఎస్.ఆర్ కింద చేపట్టారు. ఈ అన్ని కేసులలో ఆపరేషన్ అనంతర పునరావాస చర్యలూ చేపట్టారు. తీవ్ర అంగవైకల్యం కలిగిన వారికి ఎడిఐపి పథకం కింద ఒక్కొక్కటి 37,000 రూపాయల విలువ చేసే మోటార్ ట్రైసైకిళ్లను 25,000 రూపాయల సబ్సిడీ ధరపై దివ్యాంగుల విభాగం సమకూరుస్తుంది. మిగిలిన 12,000 రూపాయలు ఎంపిలాడ్స్, ఎమ్.ఎల్.ఎ నిధులు, లేదా రాష్ట్ర ప్రభుత్వం నుంచి లేదా లబ్ధిదారుల స్వంత నిదులనుంచి సమకూరుస్తారు. గడచిన మూడు సంవత్సరాలలో 3639 మంది లబ్ధిదారులు 9.10 కోట్ల రూపాయల విలువ చేసే మోటార్ సైకిళ్లను పొందగలిగారు. ఈ సహాయ పరికరాలు, ఉపకరణాల వల్ల దివ్యాంగులు మరింత స్వేచ్ఛపొంది, సులభంగా తిరగడానికి తద్వారా వివిధ సామాజిక కార్యకలాపాలలో పాలుపంచుకోవడానికి, సామాజిక సమ్మిళితత్వానికి వీలుకలుగుతుంది.

**ప్రత్యేక లక్ష్యంతో సాంకేతిక అభివృద్ధి ప్రాజెక్టులు......**

సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో తక్కువ ఖర్చుతో దివ్యాంగులకు ఉపయోగపడే ఉపకరణాలను అభివృద్ధి చేయడం ద్వారా వారి ఉపాధి అవకాశాలను మెరుగుపరిచి వారిని సమాజంలో మరింతగా భాగస్వాములను చేసేందుకు1990-91లలో ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం కింద తగిన పరిశోధన, అభివృద్ధి పథకాలను ఎంపిక చేసి దివ్యాంగులకు ఉపయోగపడే ఉపకరణాలు, పరికరాల తయారీకి నిధులు సమకూర్చుతారు. ఐఐటిలు, విద్యా పరిశోధనా సంస్థలు, పరిశోధన సంస్థలు, స్వచ్ఛంద సంస్థల ద్వారా ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. నూరు శాతం ఆర్థిక సహాయం ప్రాతిపదికన ఈ పథకం అమలు చేస్తున్నారు. ప్రాజెక్టుల ఎంపిక, వివిధ దశలలో వాటి పురోగతిని నాలుగు సాంకేతిక సలహా గ్రూప్‌లు పర్యవేక్షిస్తాయి. దివ్యాంగులకు సంబంధించిన శారీరక వైకల్యం, (సెరిబ్రల్ పాల్సీతోపాటు) దృష్టి సంబంధమైన లోపాలు, మాట, వినికిడి లోపాలకు సంబంధించిన అంశాలలో ఈ పరిశోధనలు సాగుతాయి. అంతిమంగా సంబంధిత సాంకేతిక సలహా మండళ్ల సిఫార్సులను, కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ కార్యదర్శి అధ్యక్షతనగల ఉన్నతస్థాయి కమిటీ ముందుంచి ఆమోదం తీసుకుంటారు.

**2.దివ్యాంగులకు మాధ్యమిక విద్యాస్థాయిలో సమ్మిళిత విద్య....**

ఈ పథకం కింద 14 సంవత్సరాలు, ఆ పైబడిన దివ్యాంగులు, 9 వతరగతి నుంచి 12వ తరగతి వరకు ప్రభుత్వ, స్థానిక సంస్థలు, ప్రభుత్వ ఎయిడెడ్ విద్యా సంస్థలలో చదివే వారికి సహాయం అందిస్తారు. ప్రాథమిక విద్యాస్థాయి నుంచే దివ్యాంగ విద్యార్థులను గుర్తించి వారు సెకండరీ విద్యను కొనసాగించేందుకు అవసరమైన ఉపకరణాలు, పరికరాలను సమకూర్చడం, చదువుకునేందకు బోధన సామగ్రిని, రవాణా సదుపాయాలను అందుబాటులో ఉంచడం వంటివి చేస్తారు. హాస్టల్ సదుపాయం, స్కాలర్‌షిప్‌ల మంజూరు, పుస్తకాలు, వారికి ఉపయోగపడే పరికరాలు, లేఖకుల సదుపాయం, పాఠాలు చదివి వినిపించే సదుపాయాలను వారి వారి అవసరాలను బట్టి సమకూరుస్తారు. దివ్యవాంగులు ఉన్నతవిద్య చదవడానికి వివిధ స్కాలర్‌షిప్‌లు పొందవచ్చు. సమ్మిళత విద్యా కార్యక్రమం కింద దివ్యాంగులు ఇతర సాధారణ విద్యార్థుల మాదిరి విద్యను అభ్యసించడానికి వీలు కలుగుతుంది. ఇది సమ్మిళితత్వానికి బాట వేస్తుంది.

**3. దివ్యాంగులకు అందుబాటులో సదుపాయాలు:**

యాక్సెసిబుల్ ఇండియా ప్రచారాన్ని ప్రధానమంత్రి డిసెంబర్ 3, 2015న ప్రారంభించారు. దివ్యాంగులకు సార్వత్రికంగా రవాణా, కమ్యూనికేషన్ టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చే వాతావరణం ఏర్పరచే విధంగా ఈ ప్రచారం తీసుకువచ్చారు. సోషల్ మోడల్ ఆఫ్ డిజబిలిటీ సూత్రం ఆధారంగా దీనిని తీసుకువచ్చారు. వైకల్యం అనేది వ్యక్తికి సంబంధించిన పరిమితులు, లోపానికి సంబంధించినది కాదని, సమాజం ఏమేరకు సక్రమంగా వ్యవస్థీకృతమై ఉన్నదన్న దానిపై అది ఆధారపడి ఉంటుందని ఈ సూత్రం భావిస్తుంది. ఇందుకు సంబంధించి భవన నిర్మాణదారులు, వివిధ రంగాలకు చెందిన సంబంధిత వర్గాను చైతన్యవంతులను చేసేందుకు, కార్యశాలలు నిర్వహించేందుకు నిపుణుల బృందం విస్తృతంగా పనిచేస్తున్నది. ఏదైనా భవనం దివ్యాంగులకు అందుబాటులో ఉందా లేదా అన్నదానికి సంబంధించి తమ

అభిప్రాయాలు తెలిపేందుకు, ఫోటోలు అప్‌లోడ్ చేసేందుకు ఒక వెబ్ పోర్టల్‌ను కూడా ఏర్పాటు చేశారు.



**4.దివ్యాంగుల చట్టం అమలుకు పథకం (ఎస్.ఐ.పి.డి.ఎ):**

దివ్యాంగుల చట్టం అమలుకు ఉద్దేశించిన పథకం ( స్కీమ్ ఫర్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ పర్సన్స్ విత్ డిజబిలిటీస్ యాక్ట్ (ఎస్.ఐ.పి.డి.ఎ) ఎంతో విస్తృత పరిధిగలది. ఈ పథకం కింద నైపుణ్యాభివృద్ధికి ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది. ఈ చట్టం అమలుకు సంబంధించి ఎలాంటి అడ్డంకులు లేని వాతావరణం కల్పించడానికి, ఈ రంగానికి సంబంధించిన లేదా ఇతర అనుబంధ కార్యకలాపాలు చేపట్టడం కోసం ఆయా సంస్థల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటారు. ఉదాహరణకు దివ్యాంగుల చట్టంలోని సెక్షన్ 46 ప్రకారం, ప్రధాన ప్రభుత్వ కార్యాలయాలలో దివ్యాంగుల రాకపోకలకు సులభంగా ఉండే పరిస్థితులు కల్పించడం జరుగుతుంది. అంటే ర్యాంపుల నిర్మాణం, రెయిలింగ్ ఏర్పాటు, లిఫ్ట్ సదుపాయం, వీల్‌చైర్ వాడేవారికి అనువుగా ఉండే విధంగా టాయిలెట్ సదుపాయం కల్పించడం,బ్రెయిలీ లిపిలో సంకేతాలు, వినికిడి సాధనాల ఏర్పాటు, దివ్యాంగుల రాకపోకలకు అనువైన ఫ్లోరింగ్ ఉండేట్టు చూస్తారు.

**5. దీన్‌దయాళ్ దివ్యాంగుల పునరావాస పథకాలు (డి.డి.ఆర్.ఎస్) ....**

దివ్యాంగులకు పునరావాసం కల్పించే ప్రాజెక్టులకు సంబంధించి ఎన్.జి.ఒలకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది. దివ్యాంగుల శారీరక,మేధాపరమైన, మానసిక ,సామాజిక స్థాయి పెంపునకు దీనిద్వారా కృషి చేయడం జరుగుతుంది.

**6. ఇన్ఫర్మేషన్,కమ్యూనికేషన్ టెక్నాలజీ (ఐసిటి)...**

నగరాలలో దివ్యాంగులకు అనుకూలంగా గల ప్రజా సౌకర్యాల గురించిన సమాచారంతో ఒక మొబైల్ యాప్‌ను ఆవిష్కరించడం జరుగుతుంది. దివ్యాంగులకు ఉపయోగపడే పరికరాలు, ఉపకరణాల గురించిన కొత్త సమాచారం ఎప్పటికప్పుడు వారికి తెలియజేస్తారు. ఎటిఎంలు, బ్యాంకులు, షాపింగ్ మాల్‌లు,టాయిలెట్‌లు ఎక్కడెక్కడ ఉన్నాయో వారికి సమాచారం ఈ యాప్ ద్వారా అందుబాటులోకి వస్తుంది. ఇవి దివ్యాంగులకు ఏమేరకు ఉపయోగపడతాయో తెలిపే రేటింగ్‌లకూ అవకాశం కల్పిస్తారు. అలాగే దృష్టి సంబంధ లోపాలు కలిగిన వారికి టీవీ కార్యక్రమాలు మరింత ఉపయోగపడే విధంగా సెట్ టాప్ బాక్స్‌లు రూపొందించే అంశాన్ని పరిశీలిస్తున్నారు. ప్రస్తుతం సంకేత భాష ద్వారా వార్తలు ఒకే ఒక బులిటన్ ద్వారా ప్రసారం అవుతున్నాయి. రాగల ఐదు సంవత్సరాలలో ఏటా 200 మందికి సంకేత భాషలో ప్రభుత్వం శిక్షణ నివ్వనుంది. ప్రభుత్వ వెబ్‌సైట్‌లను అక్షరాల నుంచి స్క్రీన్ టెక్స్ట్ రీడర్ ద్వారా మాటల రూపంలోకి మార్చి దృష్టి లోపం ఉన్నవారికీ సౌకర్యవంతంగా ఉండేట్టు చూస్తారు.

**7. దివ్యాంగుల సంక్షేమ పథకాలపై చైతన్యం కలిగించేందుకు ప్రచార పథకం:**

దివ్యాంగుల సంక్షేమానికి సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న వివిధ పథకాలపై ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించేందుకు ఒక పథకాన్ని 2014లో తీసుకు వచ్చారు. ఈ పథకం ద్వారా దివ్యాంగుల సంక్షేమ పథకాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రింట్, ఎలక్ట్రానిక్, మల్టీ మీడియా, ఈవెంట్ ఆధారిత కార్యక్రమాల ద్వారా ప్రజలలో విస్తృత ప్రచారం కల్పిస్తారు. దివ్యాంగులకు గల చట్టబద్ధమైన హక్కులు తెలియజెప్పడం, యజమానులకు దివ్యాంగులకు కల్పించాల్సిన సదుపాయాల గురించి తెలియజేయడం దీని ఉద్దేశం. ప్రత్యేక ప్రతిభావంతులకు కల్పించాల్సిన సదుపాయాల గురించి ఇతర వర్గాల వారికి తెలియజెప్పడం, వివిధ రకాల వైకల్యాలకు సంబంధించిన వారి పునరావాసానికి సంబంధించిన సమాచారాన్ని రూపొందించడం, వారికి సంబంధించిన హెల్ప్‌లైన్ సమాచారం తదితరాలను తెలియజేయడానికి దీనిని నిర్దేశించారు.

**ముగింపు...**


దివ్యాంగుల జీవన ప్రమాణాలను పెంచడానికి సామాజిక సాధికారత తప్పనిసరి. ఇది నిరంతర ప్రక్రియ. అంతిమ లక్ష్యం కూడా ఇదే. సామాజిక సాధికారతను ప్రధానంగా నాలుగు స్థాయిలలో అమలుచేయడం జరుగుతోంది. 1) వ్యక్తిగత స్థాయిలో– వ్యక్తులు తమ విలువను గ్రహించి జీవన కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనేలా చేయడం, 2) కుటుంబ స్థాయిలో – కుటుంబంలోని దివ్యాంగులు సామాజిక పునరావాసం పొందే విధంగా వారికి తగిన సూచనలు సలహాలు అందించడం 3) కమ్యూనిటీ స్థాయిలో మద్దతు– దివ్యాంగులను సమాజంలో సమ్మిళితం చేసేందుకు సమాజాన్ని చైతన్యపరిచే కార్యక్రమాలు నిర్వహించడం. ప్రభుత్వ పథకాలతో పాటుగా సమాజం మద్దతుతో సాగే కార్యకలాపాలతో దివ్యాంగులు సమాజంలో మమేకం కాగలుగుతారు. 4) సామాజిక విధానాలు, దివ్యాంగుల సామాజిక సమానత్వానికి స్థానిక, జాతీయ స్థాయిలో తీసుకునే చర్యలపై ప్రభావాన్ని చూపుతాయి. సామాజిక సాధికారత ద్వారా విద్య, సామాజిక, ఆర్థిక స్థితిగతులలో కూడా దివ్యాంగులు పురోగతి సాధించడానికి వీలు కలుగుతుంది. సామాజిక విధానాలు, కార్యకలాపాలు దివ్యాంగులు సామాజిక సాధికారత సాధించడానికి మెరుగైన ఉపకరణాలుగా ఉపయోగపడతాయి. ■

**పేదరిక నిర్మూలన**

ప్రత్యేక వ్యాసం

# బలహీనవర్గాల సాధికారత - అభివృద్ధి అవకాశాలు

- డాక్టర్ మునిరాజు ఎస్.బి.




**ఆర్థిక సమ్మేళనకు అవసరమైన చర్యల కోసం భారత ప్రభుత్వం పలుకోణాల్లో అన్వేషిస్తోంది. గత ఐదేళ్లలో మనం సాంఘిక, ఆర్థిక సాధికారత శ్రేణిలో నమ్మశక్యం కాని మార్పును చూశాం. ప్రభుత్వం అనేక పౌరహిత కార్యక్రమాల్లో పౌరుల భాగస్వామ్యపు తరహా అభివృద్ధి వైపు దృష్టి సారించింది. అనేక సందర్భాల్లో ఈ నిబద్ధతనే ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రదర్శిస్తూ ఆర్థిక వ్యవస్థలో వేగంగా మార్పులు తీసుకువచ్చారు. సమాజంలోని బలహీన వర్గాలవారికి సాంఘిక, ఆర్థిక సాధికారత కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందనడానికి ప్రభుత్వ పథకాలే నిదర్శనమని చెప్పక తప్పదు.**

భారత రాజ్యాంగ నిర్మాతలు ముందుగానే న్యాయం, సమాన హోదా, సాంఘిక భద్రత, ఆర్థిక భద్రత/ఆర్థిక సమానతలను గురించి యోచించి సమాజంలోని అన్ని వర్గాలకు చెందిన పౌరుల జీవితానికి అవసరమైన అన్ని అంశాలపై చర్చించి భారతదేశ రాజ్యాంగంలో తగిన భద్రతలను పొందుపరచారు. వరుసగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు విస్తారమైన ఆర్థిక సమ్మేళన కోసం సామాజిక ఆర్థిక ఆవశ్యకతలను గుర్తించడమే గాక పేదలను సమాజంలో సమానస్థాయికి తీసుకురావడానికి ఎప్పటికప్పుడు నూతన మార్గాలను కనుగొనడం ద్వారా గణనీయమైన విధానపరమైన మార్పులను చేశాయి. తదుపరి ప్రభుత్వాలు కూడా సమాజంలోని చివరి వ్యక్తులకు సాంఘిక ఆర్థిక భద్రతలను కల్పించడానికి రాజ్యాంగానికి అవసరమైన సవరణలనుచేసి ఈ అంశాలను చట్టపరిధిలోకి తెచ్చాయి.

ఇందులో బ్యాంకులు జాతీయం చేయడంతో తొలి అడుగులు పడ్డాయి. బ్యాంకులనుంచి ప్రాధాన్యతా రంగాలకు రుణ మొత్తాల కేటాయింపులు జరిగాయి. ఈ చర్యలను సాకారం చేసేందుకు, పేదలకు రుణావసతి పై తగిన భరోసా కల్పించేందుకు ప్రభుత్వం జిల్లాల వారీగా "లీడ్ బ్యాంకు" ఏర్పాటు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను నెలకొల్పి గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజల ముంగిట్లో బ్యాంకులను ఏర్పాటు చేయడంతోపాటు బ్యాంకులకు సేవాపరిధిని నిర్ణయించడం జరిగింది. వినూత్న ఆలోచనలతో స్వీయ అభివృద్ధికి, వ్యాపారాలకు,వ్యాపారాలకు, లాభదాయక ఆర్థిక కార్యకలాపాలలో నిమగ్నమవ్వడానికి స్వయం సహాయక సంఘాలకు (సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్-SHGs) బ్యాంకులతో అనుసంధాన కార్యక్రమాలు ప్రారంభించారు. సమాజంలోని పేద ప్రజలకు బ్యాంకింగ్ సౌకర్యాన్ని అందుబాటులోకి తేవడానికి భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) అనేక కార్యక్రమాలను చేపట్టింది.

అల్పాదాయవర్గాల వారికి సకాలంలో సహేతుకమైన వడ్డీ రేటుకే ఆర్థిక సేవలను అందుబాటులోకి తెచ్చే ప్రక్రియద్వారా ఆర్థిక సమ్మేళనకు భరోసా కల్పించేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. ఆర్థికాభివృద్ధి సందర్భంలో ఆర్థిక విలీనం లేదా ఆర్థిక సమ్మేళనం అత్యంతకీలకమైన అంశంగా మారింది. ఆర్థికాభివృద్ధి విషయంలో సమానాభివృద్ధి ఆకాంక్షకు ఎదురయ్యే అడ్డంకులను అధిగమించి సవాళ్ళను సమస్యలను పరిష్కరిస్తూ పేదలకు ప్రోత్సాహకాలు కల్పిస్తూ సమానాభి

ఉప సలహాదారు, సామాజిక న్యాయం & సాధికారత విభాగం, నీతి ఆయోగ్, న్యూఢిల్లీ.
E-mail : mrajusb@gmail.com

వృద్ధిని ఆర్థిక పెరుగుదలను సాధించే దిశగా ప్రభుత్వాలు, రిజర్వు బ్యాంకు, జాతీయ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, సూక్ష్మ ఆర్థిక సంస్థలు చేపట్టిన ప్రోత్సాహక కార్యక్రమాలను ప్రశంసించవలసిన అవసరం ఎంతో ఉంది.

ప్రస్తుతము ప్రపంచీకరణ నేపథ్యంలో అన్ని దేశాలకు చెందిన వారు ఇప్పుడు విస్తృతమైన అభివృద్ధికి ఆర్థిక సమ్మేళనమే సిసలైన మార్గంగా గుర్తిస్తున్నారు. దేశంలోని ప్రతి పౌరుడు తన భవిష్యత్తు ఆర్థిక స్థితిని మెరుగుపరచుకోవడానికి, అవసరమైన అన్ని ఆర్థికవనరులను సద్వినియోగపరచుకోవడానికి తగిన అవకాశాలు కలిగిఉన్నప్పుడే సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని అర్థం చేసుకోగలుగుతున్నారు.

భారత దేశ జనాభాలో గణనీయమైన సంఖ్యలో పేదలు ఆర్థికాభివృద్ధికి దూరమవడం వల్ల వారికీ ఆర్థిక భద్రతా లభించడం లేదు. వారందరికి ఆర్థికభద్రత కల్పించి సమగ్రాభివృద్ధి సాధించగలిగిన సమీకృత సమాజ నిర్మాణమే కేంద్ర ప్రభుత్వానికి అత్యధిక ప్రాధాన్యత గలిగిన అంశంగామారింది. సార్వత్రిక ఆర్థిక సమ్మేళనకు సంబంధించిన అడుగులు వేయలాంటి జాతీయ సంకల్పంతోపాటు విధాన ప్రాధాన్యతను కూడా నిర్ణయించుకోవాలి. ఆర్థిక సమ్మేళన జరగాలంటే దేశంలోని 6,49,481 గ్రామాలన్నింటికీ బ్యాంకింగ్ సేవలను చేరుకునేలా చేయడమేగాక ఆర్థిక సంస్థల స్థిరత్వం కోసం వాటికీ ఆర్థికంగా లబ్ధి చేకూర్చగల కార్యక్రమాలు కూడా చేపట్టవలసి ఉంటుంది.

**భారతదేశంలో ఆర్థిక సమ్మేళనకుగల ఆటంకాలు:**

ఎన్ని చట్టాలున్నప్పటికీ, విధాన నిర్ణయాలు చేసినప్పటికీ, రిజర్వు బ్యాంకు మార్గదర్శకాలు, లీడ్ బ్యాంకుల పథకాలు రూపొందించినప్పటికీ, ప్రత్యేకాధికారుల నియామకం వంటివి ఎన్ని చేసినప్పటికీ, దేశంలో పూర్తి ఆర్థిక సమ్మేళన సాధించడానికి కొన్ని అడ్డంకులు ఉన్నాయని శాస్త్రీయ పరిశోధనలు వెల్లడిస్తున్నాయి.

ఆర్థిక సమానత్వ సాధన కోరాలను కోవడంలో వెనుకబడి ఉండడానికి తక్కువ ఆదాయం, పేదరికం, నిరక్షరాస్యత, అవగాహన రాహిత్యం వంటివి కారణాలని ఆర్థిక మినహాయింపుపై జరిగిన అధ్యయనంలో గుర్తించారు. భారతీ డి.బి. (2016). ఆర్థిక సేవల సరఫరా వైపునుంచి గమనిస్తే బ్యాంకు శాఖల అందుబాటు, పనిచేసే సమయం, సంక్లిష్టమైన విధానాలు, పలురకాలైన పత్రాలను దాఖలు చేయవలసి ఉండడం, బ్యాంకు సిబ్బంది పనితీరు, భాషా వంటివాటిని కారణాలుగా పేర్కొనవచ్చు. బ్యాంకుల నుంచి రుణ సహాయం పొందాలంటే దరఖాస్తు పాత్రల పురాణాల్లో ఇమిడి ఉన్న సంక్లిష్టత, సుదీర్ఘమైన రుణ మంజూరు ప్రక్రియ, తిరిగిచెల్లింపులో సైతం కఠినమైన నిబంధనలు ఉండడం, తమ అవసరాలు తెలియచేయడంలో వినియోగదారుల అసమర్థత, చిన్న రుణాల కోసం బ్యాంకువరకు వెళ్లడానికి విముఖత వంటి కారణాలు అవరోధంగా ఉన్నాయని రంజిని & బాపట్ (2015) అధ్యయనంలో గుర్తించా భారతప్రభుత్వము, రిజర్వు బ్యాంకు ఎన్నో చర్యలు తీసుకున్నప్పటికీ సంతృప్తికరమైన ఫలితాలు ఇంకా అందుబాటులోకి రాలేదని చరణ్ సింగ్ (2014) అధ్యయనం వెల్లడించింది. ఈ సవాళ్ళలో వినియోగదారునివైపు నుంచి ఎదురయ్యేవిగాను, సాంకేతికపరమైనవిగాను వర్గీకరించారు. ఆర్థిక అక్షరాస్యత లోపంతో పాటు మొబైల్ నెంబర్ రిజిస్ట్రేషన్, రహస్యమైన పిన్ నెంబర్ ఉత్పన్నత వంటివి వినియోగదారునికి ఎదురయ్యే సమస్యలుగా గుర్తించవచ్చు. ఛానెళ్ల లభ్యత, మొబైల్ సేవా ఆపరేటర్లతో సమన్వయలోపం వంటివి బ్యాంకులవైపు నుంచి అవరోధాలుగా గుర్తించవచ్చు. బిజినెస్ కరెస్పాండెంట్లు గ్రామీణ ప్రాంతాలలోకి చొచ్చుకుని పోలేకపోవడం, వారికీ తగిన శిక్షణ, నైపుణ్యాలు లేకపోవడం వంటివి ప్రధానమైన అవరోధాలుగా చెప్పవచ్చు.

చిన్నకారురైతులు, భూమిలేని వ్యవసాయ కార్మికులు, ఎలాంటి హక్కు పత్రాలు లేకుండా నోటిమాటపైనే వ్యవసాయం చేసే కౌలుదారులు స్వయం ఉపాధి చేపట్టే అసంఘటిత ఔత్సాహిక వ్యాపారులు, పట్టణాల్లోని మురికివాడల్లో నివసించేవారు, వలస కార్మికులు, సాంఘికంగా అల్పసంఖ్యాక వర్గాల ప్రజలు ఆర్థికాభివృద్ధికి నోచుకోని వర్గాలు, వయోవృద్ధులు, మహిళలు ఆర్థిక సమ్మేళనలో దూరంగా ఉంటున్నారని రాజీవ్ గుప్త (2013) సచింద్ర జీఆర్ తమ పరిశీలనలో పేర్కొన్నారు. (i)ప్రతినిధి లేదా చిల్లర వ్యాపారికి ఎదురయ్యే ప్రమాదాలు (ii) అక్కరలేని వినియోగ ప్రధానమైన ఖర్చులు (iii ) మూలపడిన లేదా మూసేసిన ఖాతాలు (iv) తమ స్థాయిపై అవగాహన లేకపోవడం (v) ప్రాథమిక వనరుల కొరత (vi) నిరక్షరాస్యత (vii) పొదుపు అలవాటు లేకపోవడం (viii)వాపసు చేసే అంశానికి సంబంధించిన విషయాలు (ix) చిన్నచిన్న లావాదేవీలు (x) స్థిరత్వం వంటి అంశాలు సవాళ్లుగా మారుతున్నాయి.

మారుమూల ప్రాంతాల్లో చిన్నచిన్న లావాదేవీలు, ఖాతాల నిర్వహణపైనా చేయవలసిన అత్యధికవ్యయ ప్రయాసలను దృష్టిలో ఉంచుకుంటే గ్రామీణ ప్రాంతాలకు బ్యాంకు శాఖల విస్తరణ లాభదాయకం కాదని ఆశు (2014) పేర్కొన్నారు. బిజినెస్ కరస్పాండెంట్ (బీసీ) లేదా వ్యాపార ప్రతినిధి తరహా నియామకాలు అనేక పరిధులు లోబడే ఉంటాయని స్పష్టమవుతున్నది. ఆర్థిక అక్షరాస్యత లేకపోవడం, ఆర్థిక ఉత్పత్తులకు తగిన మార్కెటింగ్ సౌకర్యం లేకపోవడం వంటి అంశాలు పట్టాన ప్రాంతాల్లో పేదలు కూడా తమ ఆర్థికావసరాలకోసం అందుబాటులో ఉన్న రుణదాతలపై ఆధారపడుతున్నారు. ఆర్థిక సేవల మార్కెట్ ఉత్పత్తులను అందిస్తున్నప్పటికీ వాటి వినియోగంపై సరైన అవగాహన లేకపోవటంవల్ల వాటి విస్తరణకు ప్రతిబంధకంగా తయారవుతోంది.

కేంద్ర ప్రభుత్వం 1969లో చేపట్టిన బ్యాంకుల జాతీయీకరణ చట్టం ద్వారా ఆర్థిక సమ్మేళనానికి పునాదులు పడ్డాయని రావు ఎస్.కే. అధ్యయనంలో వెల్లడవుతోంది. ఆయన తన అధ్యయనానికి భారతీయ రిజర్వు బ్యాంకు ప్రచురించిన డాటాను ప్రాతిపదికగా తీసు కున్నారు. జాతీయీకరణ తర్వాత బ్యాంకులులేని గ్రామీణ ప్రాంతాల్లోకి చొచ్చుకుని వెళ్లి తమ శాఖలను విస్తరించడానికి మార్గం సుగమమైంది పేర్కొన్నారు. అయితే బ్యాంకులు భారీఎత్తున తమ శాఖల విస్తరణ చేపట్టినప్పటికీ బ్యాంకింగ్ రంగం ఎదుర్కొంటున్న పలు సవాళ్లకు లాభదాయకమైన రీతిలో తగిన నూతన పరిష్కారమార్గాలు కనుక్కోగలిగినప్పుడే వాటి సుస్థిరతతో బాటు పూర్తిస్థాయిలో ఆర్థిక సమ్మేళన సాధ్యమవుతుందని ఈ అధ్యయనంలో ఆయన స్పష్టం చేశారు. స్వయం సహాయ సంఘాలతో బ్యాంకుల అనుసంధానం వల్ల 16 రాష్ట్రాలలో 2008లో జరిగిన ఆర్థిక సమ్మేళనకు సంబంధించిన అధ్యయనాన్ని బడజేన ఎస్.ఎన్., ప్రొఫెసర్ గుండిమెడ హెచ్. 2010లో ప్రచురించారు. గ్రామీణ ప్రాంతాలకు బ్యాంకుల విస్తరణ భారీగానే జరిగినప్పటికీ సమాజంలో వెనుకబడిన వర్గాలవారికి ఇప్పటికీ తగిన స్థాయిలో ఆర్థిక సేవల లభించడం లేదని ఈ అధ్యయనం ద్వారా వెల్లడైంది.

**ప్రస్తుత పరిస్థితి :**

ఆర్థిక సమ్మేళనకు అవసరమైన చర్యల కోసం భారత ప్రభుత్వం పలుకోణాల్లో అన్వేషిస్తోంది. గత ఐదేళ్లలో మనం సాంఘిక, ఆర్థిక సాధికారత శ్రేణిలో నమ్మశక్యం కాని మార్పును చూశాము. ప్రభుత్వం అనేక పౌరహిత కార్యక్రమాల్లో పౌరుల భాగస్వామ్యపు తరహా అభివృద్ధి వైపు దృష్టి సారించింది. అనేక సందర్భాల్లో ఈ నిబద్ధతనే ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రదర్శిస్తూ ఆర్థిక వ్యవస్థలో వేగంగా మార్పులు తీసుకువచ్చారు.

**ఆర్థిక సమ్మేళనలో ప్రభుత్వ పాత్ర :**

నేషనల్ షెడ్యూల్డ్ క్యాస్ట్స్ ఫైనాన్స్ & డెవలప్మెంట్ కార్పొరేషన్ - (NSFDC) కేంద్రప్రభుత్వం 1956 భారతీయ కంపెనీల చట్టంలోని 25 సెక్షన్ కింద జాతీయ షెడ్యూల్డ్ కులాల ఆర్థికాభివృద్ధి సంస్థను (నేషనల్ షెడ్యూల్డ్ క్యాస్ట్స్ ఫైనాన్స్ & డెవలప్మెంట్ కార్పొరేషన్ - NSFDC) లాభాపేక్షలేని సంస్థగా 1989లో ఏర్పాటు చేసింది. దారిద్ర్యరేఖకు దిగువనున్న షెడ్యూల్డ్ కుల వర్గాల ఆర్థిక సాధికారతను ద్విగుణీకృతం చేసేందుకు తగినన్ని నిధుల సమీకరించి, వాటిని రుణ సదుపాయాలను సులభతరం చేయడం ద్వారా వారి ఆర్థిక ప్రయోజనాలకోసం వినియోగించేందుకు వీలుకల్పించడమే NSFDC ప్రధాన లక్ష్యం, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న షెడ్యూల్డ్ కులాలవారికి తక్కువరేట్లకే నిర్ణీత కాలపరిమితి ఉన్న రుణాలు సూక్ష్మ రుణాలు, విద్య, వృత్తివిద్యా శిక్షణకు అవసరమైన రుణాలు అందజేసేందుకు వీలుగా రాష్ట్రీయ సంస్థల ద్వారా షెడ్యూల్డ్, జాతీయ బ్యాంకులకు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులకు రీఫైనాన్సు సౌకర్యం కల్పిస్తుంది. NSFDC ప్రచార కార్యక్రమాల కింద, నైపుణ్యాభివృద్ధి, మార్కెటింగ్ లక్ష్యాల సాధన కోసం నిర్దేశిత సమూహాలకు నేరుగా ఆర్థిక సహాయం అందజేస్తుంది. ఈ సంస్థ 1989 లో ఆవిర్భావ దశనుంచి 2015 మార్చి 31 వరకు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న 9,41,034 మందికి 3019.87 కోట్ల రూపాయల మేరకు ఆర్థిక సహాయం అందజేసింది.

**జాతీయ షెడ్యూల్డ్ తెగల ఆర్థిక అభివృద్ధి సంస్థ (NSTFDC) :**

కేంద్ర ప్రభుత్వం 1956 కంపెనీల చట్టంలోని 25వ సెక్షన్ కింద 2001లో NSTFDC ని లాభాపేక్షలేని ప్రభుత్వ కంపెనీగా రిజిస్టర్ చేస్తూ లైసెన్స్ మంజూరు చేశారు. అంటే ఈ సంస్థ ద్వారా షెడ్యూల్డ్ తెగల వారి ఆర్థిక విద్యాభివృద్ధికి రాయితీలతో కూడిన ఆర్థిక సహాయాన్ని అందజేసే అవకాశం ఉందన్నమాట. NSTFDC ద్వారా స్వయం సహాయ సంఘాలు 25 లక్షల వరకు పెట్టుబడి అవసరమయ్యే ప్రాజెక్టులకు 90 శాతం వరకు రుణసదుపాయాన్ని కల్పిస్తుంది. అయితే ఈ స్వయం సహాయ సంఘాల సభ్యులందారిపై కలిపి యిచ్చే ఈ రుణమొత్తంలో ఒక్కొక్కరిపై 50 వేలకు మించకుండా ఉండేవిధంగా ఈ రుణసదుపాయాన్ని సమకూరుస్తారు. అలాగే TRIFED కింద నమోదైన ట్రైబల్ వృత్తి కళాకారులకు ఏదైనా ప్రాజెక్టుకు సంబంధించి ఆస్తులు కొనుగోలు చేయడానికి, వాటితో పనిచేయించడానికి లేదా నిర్వహణకు అవసరమయ్యే పెట్టుబడిని NSTFDC సమకూరుస్తుంది. అంతేగాకుండా ఎలాంటి పరిస్థితులలోనైనా నిర్వహించేందుకు సానుకూలంగా ఉండే పరిశ్రమలకు NSTFDC 25 లక్షల వరకు పెట్టుబడిని సమారుస్తుంది. ఇందులో 90 శాతం మొత్తాన్ని రుణ రూపంలోనూ సమకూరుస్తుండగా మిగిలిన 10 శాతం సొమ్మును సంస్థను ప్రారంభించేవాడు సమకూర్చవలసి ఉంటుంది. ఇది తరవాత సబ్సిడీ రూపంలో రుణమొత్తం తగ్గించేందుకు తోడ్పడుతుంది. ఈ రుణ మొత్తాలలో 5 లక్షల రూపాయల వరకు 6 శాతం, పది లక్షల వరకు 8 శాతం, పదిలక్షలకు పైబడిన మొత్తానికి 10 శాతం వంతున వడ్డీ వసూలు చేస్తారు. ఆదివాసీ మహిళా సశక్తీకరణ్ యోజన (AMSY) కింద ఆదివాసీ మహిళలు చేపట్టే లక్ష రూపాయల పెట్టుబడి అవసరమైన ప్రాజెక్టులలో 90 శాతం సొమ్మును 4 శాతం వడ్డీకే అందజేస్తారు. మిగిలిన 10 శాతం ప్రారంభ పెట్టుబడి లేదా మార్జిన్ మనీ కింద పెడితే తర్వాత సబ్సిడీగా లభిస్తుంది. NSTFDC ప్రారంభమైనప్పటి నుంచి 2017 మార్చి వరకు గత 12 ఏళ్లలో రూ. 1654.92 కోట్లమేరకు సమకూర్చింది. షెడ్యూల్డ్ తెగలవారిలో వృత్తివిద్యా నైపుణ్యాలను పెంచేందుకు ఆదివాసీ శిక్షా రుణ యాజన (ASRY), అవగాహన కలిగించడం వంటి కార్య క్రమాలను చేపట్టింది.

**జాతీయ వెనుకబడిన తరగగతుల ఆర్థిక అభివృద్ధి సంస్థ (NBCFDC) :**

కేంద్ర ప్రభుత్వం సాంఘిక న్యాయ, సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో

NBCFDC ఏర్పాటైంది. 1956 భారత కంపెనీల చట్టంలోని సెక్షన్ 25 కింద 1500 కోట్ల రూపాయల అధీకృత మూలధనంతో 1992 జనవరి 13న NBCFDC ఏర్పాటైంది. ఈ కార్పొరేషన్‌కు 2017 చివర వరకు 1124 కోట్ల రూపాయల మేరకు చెల్లించిన మూలధనం ఉంది. ఈ కంపెనీ లాభాపేక్ష లేకుండా వెనుక బడిన తరగతుల వారి ఆర్థిక సామాజికాభి వృద్ధికి, వారిలో వృత్తి నైపుణ్యాలను పెంచి, స్వయం ఉపాధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రోత్సహిస్తుంది. ఈ సంస్థ వివిధ రాష్ట్రాల్లోని 46 ప్రభుత్వ సంస్థల ఆధ్వర్యంలో అనేక వైవిధ్యమైన కార్యక్రమాలు చేపడుతున్నది. NBCFDC 2017 మార్చి 31 నాటికి వెనుకబడిన తరగతులకు చెందిన 23,00,363 మందికి రూ. 3,575.52 కోట్ల రూపాయల మేరకు ఆర్థిక సహాయం అందజేసింది.

### జాతీయ మైనారిటీల ఆర్థికాభివృద్ధి సంస్థ (NMDFC) :

1956 భారత కంపెనీల చట్టంలోని సెక్షన్ 25 కింద లాభాపేక్ష లేని ప్రభుత్వ రంగ సంస్థగా కేంద్ర ప్రభుత్వం 1994 సెప్టెంబర్ 30న NMDFC ని నమోదు చేయించింది. మైనారిటీ వర్గాలకు చెందిన వారికి ఆర్థిక సహకారం అందజేయడం ద్వారా స్వయం ఉపాధి కల్పన తదితర కార్యక్రమాల ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించాలన్న ధ్యేయంతో NMDFC కృషి చేస్తున్నది. జాతీయ మైనారిటీల కమిషన్ చట్టం1992 ప్రకారం ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, పార్సీలు మైనారిటీలుగా గుర్తింపు పొందగా 2014 జనవరిలో జైనులను కూడా మైనారిటీల జాబితాలోచేర్చారు. NMDFC కార్యక్రమాలలో వృత్తికళాకారులకు, మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తారు. NMDFC ఆవిర్భావం నుంచి 2018 జూన్ నెలాఖరువరకు 14,26,308 మంది లబ్ధిదారులకు రూ. 4,680.16 కోట్ల మేరకు ఆర్థికసహాయం అందజేసింది. 2017-18 ఆర్థిక సంవత్సరంలో 1,29,489 మందికి రూ. 570.83 కోట్ల మేరకు ఆర్థిక సహాయం అందజేశారు. 2018-19 ఆర్థిక సంవత్సరంలో 2018 జూన్ 30 వరకు 10,800 మంది లబ్ధిదారులకు రూ.112 కోట్ల మేరకు ఆర్థిక సహాయం అందజేశారు.

### జాతీయ దివ్యాంగుల ఆర్థికాభివృద్ధి సంస్థ (NHFDC):

కేంద్ర ప్రభుత్వం దివ్యాంగుల ఆర్థికాభి వృద్ధి కోసం 1956 భారతీయ కంపెనీల చట్టం లోని సెక్షన్ 25 కింద 1997 జనవరి 24న లాభాపేక్షలేని ప్రభుత్వ సంస్థగా రూ. 400 కోట్ల అధీకృత మూలధనంతో NHFDCకి లైసెన్స్ మంజూరు చేసింది. దేశంలో అంగవికలురైన లేదా దివ్యాంగులకు సహాయం అందజేసే అత్యున్నత సంస్థగా ఈ కార్పొరేషన్ వివిధ పథకాలను రూపొందించి అమలు చేస్తుంది. దివ్యాంగజనులు తమ ఆర్థికాభివృద్ధి కోసం లేదా సాధికారత కోసం ఉన్నత విద్య, వృత్తి నైపుణ్యాలు పెంచుకోవడం కోసం లేదా కొత్త ఉపాధి, వ్యాపారాలను చేపట్టడానికి లేదా వీలుగా తక్కువ వడ్డీకే రుణాలు అందజేస్తుంది. ఈ సంస్థ 2017 మార్చి 31 వరకు 1,42,349 మంది దివ్యాంగుల ఆర్థికాభివృద్ధి కోసం రూ. 801.66 కోట్ల మేరకు సొమ్ము విడుదల చేసింది.

### రాష్ట్రీయ మహిళా కోశ్ (RMK):

కేంద్ర ప్రభుత్వం మహిళా శిశు అభివృద్ధి శాఖ (MWCD) ఆధ్వర్యంలో రాష్ట్రీయ మహిళా కోశ్ (RMK) ఏర్పాటైంది. 1860 సొసైటీల రిజిస్ట్రేషన్ చట్టం కింద నమోదైన ఈ సంస్థ మహిళలకు సూక్ష్మరుణాలు అందజేసే అత్యున్నత సంస్థగా గుర్తింపు పొందింది. ఖాతాదారులతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ మహిళల సామాజిక-ఆర్థికాభివృద్ధి కోసం వివిధ జీవనోపాధి కార్యక్రమాలకు మద్దతు నివ్వడం, ఆదాయం పెంపొందించే కార్య కలాపాల కోసం పేద మహిళలకు సూక్ష్మ రుణాన్ని అందించడమే ఈ సంస్థ ప్రధాన లక్ష్యం. మధ్యవర్తిత్వ సంస్థలకు రాష్ట్రీయ మహిళా కోశ్ 6 శాతం వడ్డీకి రుణాలు అందజేసి వారిద్వారా హామీ ఇవ్వడానికి ఎలాంటి ఆస్తులు లేని ఔత్సాహిక మహిళా వ్యాపారులకు రుణ సదుపాయం కల్పించేందుకు ప్రయత్నిస్తాయి. ఈ మధ్యవర్తిత్వ సంస్థలు మహిళా స్వయంసహాయక సంఘాలకు 14 శాతం వరకు సాధారణ వడ్డీ రేటుతో రుణసదుపాయం కలిగిస్తారు.

### ముద్ర యోజన:

కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ 2015-16 ఆర్థిక సంవత్సరంలో ముద్ర బ్యాంకు ఏర్పాటును గురించి ప్రస్తావించారు. దానికి తగినట్టుగానే 2015 ఏప్రిల్ 8వ తేదీన ప్రధానమంత్రి నరేంద్రమోదీ ముద్ర బ్యాంకును ప్రారంభించారు. కార్పోరేట్ రంగానికిచెందని సూక్ష్మ, చిన్న తరహా సంస్థలకు, వ్యవసాయ చిన్న/సూక్ష్మ సంస్థలకు రూ.10 లక్షల వరకు రుణాలు అందజేసే లక్ష్యంతో ఈ బ్యాంకును ఏర్పాటు చేశారు. ముద్రబ్యాంకు ద్వారా వాణిజ్య బ్యాంకులకు, గ్రామీణ బ్యాంకులకు, సహకార బ్యాంకులకు, చిన్న తరహా బ్యాంకులకు, సూక్ష్మ రుణసంస్థలకు, బ్యాంకింగ్ వ్యహారాలు నిర్వహించని ఆర్థిక సంస్థకు రుణాలు అందజేస్తారు. రుణగ్రహీత ఏరుణ సంస్థలనైనా సంప్రదించవచ్చు లేదా ముద్ర పోర్టల్ ద్వారా ఆన్ లైన్ దరఖాస్తు పంపవచ్చు. ప్రధాన మంత్రి ముద్ర యోజన కింద ముద్ర బ్యాంకు శిశు, కిషోర్, తరుణ్ పేర్లతో మూడు ఆర్థిక ఉత్పత్తులను చేపట్టింది. ఈ మూడు కూడా లాభదాయకమైన సూక్ష్మసంస్థ/వ్యాపారవేత్త యొక్క పెరుగుదల/ అభివృద్ధి నిధుల అవసరాల దశలను సూచిస్తాయి. ఆతరవాత వృద్ధిదశకు (గ్రాడ్యుయేషన్) సూచనగా సిఫార్సు అందించ బడుతుంది.

### స్టాండ్-అప్ ఇండియా స్కీం :

గ్రీన్ ఫీల్డ్ ఎంటర్ ప్రైజ్ ఏర్పాటుకోసం బ్యాంక్ శాఖకు కనీసం ఒక మహిళా లబ్ధిదారు ఉండేవిధంగా షెడ్యూల్డ్ కులం (ఎస్సీ) లేదా షెడ్యూల్డ్ తెగకు (ఎస్టి) చెందిన రుణగ్రహీతకు, ఒక్కొక్క రుణగ్రహీతకు కనీసం 10 లక్షల నుండి 1 కోట్ల వరకు బ్యాంకు రుణం కల్పిస్తుంది. ఈ సంస్థ ఉత్పత్తి, సేవా, వ్యాపార రంగాల్లో ఎందులోనైనా ఉండవచ్చు. వడ్డీ రేటు ఆయా వర్గాలనుంచి వసూలు చేసే కనీస రేటుకు

| ప్రధానమంత్రి ముద్ర యోజన కింద సామాజిక బృందాల వారీగా సాధించిన లక్ష్యాలు (08.04.2015 నుంచి 29.06.2018 వరకు) (రూపాయలు కోట్లలో) | | | | |
|---|---|---|---|---|
| క్రమ సంఖ్య | విభాగం | ఖాతాల సంఖ్య | మంజూరైన సొమ్ము | విభాగాల వారీగా రుణగ్రహీతల శాతం |
| 1 | జనరల్ | 59233552 | 395056.94 | 45.20% |
| 2 | షెడ్యూల్డ్ కులాలు | 23357466 | 62982.95 | 17.82% |
| 3 | షెడ్యూల్డ్ తెగలు | 6620737 | 20035.25 | 5.05% |
| 4 | ఇతర వెనుకబడిన తరగతుల వారు | 41834204 | 137084.29 | 31.92% |
| 5 | మొత్తం | 131045959 | 615159.43 | |

మూలం: ముద్ర మిషన్

తగినట్టుగా బేస్ రేటుకు మించకుండా వసూలు చేస్తారు. (రేటింగు వర్గం) (బేస్ రేట్) (MCLR) + 3+ టెన్యూర్ (ప్రీమియం) ఈ పథకం కింద కేంద్ర/రాష్ట్ర పథకాలతో కలిపి దేనికి అర్హులో దానికితగినట్టు 25 శాతం కనీస ధరావతు సొమ్మును అందజేస్తుంది. ఈ పథకం ప్రారంభమైనప్పటి నుంచీ 07.03.2018 వరకు పబ్లిక్ సెక్టార్, ప్రైవేటు, రీజినల్ బ్యాంకులు ఇచ్చిన రుణాల సంఖ్య వరుసగా 51,888, – 2,445, – 1,009 కోట్ల రూపాయలుగా ఉన్నాయి. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు ఈ పథకం ప్రారంభమైనప్పటి నుంచి 07.03.2018 తేదీవరకు షెడ్యూల్డ్ కులాల తరగతికి చెందిన 180 మందికి రుణాలు మంజూరు చేశాయి.

### వ్యవస్థీకృత మూలధన నిధి పథకం (venture capital fund scheme) :

భారతదేశంలో షెడ్యూల్డ్ కులాలవారికి చెందిన వ్యవస్థాపకతలను ప్రోత్సహించడానికి తగిన రాయితీలు కల్పించేందుకు భారత ప్రభుత్వం లోని సామాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వశాఖ ప్రారంభించిన వ్యవస్థీకృత మూలాధనపు నిధి మొట్టమొదటిది.

### రుణమొత్తం పెంపుపై హామీ పథకం :

కేంద్ర ఆర్థిక మంత్రి 2014 జూలైలో చేసిన 2014–15 బడ్జెట్ ప్రసంగంలో షెడ్యూల్డ్ కులాలకి చెందిన ప్రారంభవ్యవస్థాపకులకు రుణ విస్తరణ సౌకర్యం కల్పించేందుకు రూ. 200 కోట్లు కేటాయించామని ప్రకటించారు. షెడ్యూల్డ్ కులాల వ్యవస్థాపన సామర్థ్యంపై విశ్వాసాన్ని కల్పించడంతోబాటు అదనపు ఉద్యోగాలు లభించగలవని ఆర్థిక మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఇందుకు అనుగుణంగానే కేంద్ర ప్రభుత్వంలోని సామాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో రుణమొత్తాలను పెంచేందుకు హామీ పథకాన్ని రూపొందించింది.

**2018 జూన్ 27 నాటి పరిస్థితి**

| వివరాలు | ప్రస్తుత పరిస్థితి |
|---|---|
| ఆర్థిక సహాయం మంజూరైన కంపెనీల సంఖ్య | 71 కంపెనీలు |
| మంజూరైన మొత్తం | రూ. 255.37 కోట్లు |
| మంజూరైన మొత్తాన్ని వినియోగించుకున్న కంపెనీల సంఖ్య | 56 కంపెనీలు |
| మంజూరైన మొత్తంలో పంపిణీ చేసిన సొమ్ము | రూ. 176.76 కోట్లు |

### అర్హులైన రుణగ్రహీతలకు నష్టాలనుంచి రక్షణ:

రుణాలు మంజూరు చేసే సభ్య సంస్థల నుంచి మొత్తం రూ.21.27 కోట్ల మేరకు రుణం మంజూరు కాగా ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థ రూ.14.40 కోట్ల మేరకు రుణ హామీ ఇచ్చింది. ఈపథకానికి దేశవ్యాప్తంగా తగిన ప్రచారం కల్పించేందుకు దళిత్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (DICCI) శాఖల వారి సహకారంతో సదస్సులు నిర్వహించేందుకు కృషి జరుగుతున్నది. వారు రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (SLBC) సమావేశాలలో పాల్గొని ప్రభుత్వ రంగం బ్యాంకింగ్ సంస్థలకు ఈ అంశంపై అవగాహన కల్పిస్తున్నారు.

### ప్రధానమంత్రి జనధన్ యోజన (PMJDY).

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2014 ఆగష్టు 15న ప్రధానమంత్రి జనధన్ యోజన (PMJDY) అనే కొత్త పథకాన్ని ప్రకటించారు. బ్యాంకింగ్, పెన్షన్ మరియు బీమాను అందించడం కోసం ఆర్థికాభివృద్ధిలో సమాజం లోని బలహీన వర్గాల వారికి కూడా భాగస్వామ్యం కల్పించి సాధికారత సాధించే దిశగా అడుగులు వేసే ఉద్దేశ్యంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. అంతకు ముందున్న పథకాల వ్యతిరేక ప్రభావాలను తగ్గించటానికి, ఆర్థిక సమ్మేళనను ప్రోత్సహించ టానికి, వారికి ఆర్థిక స్వాతంత్ర్యం స్థిరత్వం కల్పించేందుకు ఈ పథకం సహకరిస్తుంది. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా వివిధ బ్యాంకు శాఖలలో 1.5 కోట్లకు పైగా కొత్తఖాతాలు ప్రారంభమయ్యాయి.

ఈ పథకాలు సమాజంలోని బలహీన వర్గాలవారికి సాంఘిక, ఆర్థిక సాధికారత కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందనడానికి ఈ పథకాలే నిదర్శనమని చెప్పక తప్పదు. పైన పేర్కొన్న విధంగా, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో పేదరిక నిర్మూలన కోసం చేపట్టిన అనేక కార్యక్రమాలు సమాజంలోని వెనుకబడిన వర్గాలవారిని మరింత శక్తివంతం చేసేందుకు తోడ్పడతాయనడంలో సందేహం లేదు. ■

విశిష్ట వ్యాసం

# సమ్మిళితవృద్ధి - బలహీనవర్గాలలో పారిశ్రామిక స్ఫూర్తి

- డాక్టర్ సునీల్ శుక్లా



**సామాజిక, ఆర్థిక రంగాల్లో దేశం బహుముఖ అభివృద్ధిని సాధించాలంటే వివక్ష ఎదుర్కొంటున్న నిమ్న వర్గాల ప్రజలలో పారిశ్రామికవేత్తలుగా రాణించే సామర్థ్యాన్ని పెంపొందించాలి. సాంఘిక వివక్ష సమసిపోవడానికి అదే మంచి సాధనం కూడా. గ్రామీణ బలహీనవర్గాలు పోటీకి తట్టుకొని పారిశ్రామికంగా అభివృద్ధి చెందినప్పుడే దేశ ఆర్థిక వ్యవస్థలో సమతుల్యత సాధ్యమవుతుంది. గ్రామీణ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలతో చర్చించి రూపొందించే సమగ్రమైన విధానం ద్వారా ఇది సాధ్యపడతుంది.**

ప్రపంచ గమనాన్ని నిర్దేశిస్తున్న ఆర్థిక వ్యవస్థలో సమాజంలోని అన్ని వర్గాలకూ భాగస్వామ్యం ఉండాలి. అన్ని ప్రభుత్వ పథకాలు అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి తోడ్పడాలి. అయితే ఏడు దశాబ్దాలుగా భారతదేశం ఆ దిశగా అనేక ప్రయత్నాలు చేసినా చేయాల్సింది ఇంకా ఎంతో ఉందన్నది కాదనలేని వాస్తవం. అణగారిన వర్గాలకు అందాల్సినంత లబ్ధి ఇంకా అందనే లేదు. అటు మహిళలు, అల్ప సంఖ్యాకులుగా ఉన్న చాలా కులాలు అనేక రకాలుగా వివక్షను ఎదుర్కొంటున్నారు. దివ్యాంగులు, ప్రత్యేకాం గులు అయితే చాలా దుర్భరమైన పరిస్థితుల్లో బతుకులు వెళ్లదీస్తున్నారు. మరోవైపు సామాజిక వర్గాల మధ్య అంతరాలు అంతకంతకూ పెరుగుతున్నాయి. అయితే వివక్షను ఎదుర్కొం టున్న మహిళలు, వికలాంగుల వంటి వర్గాలను మరింత నిర్దుష్టంగా మదింపు వేసి వివిధ కేటగిరీలుగా విభజించాలి. లేకపోతే వారిని ఆదుకునే ఆపన్న హస్తం లభించక వారి జీవనం మరింత కఠినతరమవుతుంది. అలాంటివారి సంఖ్య కూడా మరీ దారుణంగా పెరుగుతుంది. దీన్ని ఓ రకంగా సామాజిక విపరిణామంగా భావించాలి. అది సంభవించకుండా ఉండా లన్నా, చాలా ఏళ్ల క్రితం మొదలైన ఆర్థిక సరళీకృత విధానాలు, వాటి లక్ష్యాలు సత్ఫలితాలివ్వాలన్నా అన్ని వర్గాల ప్రజలకు వనరులు, అవకాశాలు సమాన స్థాయిలో అందుబాటులోకి రావాలి. అప్పుడే అసలైన సమ్మిళిత ఆర్థికాభివృద్ధి సాకారమవుతుంది.

**సత్ఫలితాల కోసం సామాజిక కోణం:**

విభిన్న తరగతులుగా విడివడి ఉన్న బలహీనవర్గాల జీవన ప్రమాణాలు గాడిన పడాలంటే ఆయా వర్గాలను పరిశీలించే సామాజిక కోణం కూడా శాస్త్రీయంగా ఉండాలి. ఇందుకోసం నీతి ఆయోగ్ ఓ సర్వే నిర్వహిం చింది. ఆ సర్వేలో తేలిన అంశాలు చాలా ఆశ్చర్యకరంగా ఉన్నాయి. పట్టణ ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా గ్రామీణ, దిగువ శ్రేణి పట్టణ ప్రజలు నెలవారీ వేతనాలు దక్కే ఉద్యోగాలను కోరుకోవడం లేదు. సొంత కాళ్ల మీద నిలబడేందుకే ఇష్టపడుతున్నట్టు 70 శాతం మంది (ది ఇండియన్ ఎక్స్ ప్రెస్-2016) తేల్చి చెప్పడం విశేషం. నిరుద్యోగాన్ని, పేదరికాన్ని అధిగమించేందుకు భారతదేశ యువతరం పారిశ్రామికవేత్తలుగా రాణించేందుకే మొగ్గు చూపుతున్నారు. కొత్త మార్గాల్లో పయనించేందుకు ఉత్సాహం, సాహసం నిండిన యువతరానికి ఇండియాలో కొదువ లేదు. వారి పుట్టుపూర్వోత్త రాలను లోతుగా పరిశీలించినట్టయితే పారిశ్రా మికవేత్తల్లో చాలా మంది బలహీనవర్గాల నుంచి వచ్చినవారే. అది కూడా వనరుల కొరత తీవ్రంగా ఉన్న పరిస్థితుల్లోంచి వచ్చినవారేనని

డైరెక్టర్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా, న్యూఢిల్లీ
E-mail : sunilshukla@ediindia.org

గమనించాలి. వారిలోని పారిశ్రామికవేత్తలుగా రాణించాలన్న కసి కారణంగానే ఈ రంగంలో విజయపథంలో సాగుతున్నారు. కొత్త ఉత్పత్తులు కనుక్కోవడం, సంక్లిష్టమైన సామాజిక సమస్యలను కూడా వినూత్న పంథాలో పరిష్కరించే నైపుణ్యాలు వారిని ప్రత్యేకంగా నిలుపుతున్నాయి. ఓ రకంగా వారీ సమాజాన్ని మార్చాలని తహతహలాడుతున్నారంటే అతిశయోక్తి కాదు. ఇందుకోసం వారికి కావలసిందల్లా వారి ఆలోచనలను సాధారణ వ్యాపారాల స్థాయి నుంచి అద్భుతమైన ప్రాజెక్టులుగా మలుచుకునే మార్గదర్శనం లభించడమే. ప్రపంచ పారిశ్రామిక రంగంలోని తీరుతెన్నులపై గ్లోబల్ ఎంట్రప్రెన్యూర్ షిప్ మానిటర్ (GEM) 2016-17 సంవత్సరానికి గాను ఓ నివేదికను విడుదల చేసింది. దాని ప్రకారం అంతకుముందు సంవత్సరంతో పోలిస్తే 2016-17లో పారిశ్రామిక రంగం వైపు ఆకర్షితులైనవారు 9 శాతం నుంచి 14.9 శాతానికి పెరిగారు. అదే సమయంలో... ఆ రంగంలో విఫలమవుతామని భయపడేవారు ఆ ఒక్క ఏడాదిలోనే 44 శాతం నుంచి 37.5 శాతానికి తగ్గిపోవడం విశేషం. ఇంకా ఆ రిపోర్టు ప్రకారం వ్యాపారం ప్రారంభించడానికి మెరుగైన అవకాశాలున్నాయని 44 శాతం మంది అభిప్రాయపడితే మరో 44 శాతం మంది వ్యాపారం ప్రారంభించే శక్తి, సామర్థ్యాలు తమ వద్ద ఉన్నాయని నమ్ముతున్నారు. అలాగే ఆమ్వే ఎంట్రప్రెన్యూర్ షిప్ ఇండియా రిపోర్ట్-2015 కూడా అలాంటి ఆసక్తికరమైన నివేదికనే విడుదల చేసింది. 21 రాష్ట్రాల నుంచి వివిధ వర్గాల ప్రజలు 10768 మంది ఆ సర్వేలో పాల్గొన్నారు. దాని ప్రకారం 30 శాతం మంది సొంత బిజినెస్ ప్రారంభించాలని ఆలోచిస్తున్నారు. దీన్ని బట్టి పారిశ్రామిక రంగం భవిష్యత్తు ఎంతో ప్రోత్సాహకరంగా ఉంటుందని భావించవచ్చు. ఇది దేశ ఆర్థికాభివృద్ధికి ఎంతగానో దోహదపడే సంకేతం.

**సవాళ్లు మరియు అవకాశాలు:**

బలహీనవర్గాల ప్రజల్లో సరైన విద్య, నైపుణ్యాలు లేకపోవడం అతిపెద్ద అవరోధం. దీనివల్ల వారిలో బాధ్యతలు భుజానికెత్తుకునే ఆత్మవిశ్వాసం లోపిస్తుంది. ముఖ్యంగా ఇది మహిళల్లోనే అధికంగా కనిపిస్తుంది. ఈ లోపాలు పోవాలంటే వారిని పారిశ్రామిక రంగం వైపు ప్రోత్సహించడం, అందుకు అవసరమైన స్కిల్స్ ను పెంపొందించడం చేయాలి. యువతరానికి వర్క్ షాపులు, సెమినార్లు నిర్వహించడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం నింపడం, వారి దృక్పథంలో మార్పులు తీసుకురావడం, తద్వారా పారిశ్రామికవేత్తలుగా రాణించే కౌశలాన్ని ప్రోది చేయడం సాధ్యమవుతుంది. ఫలితంగా బలహీన వర్గాల్లో స్వయంఉపాధి అవకాశాలను అద్భుతమైన రీతిలో ఆవిష్కరింపజేయవచ్చు.

**ఎంటర్‌ప్రెన్యూర్స్‌గా ఎదిగేందుకు నాలుగు అంచెల ప్రణాళిక**

1) ఎంటర్‌ప్రెన్యూర్స్‌గా తయారయ్యే అవకాశాల్లేని గ్రూపులను గుర్తించడం, వారికి పారిశ్రామిక రంగంపై అవగాహన కల్పించడం.
2) ఎస్సీ/ఓబీసీ వర్గాల్లోని యువతరం, మహిళలు, స్వయం సహాయక బృందాలు, దళితులకు సమూహాలవారీగా ఎంట్రప్రెన్యూర్‌షిప్ ట్రెయినింగ్ ఇవ్వడం
3) సంబంధిత పరిశ్రమల్లో భాగస్తులయ్యే ఇతర వర్గాల తోడ్పాటు తీసుకోవడం, ఒకరికొకరు సహాయకారులుగా తయారు చేయడం ద్వారా సంబంధిత పరిశ్రమను సంస్థాగతంగా బలోపేతం చేయడం.
4) కార్యకలాపాల వృద్ధి, ప్రాజెక్టు అభివృద్ధికి అవసరమయ్యే ప్రాంతీయ అంశాలను పరిశోధించడం, వాటిని డాక్యుమెంటేషన్ చేయడం.

అయితే సొంత వ్యాపారాలు ప్రారంభించాలనుకునేవారిని వెనక్కి లాగే అంశాలు కూడా చాలానే ఉన్నాయి. ఆర్థిక వనరులు లేకపోవడం, నష్టం కలుగుతుందేమోనన్న భయం, నిర్వహించడంలో మెళకువలు తెలియకపోవడం వగైరా. ఇవి కాకుండా ఉత్పత్తికి అవసరమైన ముడిసరుకు సరఫరాలో ఇబ్బందులు, సరిపడినన్ని ఆర్థిక వనరులు లేకపోవడం వంటివి గ్రామీణ పారిశ్రామిక రంగాన్ని ముందుకు పోకుండా అడ్డుపడుతున్నాయి. మరీ ముఖ్యంగా అవిద్య వల్ల గ్రామీణ ఎంట్రప్రెన్యూర్స్ వారిలోని సహజసిద్ధమైన నైపుణ్యాన్ని, సామర్థ్యాలను ప్రదర్శించలేకపోతున్నారు.

1990ల్లో మొదలైన ఆర్థిక సంస్కరణల ఫలితంగా ఎస్సీల్లో పారిశ్రామికవేత్తల సంఖ్య గణనీయంగా పెరిగింది. అయితే అందులో వారి ప్రాతినిధ్యం గానీ, వారు సృష్టించిన ఉద్యోగాల సంఖ్య గానీ చాలా తక్కువ. పరిశ్రమల్లో మానవ శక్తికి దళిత పారిశ్రామికవేత్తలు వెచ్చించే మొత్తం చాలా తక్కువగా ఉండడం వల్ల కంపెనీలు వేగంగా అభివృద్ధి చెందడం లేదు. అదే ఓబీసీలు యజమానులుగా ఉన్న కంపెనీలు వాటికన్నా ముందంజలో ఉన్నాయి. పరిశ్రమను విస్తరించడంలో గానీ, పోటీ పడడంలో గానీ ఎస్సీ పారిశ్రామికవేత్తల సామర్థ్యం సరిపోవడం లేదు. మరోవైపు ఎస్సీల పట్ల సమాజంలో ఉన్న వివక్ష పారిశ్రామిక రంగంలోనూ కనిపిస్తుండడం మరో అవరోధం. అయితే ఇలాంటి అవరోధాలు తొలగించి ఎస్సీ ఎంట్రప్రెన్యూర్స్ ను ప్రోత్సహించేందుకు దళిత్ ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (DICCI) ఎన్నో కార్యక్రమాలు నిర్వహించింది. అటు ప్రభుత్వం కూడా ఈ కింద పేర్కొన్న పలు కార్యక్రమాలను చేపట్టింది.

**ఎ) స్టార్టప్ ఇండియా పథకం :**

కొత్త కంపెనీలను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం స్టార్టప్ ఇండియా అనే కార్యక్రమం ప్రారంభించింది. దీని కింద వచ్చే నాలుగేళ్లలో ఖర్చు చేసేందుకు రూ. 10 వేల కోట్ల కార్పస్ ఫండ్ ను కేటాయించింది. ఈ నిధులు స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్ మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (SIDBI) ద్వారా పంపిణీ చేస్తారు. స్టార్టప్‌ల కోసం ఇప్పటికి రూ. 600 కోట్లు విడుదలయ్యాయని నివేదికలు చెబుతున్నాయి. రూ. 605.7 కోట్ల చెల్లింపులకు

SIDBI అంగీకరించగా ఇప్పటికి 17 ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్ మెంట్ ఫండ్స్ కింద రూ. 90.62 కోట్లు విడుదల చేశారు. ఆ ప్రోత్సాహక నిధి కారణంగానే 75 స్టార్టప్ కంపెనీలు రూ. 337.02 కోట్ల పెట్టుబడులు పొందేందుకు మార్గం సుగమమైంది. అందులో 74 స్టార్టప్ కంపెనీలకు పన్ను మినహాయింపును కూడా వర్తింపజేసినట్లు గతేడాది డిసెంబర్ 18న కేంద్ర మంత్రి సీఆర్ చౌదరి లోక్ సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా వెల్లడించారు. అయితే నూతన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు కేంద్ర సర్కారు ప్రత్యేక శ్రద్ధతో కార్యక్రమాలు రూపొందిస్తున్నా భారత్ లాంటి పెద్ద దేశంలో వాటి ఫలితాలు, ప్రభావం చాలా తక్కువగానే ఉంటుందని చెప్పాలి. అందుకు ఉదాహరణగా ఈ రెండేళ్లలో స్టార్టప్స్ అతి తక్కువ నిధులను వాడుకోవడాన్ని పేర్కొనాల్సి ఉంటుంది. స్టార్టప్ లకు సంబంధించి పూర్తి సమాచారంతో పాటు ఔత్సాహికులకు నేర్చుకునే అవకాశం కల్పించడం కోసం ప్రత్యేకంగా స్టార్టప్ ఇండియా హబ్ అనే వెబ్ పోర్టల్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఆ పోర్టల్ లో 15,000 మంది యూజర్లు రిజిస్టర్ చేసుకోగా 75,643 మంది అనుమానాలు నివృత్తి చేసుకున్నారు. ఇప్పటివరకు స్టార్టప్ ఇండియా హబ్ ద్వారా లక్షా 89 వేల మంది ఔత్సాహికులు అవగాహన పొందారు.

### బి) స్టాండప్ ఇండియా:

స్టార్టప్ ఇండియా వ్యక్తులను ఎంట్రప్రెన్యూర్స్‌గా ప్రోత్సహించే కార్యక్రమం అయితే స్టాండప్ ఇండియా ఆ వ్యక్తులకు బ్యాంకులే అండగా ఉండే బాధ్యతలను వివరిస్తున్న కార్యక్రమం. స్టాండప్ ఇండియా కింద 1.25 లక్షల బ్యాంక్ బ్రాంచీలు 2.5 లక్షల ఎస్సీ/ఎస్టీ, మహిళా ఎంట్రప్రెన్యూర్స్ ను తీర్చిదిద్దడం జరిగింది. ప్రతి బ్యాంక్ బ్రాంచి కూడా ఒక ఎస్సీ/ఎస్టీతో పాటు ఒక మహిళా పారిశ్రామికవేత్తకు విధిగా రూ. 10 లక్షల నుంచి రూ. కోటి వరకు రుణాలిచ్చి అండగా నిలబడాలి. ఆర్థికంగా ఎదగలేకపోతున్న పేద, బలహీన వర్గాలకు ఆర్థిక సదుపాయాలు కల్పించడం స్టాండప్ ఇండియా ముఖ్య లక్ష్యం. ఈ ప్రోగ్రాం కింద 2.5 లక్షల మంది లబ్ధి పొందుతారని అంచనా. ఇప్పటివరకు ఈ పథకం కింద 60,795 మంది దరఖాస్తు చేసుకోగా రూ. 13,217 కోట్ల రుణాలు మంజూరయ్యాయి. దేశంలోని 103 బ్యాంకులకు సంబంధించి 1,33,236 బ్రాంచీలు స్టాండప్ ఇండియా వెబ్ పోర్టల్ కు అనుసంధానమయ్యాయి. అలాగే దాఖలైన 10,084 అప్లికేషన్లలో 2908 మందికి రుణాలు మంజూరయ్యాయి.

### సి) ముద్రా స్కీం (ప్రధాన మంత్రి ముద్రా యోజన-PMMY):

స్టాండప్ ఇండియా ప్రాజెక్టు కింద ఆర్థిక వనరులు సమకూర్చే మరో ఏజెన్సీ ముద్రా యోజన. తక్కువ మొత్తంలో పెట్టుబడితో నిలకడగా పని చేసుకునే సూక్ష్మ సంస్థలకు ఇది ఎంతగానో మేలు చేస్తుంది. వివిధ బ్యాంకులు, ఆర్థిక సంస్థలు అందించిన రుణాలతో నడుస్తూ ఖాయిలా పడ్డ మైక్రో యూనిట్లకు కూడా మళ్లీ రుణాలిచ్చి నిలబెట్టేలా క్రెడిట్ గ్యారెంటీ కల్పించడం ముద్రా యోజనలోని ముఖ్యాంశం. సూక్ష్మ సంస్థ స్థాయి, సామర్థ్యం, ప్రగతిని బట్టి కంపెనీలను శిశు, కిశోర్, తరుణ్‌లుగా వర్గీకరించారు. PMMY స్కీం కింద 12 కోట్ల మంది లబ్ధిదారులకు రూ. 6 లక్షల కోట్ల రుణాలు అందజేశారు. వారిలో 28 శాతం అంటే 3.25 కోట్ల మంది ఎంట్రప్రెన్యూర్స్ పూర్తిగా కొత్తవారు. ఇక 74 శాతం అంటే 9 కోట్ల మంది లబ్ధిదారులు మహిళలు కాగా 55 శాతం మంది ఎస్సీ/ఎస్టీ మరియు ఓబీసీ వర్గాలవారున్నారు. పేదరిక నిర్మూలన కోసం ఈ మూడేళ్లలో ఈ పథకం కింద అనేక ప్రయత్నాలు జరిగాయి. అయినా చేయాల్సింది ఇంకా ఎంతో ఉంది.

మరోవైపు గ్రామీణ ఆర్థిక వికాసం కోసం 2014-15 బడ్జెట్‌లోనే స్టార్టప్ విలేజ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ప్రోగ్రాం (SVEP) ను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆయా రాష్ట్ర ప్రభుత్వాల ప్రోత్సాహంతో గ్రామీణ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించడం ఈ ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశం. గ్రామీణ యువతరాన్ని సమ్మిళిత ఆర్థిక వృద్ధిలో భాగస్తులను చేసేలా సూక్ష్మ పరపతి రుణాలు మంజూరు చేస్తూ సరైన సూచనలు, సలహాలు కూడా ఇస్తూ ఉండడం ఈ పథకంలో ప్రధానాంశం. గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖకు చెందిన జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ కు అనుబంధంగా SVEP పని చేస్తుంది. 2015-19 వరకు గల నాలుగేళ్ల లక్ష్యం దిశగా SVEP ఈపాటికే అనుకున్న ఫలితాలు రాబట్టింది. 24 రాష్ట్రాల్లోని 125 బ్లాకులలో 1.82 లక్షల గ్రామీణ వ్యాపార సంస్థల్ని ప్రారంభించడంగానీ, బలోపేతం చేయడంగానీ SVEP నిర్వహించింది. దీనిద్వారా 3.78 లక్షల మందికి ఉపాధి లభిస్తుంది. ఈ కార్యక్రమంతో గ్రామీణ రంగంలో పరిశ్రమలకు అవకాశాలు పెరిగాయి. అలాగే దేశంలోని అన్ని ప్రాంతాలు కూడా పారిశ్రామికంగా నిలకడైన వృద్ధి సాధించాలంటే SVEP మరింత పకడ్బందీగా పర్యవేక్షించాల్సి ఉంది.

### ముగింపు:

సామాజిక, ఆర్థిక రంగాల్లో దేశం బహుముఖీన అభివృద్ధిని సాధించాలంటే వివక్ష ఎదుర్కొంటున్న నిమ్న వర్గాల ప్రజల్లో, మహిళల్లో పారిశ్రామికవేత్తలుగా రాణించే సామర్థ్యాన్ని పెంపొందించాలి. సాంఘిక వివక్ష సమసిపోవడానికి అదే మంచి సాధనం కూడా. గ్రామీణ బలహీనవర్గాలు పోటీకి తట్టుకొని పారిశ్రామికంగా అభివృద్ధి చెందినప్పుడే దేశ ఆర్థిక వ్యవస్థలో సమతుల్యత సాధ్యమవుతుంది. గ్రామీణ ఔత్సాహిక ఎంట్రప్రెన్యూర్స్‌తో క్రమం తప్పకుండా చర్చా కార్యక్రమాలు నిర్వహించి, సలహాలు అందించే సమగ్రమైన విధానం ద్వారా ఇది సాధ్యపడుతుంది. అప్పుడే మైక్రో సంస్థలు, సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు మొదలైనవి జీవశక్తిని పుంజుకుంటాయి. ఇక ఉపాధి శిక్షణ మరియు బతుకుదెరువు నైపుణ్యాలు పెంచడంలో ముఖ్య ఉద్దేశాలు రెండున్నాయి. ఒకటి.. ఉపాధి అవకాశాలు మెరుగు పరచడం, రెండు.. అందుబాటులో లేని వనరులను వాడకంలోనికి తీసుకురావడం ద్వారా అవకాశాలను గణనీయంగా పెంచుకోవడం. ■

# భారత రాజ్యాంగం - ఎస్సీ, ఎస్టీ, బీసీలు - సామాజిక న్యాయం

- బి.ఎస్.రాములు

**రిజర్వేషన్లు ఆయా సామాజిక వర్గాలకు సక్రమంగా అమలు జరగడానికి, వాటిని దారి మళ్ళించి జనరల్ కేటగిరిలో కలపకుండా ఉండడానికి రిజర్వేషన్లు 50 శాతం అంటే, సగం ఉద్యోగాల నియామకాన్ని 'ప్రత్యేక పబ్లిక్ సర్వీస్ కమిషన్'లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం, అలాగే విద్యారంగంలో కూడా ఉండాలని, పరీక్ష ఒక్కటే అయినప్పటికీ కోటాల నియామకం ఈ కమిషన్ ద్వారా జరపాలని కొందరి సూచన. పరీక్ష పత్రాలు ఒక్కటే అయినప్పటికీ నియామకాల కోసం రిజర్వేషన్ల అమలుకోసం ప్రత్యేక పబ్లిక్ సర్వీస్ కమిషన్ అవసరం.**

భారత రాజ్యాంగం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు, ఇతర సామాజిక వర్గాలకు సమాన అవకాశాలు కల్పించింది. అయితే, రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు, సంబంధించిన ఆర్టికల్స్ అన్నీ కలిపి 30, 40 పేజీలకు మించిలేవు.

### భారత ప్రభుత్వ చట్టం 1935

1935 భారత ప్రభుత్వ చట్టం వివరణాత్మకమైన, విస్తృత శాసనం. ఇందులో 321 ఆర్టికళ్ళు ఉన్నాయి. బ్రిటిషు పాలిత ప్రాంతాలలోనూ, సంస్థలలోనూ, అఖిల భారత సమాఖ్య అనే ఒక నూతన వ్యవస్థను ఈ చట్టం ప్రవేశపెట్టింది. పరిపాలనా అంశాలను 3 జాబితాలుగా విభజించడం జరిగింది. ఈ చట్టంలో ఇతర సామాజిక వర్గాల రిజర్వేషన్లతో పాటు ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు కూడా ఉన్నాయి.

భారత రాజ్యాంగంలో తొలుత 395 ఆర్టికల్స్ పేర్కొనడం జరిగింది. 379-395 ఆర్టికల్స్ తొలగించబడ్డాయి. ఆ ఆర్టికల్స్ ఫజల్ అలీ కమిషన్ సిఫారసులను అనుసరించి రాష్ట్రాల పునర్విభజనతో కాలం తీరిపోయాయి. ఆర్టికల్స్ సంఖ్యను మార్చడం వల్ల రాజ్యాంగ స్వరూపం, స్వభావంలో అయోమయం, కన్ఫ్యూజన్ ఏర్పడుతుందని స్పష్టత లోపిస్తుందని, రాజ్యాంగంలో కొత్త ఆర్టికల్స్‌గా చేర్చాల్సిన వాటిని ప్రత్యేకంగా చేర్చకుండా ఆయా ఆర్టికల్స్‌లలోనే ఎ, బి, సి, డి, ఇ. అంటూ అదనంగా చేర్చడం జరిగింది. ఆ ప్రకారంగా చూసినప్పుడు రాజ్యాంగంలో 395 ఆర్టికల్స్‌లో కొన్ని రద్దు కాగా, కొన్ని చేర్చినవి కలిపి చూస్తే 465.

### చరిత్ర పరిణామంలో శూద్రుల పరిణామం

పారిశ్రామికీకరణ వల్ల శూద్రులకు ఉన్న కులవృత్తులు గిట్టుబాటు కాకుండా పోయాయి. ఆధునిక యంత్రాలు చాలా వృత్తులను దెబ్బతీశాయి. కొత్త వృత్తుల్లోకి ఎదగడానికి నూతన విద్య, ఉద్యోగ అవకాశాల్లో వాటా పొందడానికి వారి పేదరికం, అనారోగ్యం, పాత నైపుణ్యాల కారణంగా వీలు కాలేదు. కుటుంబాలను పల్లెల్లో వదిలి, పట్టణాలకు, నగరాలకు కార్మికులుగా, కూలీలుగా, సేవకులుగా వలసలు వెళ్ళారు. అలా వారి వలసలతో కుటుంబాలు ఛిద్రమయ్యాయి. అభివృద్ధి కుంటు పడింది. డా॥ బి.ఆర్. అంబేద్కర్ విశ్లేషించిన ప్రకారం చూస్తే క్రీ.శ. 1810 వరకు భారతదేశంలో సకల సంపదలు సృష్టించి ప్రపంచానికి ఎగుమతి చేసింది శూద్రులే. పారిశ్రామిక విప్లవం 1750లో ప్రారంభమై నప్పటికీ దాన్ని తట్టుకొని అరవై ఏళ్ళ దాకా 1810 దాకా శూద్రులు పోటీ

సామాజిక తత్వవేత్త, ఛైర్మన్ తెలంగాణ రాష్ట్ర బి.సి. కమిషన్, హైదరాబాద్.
E-mail : bsramulu@gmail.com

ఇవ్వగలిగారు. కానీ, ఈస్ట్ ఇండియా కంపెనీ, బ్రిటీష్ ప్రభుత్వం భారతీయ ఉత్పత్తులపై విపరీతమైన పన్నులు విధించి, అక్కడినుండి దిగుమతి చేసే ఉత్పత్తులపై సబ్సిడీలు ఇచ్చి చేతి వృత్తుల శూద్ర కులాల కడుపు కొట్టి, చేతులు నరికి, పేదరికంలోకి నెట్టివేశారు. వారు కడుపు చేతపట్టుకొని పట్టణాలు వదిలి గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలుగా మారారు. దాంతో అప్పటిదాకా అంటరాని వారికి లభించే ఆకాస్త కూలి కూడా ఈ పేదల మధ్య పోటీ వల్ల అంటరానివారి జీవితాలు మరింత దిగజారిపోయాయి. ఈ విషయాలన్నీ డా॥ బి.ఆర్. అంబేద్కర్ 'సైమన్ కమిషన్'కు ఇచ్చిన రిపోర్టుతోపాటు అనేక రచనల్లో విశ్లేషించి నిర్ధారించారు.

భారత రాజ్యాంగంలో, భారత ప్రజాస్వామ్యంలో, పార్లమెంటులో, శాసనసభల్లో, విద్యా, ఉద్యోగ రంగాల్లో, న్యాయవ్యవస్థలో 46 నుండి 56 శాతంగా గల బీసీలకు ప్రజాప్రాతి నిధ్యం, సమాన అవకాశాలు లేకుండా పోయాయి. జనాభా దామాషా మేరకు బీసీలు ఈ చట్టసభల్లో ఎన్నడూ ఎన్నిక కాలేకపోయారు. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడడం, నూతన అవకాశాలన్నీ ఇతర సామాజిక వర్గాలు ఆక్రమించడం, అనుభ వించడం, తదితర పరిణామాలు బీసీలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మహిళలు సమస్త రంగాల్లో సాధికారికత సాధించడానికి అవకాశాలు లేకుండా పోయాయి.

బీసీలకు, మహిళలకు, ఇతర సామాజిక వర్గాలకు, విద్య, ఉద్యోగ, రాజకీయం, పారిశ్రామిక, కాంట్రాక్టు, పరిపాలనా వ్యవస్థ, న్యాయ వ్యవస్థ, చట్టసభలు తదితర సమస్త రంగాల్లో అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఏర్పడింది. ఇందుకోసం అనేక కమిషన్‌లు వేశారు. కాకా కాలేల్కర్ కమిషన్, మండల్ కమిషన్, అనంతరామన్ కమిషన్, మహిళా కమిషన్, మైనారిటీ కమిషన్, ఎస్సీ కమిషన్, ఎస్టీ కమిషన్ మొదలైన అనేక కమిషన్‌లు, సామాజిక, సాంస్కృతిక, వివక్షతను, అసమానతలను, ఆర్థిక రాజకీయ రంగాల్లో, విద్యా, ఉద్యోగ రంగాల్లో, ఉపాధి రంగాల్లో వెనుకబడిన వివరాలను విశ్లేషించి... వారి అభివృద్ధికి అనేక సూచనలను చేయడం జరిగింది. అయితే ఇప్పటికీ భారత ప్రజా స్వామ్యంలో బీసీలకు ప్రజాప్రాతినిధ్యం వారి జనాభా దామాషా మేరకు అందడంలేదు. కమిషన్‌ల సూచనలు సమగ్ర స్థాయిలో అమలు జరగడం లేదు.

## మద్రాసు రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్‌ల కోసం తొలి రాజ్యాంగ సవరణ

1951లో మద్రాస్ ప్రభుత్వం ఒక కమ్యూనల్ జీవోని జారీచేసింది. రాష్ట్రంలోని వైద్య, ఇంజనీరింగ్ కళాశాలలో వెనుకబడిన తరగతులవారి అభ్యున్నతికోసం తగిన చర్యలను తీసుకోవడం వారికి కొన్ని సీట్లను కేటాయించడం ఈ జీవో ప్రధానాంశం. భారత రాజ్యాంగంలోని 46వ ఆర్టికల్ ప్రకారం "రాజ్యం బలహీనవర్గాల వారికి సామాజిక న్యాయం చేయడం కోసం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవచ్చు". మద్రాసు ప్రభుత్వం రాజ్యాంగం లోని ఈ సూత్రాన్ని బట్టి ఈ జీవోను జారీ చేసింది. అయితే సుప్రీంకోర్టు దీనిని కొట్టి వేసింది. 46వ ఆర్టికల్ న్యాయ నిర్ణీతకం కాని ఆదేశ సూత్రాలలో ఉందని, అయితే అది న్యాయనిర్ణేతకమైన ప్రాథమిక హక్కులలోని 15(1), 29(2) ఆర్టికల్స్‌కు విరుద్ధంగా ఉందని న్యాయస్థానం పేర్కొంది.

## రిజర్వేషన్ల రక్షణ కోసం 15(4), 16(4), 31(బి)

ప్రాథమిక హక్కులను కాపాడవలసిన సముచితమైన బాధ్యత న్యాయస్థానాలకు 13(2) ఆర్టికల్ ప్రకారం ఉన్న కారణంగా ప్రాథమిక హక్కులకే న్యాయస్థానం ప్రాముఖ్యత ఇవ్వవలసి వస్తుందని న్యాయస్థానం పేర్కొంది. రాజ్యాంగం లోని మూడవ భాగం అయిన ప్రాథమిక హక్కులు మౌలికమైనవి కాబట్టి ఆదేశిక సూత్రాలు ప్రాథమిక హక్కులకు వ్యతిరేకంగా ఉండరాదని న్యాయస్థానం భావించింది. సుప్రీంకోర్టు మద్రాసు ప్రభుత్వం జారీ చేసిన కమ్యూనల్ జీవోను కొట్టివేయడం జరిగింది. అందువల్ల భారత రాజ్యాంగంలో మొట్టమొదటి సవరణ తీసుకురావడం, ఆ క్రమంలో 15(4), 16(4), 31బి మొదలైనవి రిజర్వేషన్లకు రాజ్యాంగపరమైన రక్షణ కల్పించడానికి చేర్చడం జరిగింది.

అందువల్ల భారత రాజ్యాంగం ఆర్టికల్ 1, 2, 3, 4, 368, 31బి, 9వ షెడ్యూల్ మొదలైన వాటిని సుప్రీంకోర్టు పరిధినుంచి మినహాయించారు. సుప్రీంకోర్టుకు ఈ ఆర్టికల్స్‌లోని అంశాలను విచారించే అధికారం లేదు. అలాగే బీసీ, ఎస్సీ, ఎస్టీలకు సంబంధిం చిన కొన్ని ప్రత్యేక అంశాలను 12, 13, 14, 15(4), 16(4), 338, 339, 340, 341, 370, 371, 371డి, 9వ షెడ్యూల్ మొదలైన వాటిని సుప్రీంకోర్టు పరిధిలోకి రాకుండా రక్షణ కల్పించారు. ఇటీవల సుప్రీంకోర్టు 9వ షెడ్యూల్‌లోని అంశాలను 15(4), 16(4), 31(బి) వంటి ఆర్టికల్స్‌ను కూడా విచారించే హక్కు తమకు ఉందని, సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.

న్యాయ వ్యవస్థల తీర్పులు, ఆదేశాలు, అభిప్రాయాల నుండి రక్షణ కల్పించడం కోసం రాజ్యాంగంలో అనేక అంశాలు, ఆర్టికల్స్ అదనంగా చేర్చబడ్డాయి. అలా అనేక రాష్ట్రాలు చేసిన చట్టాల అమలుకు న్యాయ స్థానాల జోక్యం ఉండకుండా 9వ షెడ్యూల్‌లో, 31బి షెడ్యూల్‌లో, 15(4), 16(4) వంటి సెక్షన్ల వంటి వాటిని ప్రత్యేకంగా చేర్చాల్సి వచ్చింది. తొమ్మిదో షెడ్యూల్‌లోని 285కి పైగా గల చట్టాలు ఇలా చేర్చడం అనివార్య మైంది.

మండల్ కమిషన్ సిఫారసులను అమలు జరపకుండా కేసులు వేశారు. జనాభా దామాషాలో రిజర్వేషన్ల ద్వారా బీసీలు, కొన్ని అవకాశాలైనా పొందుతారని ఆశించారు. కానీ, ఈ సందర్భంగా, అన్నీ కలుపుకుని, రిజర్వేషన్ల కోటా 50 శాతానికి మించరాదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. దీన్ని 'ఇంద్ర సహానీ' కేసు తీర్పు అని కూడా వ్యవహరిస్తారు. ఇలా రిజర్వేషన్లకు

50 శాతం మించకూడదు అనే మాట రాజ్యాంగంలో ఎక్కడా లేకపోయినప్పటికీ సుప్రీంకోర్టు ప్రవేశపెట్టింది. న్యాయ మూర్తులు క్వాంటిఫైయేబుల్ డేటా, జస్టిఫైయేబుల్ డేటాతో నిరూపిస్తే రిజర్వేషన్లు 50 శాతం మించవచ్చు అని కూడా పేర్కొనడం జరిగింది. అయితే బీసీల జనాభా లెక్కలు, కేంద్ర ప్రభుత్వం తియ్యడం లేదు. స్వాతంత్ర్యం రాకముందు 1931లో తీసిన జనాభా లెక్కల ఆధారంగా బీసీల జనాభా లెక్కిస్తూ, రిజర్వేషన్లు ప్రతిపాదించడం జరుగుతున్నది. ప్రతి 10 ఏళ్ళకు ఓసారి తీసే జనాభా లెక్కల్లో బీసీలను, వారి జనాభాను, వారి వృత్తులను, జీవన స్థితిగతులను బీసీలుగా పరిగణించి లెక్కించడాన్ని జనాభా లెక్కల కమిషన్, కేంద్ర ప్రభుత్వాలు నిరంతరం నిరాకరిస్తూ వచ్చాయి. ఎస్సీలది ఎస్సీలకు పోగా, ఎస్టీలది ఎస్టీలకు పోగా, (వారికి కూడా పూర్తిగా అందుతుందని కాదు, రాజ్యాంగ పరంగా ఆ అవకాశం ఉంది అని మాత్రమే అర్థం చేసుకోవాలి) 15–30 శాతం గల కొన్ని కులాలు సామాజిక వర్గాలు తమ జనాభా నిష్పత్తికి మించి రెండు రెట్లు, మూడు రెట్లు రాజకీయ, సామాజిక, ఆర్థిక, పారిశ్రామిక తదితర రంగాల్లో అనుభవిస్తున్నదంతా జనాభా దామాషా ప్రకారం బీసీలకు అందాల్సిందే. ప్రతి జనాభా లెక్కల సందర్భంగా కులాలవారీగా పదేళ్ళకోసారి లెక్కలు తీసి బీసీల జీవన స్థితిగతులను, వారి జనాభాను, అంచనా వేయవచ్చు. ప్రత్యేకంగా విశ్లేషించవచ్చు. ఆయా రాష్ట్రాలు స్వయంగా జనాభా లెక్కలు తీసే అధికారం ఉండడం అవసరమని ఇవన్నీ తెలియ జేస్తున్నాయి.

### 50 శాతం మించిన రిజర్వేషన్ల కోసం చేసిన రాజ్యాంగ సవరణ

అందువల్ల తమిళనాడులో ప్రవేశపెట్టిన 69 శాతం రిజర్వేషన్లు అమలుకు రక్షణ కల్పించడానికి భారత రాజ్యాంగంలో 76వ రాజ్యాంగ సవరణ చేయడం జరిగింది. న్యాయవ్యవస్థ అడ్డుకున్నప్పుడు న్యాయవ్యవస్థల పరిధినుంచి తప్పించి రక్షణ కల్పించడానికి రాజ్యాంగ సవరణ చేయడం, 31బి, 9వ షెడ్యూల్ వంటివాటిలో చేర్చడం జరుగుతూ వచ్చింది. 1994లో 76వ రాజ్యాంగ సవరణ ద్వారా 9వ షెడ్యూల్‌కు సవరణలు చేయడం జరిగింది. తద్వారా తమిళనాడు ప్రభుత్వం కల్పించిన రిజర్వేషన్లను, 69 శాతం చేయడానికి రాజ్యాంగ రక్షణ కల్పిస్తూ సుప్రీంకోర్టు పరిధి నుంచి సమీక్షనుండి మినహాయించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇలా 89 శాతంగా గల బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సామాజిక వర్గాలకు జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లు కల్పించడానికి 9వ షెడ్యూల్‌లో చేర్చి న్యాయస్థానాల పరిధినుంచి మినహా యించాలని కోరుతున్నది. తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ చేసిన సిఫారసులను అనుసరించి, బీసీ ఇ గ్రూపుకు సంబంధించిన రిజర్వేషన్లను 12 శాతం పెంపుదలను ఆమోదిస్తూ తెలంగాణ శాసనసభ, శాసన పరిషత్ తీర్మానాలు చేసి కేంద్రానికి పంపించడం జరిగింది. అది ఇంకా అమల్లోకి రాలేదు. 65వ రాజ్యాంగ సవరణ ద్వారా 338 ఆర్టికల్‌కు సవరణలు చేయడం జరిగింది. తద్వారా షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల కమిషన్‌లకు రాజ్యాంగబద్ధ హోదా కల్పించ బడింది.

ఆర్టికల్ 46 అనుసరించి తమిళనాడులో రిజర్వేషన్ల అమలును కోరుతూ జరిగిన ఉద్యమాల ఫలితంగా రిజర్వేషన్లను రాజ్యాంగం లో చేర్చడానికి మొదటి రాజ్యాంగ సవరణ ద్వారా 15, 19, 85, 87, 174, 176 341, 342, 372, 376 ఆర్టికల్స్‌కు సవరణలు చేయ బడ్డాయి. 31ఎ. మరియు 31బి షెడ్యూల్ 9 అనేవి కూడా చేర్చబడ్డాయి. 31బిలో భాగంగా 9వ షెడ్యూల్ కొనసాగుతున్నది. 9వ షెడ్యూల్‌లో ఉండే అంశాలను సుప్రీం కోర్టు కూడా జోక్యం చేసుకోవడానికి వీలు లేదు. అలాగే ఆర్టికల్ 15(4), ఆర్టికల్ 16(4) లోని అంశాలలో కూడా సుప్రీం కోర్టు జోక్యం చేసుకోవడానికి వీలు లేదని అంటుంటారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ల వలె రాజ్యాంగబద్ధ హోదా బీసీ కమిషన్‌లకు కల్పించ డానికి 123వ రాజ్యాంగ సవరణ పార్లమెంటులో ప్రవేశ పెట్టబడింది. అది పార్లమెంటు పరిశీలనలో కొనసాగుతున్నది. 77వ రాజ్యాంగ సవరణ ద్వారా 16(4) ఆర్టికల్‌కు సవరణ చేయడం జరిగింది. తద్వారా ఎస్సీ, ఎస్టీ వారికి ప్రమోషన్‌లో రిజర్వేషన్లు కల్పించారు. బీసీలకు, ఓబీసీలకు కూడా ఇలా ప్రమోషన్‌లలో రిజర్వేషన్లు కల్పించాలని కోరడం జరుగుతున్నది.

2006లో చేసిన 93వ రాజ్యాంగ సవరణ ద్వారా 15వ ఆర్టికల్‌కు 5వ క్లాజు చేర్చడం జరిగింది. తద్వారా సామాజిక పరంగా, విద్యాపరంగా వెనుకబడిన బీసీ, ఎస్సీ, ఎస్టీ ల అభివృద్ధి కోసం ప్రయివేటు విద్యాసంస్థలతో సహా అన్ని విద్యాసంస్థల్లో వారి ప్రవేశానికి సంబంధించి చట్టపరంగా ప్రత్యేక నిబంధనలను ప్రభుత్వం జారీ చేయవచ్చు. ఆయా విద్యాసంస్థలు ప్రభుత్వ ఆర్థిక సహాయం పొందుతున్నా, పొందకపోయినా ఈ నియమం వర్తిస్తుంది. అయితే 30వ ఆర్టికల్‌లోని 1వ క్లాజులో పేర్కొన్న అల్ప సంఖ్యాకుల విద్యాసంస్థలకు ఈ క్లాజు వర్తించదు. ఈ రాజ్యాంగ సవరణ 2006 జనవరి 20 నుండి అమల్లోకి వచ్చింది. దీన్ని పూర్తిస్థాయిలో అమలు జరుపుటకు, మానిటరింగ్ చేయుటకు ఎస్సీ, ఎస్టీ, బీసీ కమిషన్లకు విస్తృత యంత్రాంగం అవసరం అవుతుంది. మండల్ కమిషన్ జిల్లా స్థాయిలో కూడా కమిషన్ యంత్రాంగం, కార్యాలయాలు ఉండాలని సిఫారసు చేయడం జరిగింది.

బీసీ రిజర్వేషన్లను పెంచడానికి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి అధికారాలు ఉండాలని, అందుకు రాజ్యాంగ సవరణ చేయాలని, దక్షిణాది రాష్ట్రాలు ఉద్యమిస్తున్నాయి. తమ రాష్ట్రంలో, తమ ప్రజలకు సామాజికంగా, విద్యా పరంగా, ఆర్థికంగా వెనుకబడిన ప్రజలకు విద్య, ఉద్యోగ, తదితరరంగాల్లో ప్రత్యేక రిజర్వేషన్లు, అవకాశాలు అమలు జరుపుకునే అవకాశం

ఆయా రాష్ట్రాలకే ఉండాలని కోరడం జరుగుతున్నది. అప్పుడే ఫెడరల్ స్వభావం ఆచరణలో ఉంటుంది.

1932లో పూనా ఒప్పందంతో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు ప్రారంభమైనప్పటి నుంచి, స్వాతంత్ర్యం నాటికి అది పూర్తిగా అమలుకాకపోయినా, వారికంటూ ఒక కోటా రాజ్యాంగపరంగా ఏర్పడింది. అప్పటినుండి బీసీలకు వారి జనాభా దామాషా మేరకు చట్టసభల్లో, పరిపాలనా యంత్రాంగంలో, న్యాయవ్యవస్థలో కోటా, రిజర్వేషన్లు ఏర్పరిచి ఉంటే ఇన్ని అన్యాయాలు జరిగి ఉండేవి కావు. కొన్ని సామాజిక వర్గాలు మాత్రమే ఎదిగి మెజారిటీ ప్రజలు అన్నిటా వెనుకబడిపోయే ఈ దుస్థితి ఏర్పడి ఉండేది కాదు. అందువల్ల బీసీ సామాజిక వర్గాలకు తరతరాలుగా జరుగుతున్న అన్యాయం, వారికి చెందాల్సిన వాటా కొన్ని సామాజిక వర్గాలే పొందుతున్నాయి. ఉదాహరణకు 7-11 శాతం మాత్రమే 1993 నుండి అమలు జరిపిన 27 శాతం రిజర్వేషన్లలో బీసీలకు దక్కింది.

## సామాజిక న్యాయం కోసం ఓపెన్ కేటగిరిలో క్రిమీలేయర్ చారిత్రక ఆవశ్యకత

ఆస్థిని, ఆస్థి హక్కును ఒక పరిమితికి మించినప్పుడు క్రిమీలేయర్‌గా పరిగణించి దాన్ని ఉపాధిగా, వృత్తిగా లెక్కించడం అవసరం. అలా ఉపాధి అవకాశాలు ఒక్కరే నాలుగైదు రకాలుగా పొందకుండా కట్టడి చేయడం వల్ల మిగతావారికి అవకాశాలు పెరుగుతాయి. అసమానతలు తగ్గుతాయి. ఏరకమైన ఆస్థి అయినాసరే, నగదు అయినా సరే, బ్యాంకు నిలువలు అయినా సరే అదంతా క్రిమీలేయర్‌గా పరిగణించాలి. సామాజిక న్యాయం కోసం జనరల్ కేటగిరిలో ఉద్యోగాలు పొందే వారికి ఈ క్రిమీలేయర్ వర్తింపజేయాలి. 50 శాతం జనరల్ కేటగిరిలో మొత్తం 50 శాతం క్రిమీలేయర్ పరిధిలోకి తెస్తే కొంత వ్యతిరేకత రావచ్చు. అందువల్ల తొలిదశలో జనరల్ కేటగిరిలో 25 శాతం క్రిమీలేయర్ పరిధిలోకి తెచ్చి నియామకాలు జరపడం అవసరం. తద్వారా అగ్రకుల పేదలకు ఎంతో మేలు జరుగుతుంది. వెయ్యి కోట్లున్న వారి పిల్లలు ఐఏఎస్ పాస్ కావడం, ప్రొఫెసర్ కావడం సులభం కావచ్చు. కానీ గ్రామాల్లో వ్యవసాయం చేసుకునే అగ్రకులాల విద్యావంతులు, పేద కులాలవారు వారితో పోటీపడి సాధించడం అంత సులభం కాదు. అందువల్ల జనరల్ కేటగిరిలో మొట్టమొదటగా క్రిమీలేయర్ ప్రవేశపెట్టడం అవసరం. ఇది ప్రాథమిక హక్కుల్లో ఒక నిబంధనగా కూడా చేర్చి, 14, 15, 16, 31బి, 46 ఆర్టికల్స్‌లలో, 9వ షెడ్యూల్ చేర్చాలి.

కుటుంబం ప్రాతిపదికగా, గ్రామం ప్రాతిపదికగా, కులం ప్రాతిపదికగా, మనిషి ప్రాతిపదికగా, మండలం, తాలూకా, జిల్లా ప్రాతిపదికగా, అభివృద్ధి, విద్యా, వైద్యం, ఉద్యోగ, పారిశ్రామిక, కాంట్రాక్ట్, వాణిజ్య అవకాశాలు అందరికి సమానంగా అందే నూతన దృష్టితో ప్రణాళికా రచన, కార్యక్రమాల రూపకల్పన, ఆచరణ సాగాలి. బీసీ బడ్జెట్‌లో భాగంగా కేజి టు పీజి విద్య మొదలుకొని విశ్వవిద్యాలయాల స్థాపన, పరిశ్రమల స్థాపన అవకాశాలు, అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల బడ్జెట్‌లలో భాగంగా విద్యా, ఉద్యోగ, పారిశ్రామిక, కాంట్రాక్ట్, శిక్షణా రంగ వ్యవస్థలు స్థాపించాలి. అప్పుడు ఎవరికి ఏ ఇబ్బంది లేదు. ఈ క్రమం తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల సబ్-ప్లాన్‌ల ద్వారా కేజి టు పీజి విద్య ప్రణాళికలో భాగంగా రెసిడెన్షియల్ స్కూళ్ళు, కాలేజీల స్థాపన జరుగుతూ వస్తున్నది. ఈ క్రమాన్ని మరింత విస్తరించడమే పైన చెప్పినవి.

రాజ్యాంగంలోని 16వ పార్ట్ పూర్తిగా షెడ్యూల్డు కులాలు, తెగలు, వెనుకబడిన వర్గాలకు ప్రత్యేక సదుపాయాల ఏర్పాటుకు చెందిన విభాగంగా భావించుకోవచ్చు. ఈ ఆర్టికల్ ప్రాతిపదికగానే వారికి విద్య, ఉద్యోగం తదితర రంగాలలో రిజర్వేషన్లు కల్పించబడినాయి. 46, 341, 342 ఆర్టికల్స్ విశేషమేమిటంటే షెడ్యూల్డు కులాలు, తెగల వర్గీకరణకు చెందిన నోటిఫికేషన్లను కేవలం కేంద్ర ప్రభుత్వమే జారీ చేయాలి. రాష్ట్రాలకు ఎటువంటి అధికారాలు లేవు. షెడ్యూల్డు కులానికి చెందిన వ్యక్తికి గల రిజర్వేషన్లు, ఇతర అవకాశాలు, ప్రత్యేకతలు ఆ రాష్ట్రానికే పరిమితం. మరొక రాష్ట్రంలో ఆ వ్యక్తికి ఆ ప్రత్యేకతలు ఉండవు. ఉదాహరణకు మన రాష్ట్రంలోని షెడ్యూల్డు కులాల జాబితాలోని ఒక కులానికి చెందిన వ్యక్తికి మరొక రాష్ట్రంలో రిజర్వేషన్ సదుపాయం లభించకపోవచ్చు.

## బీసీలకు సంబంధించి ముఖ్యమైన ప్రాథమిక హక్కులు సామాజిక న్యాయం

ఆయా సామాజిక వర్గాలకు సబ్ ప్లాన్‌లు రూపొందించి జనాభా దామాషా మేరకు బడ్జెట్‌లను కేటాయించడం వంటివి 15(4), 31బి 9వ షెడ్యూలులో చేర్చడం ద్వారా ఆయా సామాజిక వర్గాలు ఎదగడం సామాజిక న్యాయం సాధించడం వేగవంతమవుతుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, సామాజిక వర్గాల బడ్జెట్‌లలో భాగంగా కేజి టు పీజి విద్య, పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు నెలకొల్పడం అవసరం. వాటిలో మిగతా సామాజిక వర్గాలకు కొంత రిజర్వేషన్ కల్పించడం ద్వారా సామాజిక సమగ్రత ఏర్పడుతుంది. ఇలా బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక పాఠశాలలు, కళాశాలలు, యూనివర్శిటీలు ఏర్పాటు చేయడం ద్వారానే వారికి అవకాశాలు అందుకోవడం, వారి అవకాశాలకు రక్షణ ఏర్పడుతుంది.

## అన్ని రంగాల్లో సామాజిక న్యాయం కోసం, ప్రాతినిధ్యం కోసం...

ప్రాదేశిక నియోజకవర్గాల ప్రాతిపదిక రాజకీయ ప్రాతినిధ్యానికే కాకుండా, పరిపాలనా వ్యవస్థలో, న్యాయ వ్యవస్థలో, పారిశ్రామిక వ్యవస్థలో, ఆర్థిక వ్యవస్థలో, సైనిక వ్యవస్థలో సమస్త రంగాల్లో, ప్రయివేటు రంగాల్లో, ప్రాదేశిక నియోజకవర్గాలవారీగా ప్రాతినిధ్యం కల్పించడం అవసరం. అప్పుడే ప్రతి ప్రాంతానికి, సామాజిక వర్గాలకు, సామాజిక న్యాయం చేకూరుతుంది.

బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు సామాజికంగా,

విద్యాపరంగా, రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబాటు తనానికి గురిచేయబడ్డం వల్ల జీవన భద్రత కోసం ఉద్యోగాల్లో చేరుతున్నారు. రాజకీయాల్లోకి రావడంలేదు. అందుకు బీసీలకు రాజకీయాల్లో రిజర్వేషన్లు ప్రోత్సాహకాలు, ప్రత్యేక అవకాశాలు అవసరం. రాజకీయ రంగంలో విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు చట్టసభలకు పోటీచేసే హక్కు ఉన్నట్టుగా ప్రభుత్వ, ప్రభుత్వరంగ బీసీ, ఎస్సీ, ఎస్టీ అధికారులకు, ఉద్యోగులకు, అధ్యాపకులకు లీవ్ పెట్టి పోటీ చేసే హక్కు కల్పించడం అవసరం. ఓడితే తిరిగి ఉద్యోగంలో చేరవచ్చు. ఈ సౌకర్యం కల్పిస్తే అనుభవజ్ఞులైన అధికారులు, ఉద్యోగులు రాజకీయాల్లోకి వస్తారు. రాజకీయాలు చాలా మారతాయి.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో అనంతరామన్ కమిషన్ నివేదిక తర్వాత ప్రస్తుతం అమలులో ఉన్న బీసీల రిజర్వేషన్లు

| | బి.సి.ల కేటగిరీ | రిజర్వేషన్ల శాతం |
|---|---|---|
| 1) | ఆదిమ తెగలు, విముక్త జాతులు, సంచార, అర్థ సంచార గిరిజన జాతులు | 7 |
| 2) | వృత్తిపరమైన గ్రూపులు | 10 |
| 3) | మతాంతరీకరణ చెందిన ఎస్సీలు | 1 |
| 4) | ఇతర తరగతులు | 7 |
| | **మొత్తం** | **25** |

### దాల్వ సుబ్రహ్మణ్యం కమిషన్ సిఫారసులు

దాల్వ సుబ్రహ్మణ్యం కమిషన్ 2005లో బీసీ–ఇ గ్రూపు చేర్చి 4 శాతం బీసీ రిజర్వేషన్లు పెంచడం జరిగింది. అప్పటినుండి బీసీ రిజర్వేషన్లు 29 శాతం కొనసాగుతున్నాయి. ముస్లింలలోని సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన 14 కులాలను బీసీ–ఇ గ్రూపులో చేర్చడం జరిగింది. తొలుత 5 శాతం రిజర్వేషన్లు ప్రభుత్వం ప్రవేశపెడితే న్యాయస్థానం మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని కొట్టివేయడంతో 4 శాతంకు కుదించి తిరిగి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. దాంతో మొత్తం రిజర్వేషన్లు ఈ క్రింది విధంగా అమలులో కొనసాగు తున్నాయి.

| | | |
|---|---|---|
| **1) ఎస్సీలు** | | **15 శాతం** |
| **2) ఎస్టీలు** | | **6 శాతం** |
| **3) బీసీలు** | **25+4 =** | **29 శాతం** |
| **మొత్తం రిజర్వేషన్లు** | | **50 శాతం** |

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం సుధీర్ కమిషన్ నియమించింది. సుధీర్ కమిషన్ సిఫారసులను పరిశీలించి బి.ఎస్. రాములు ఛైర్మన్‌గా ఏర్పడిన కమిషన్ ప్రజాభిప్రాయం సేకరించి, క్షేత్ర పర్యటన చేసి బీసీ–ఇ గ్రూపు రిజర్వేషన్లను పెంచడానికి ఏప్రిల్ 2017లో సిఫారసు చేయడం జరిగింది. బి.ఎస్. రాములు కమిషన్ సిఫారసులను రాష్ట్ర ప్రభుత్వం చట్టసభల్లో ఆమోదించి బీసీ–ఇ గ్రూపును 4 శాతానికి అదనంగా మరో 8 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తీర్మానించింది. అలా బిసి–ఇ గ్రూపుకు 12 శాతం రిజర్వేషన్లు కేటాయించడం జరిగింది. అది కేంద్ర ప్రభుత్వ ఆమోదానికి పంపడం జరిగింది. తెలంగాణ బి.సి. కమిషన్ రిజర్వేషన్లు పెంచడానికి జీవో నెం 9 మే 2017 ద్వారా అధ్యయనం చేసి రిపోర్ట్ అందజేయాలని కోరడం జరిగింది. వివిధ రంగాల్లో సామాజిక పరిణామాలను, అవకాశాలను, బడ్జెట్‌లను అధ్యయనం చేస్తూ వస్తున్నది. ఆంధ్ర ప్రాంతంలో మాత్రమే ఉన్న కులాలుగా అనంతరామన్ కమిషన్ పేర్కొన్న కులాలను తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం 26 కులాలను తెలంగాణ బీసీ జాబితానుంచి తొలగించడం జరిగింది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఎ, బి, సి, డి, ఇ వర్గీకరణతో మొత్తం 113 కులాలు ఉన్నాయి.

### 50 శాతం రిజర్వేషన్ల కోసం ప్రత్యేక పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆవశ్యకత

రిజర్వేషన్లు ఆయా సామాజిక వర్గాలకు సక్రమంగా అమలు జరగడానికి, వాటిని దారి మళ్ళించి జనరల్ కేటగిరిలో కలపకుండా ఉండడానికి రిజర్వేషన్లు 50 శాతం అనగా సగం ఉద్యోగాల నియామకాన్ని 'ప్రత్యేక పబ్లిక్ సర్వీస్ కమిషన్'లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం, అలాగే విద్యారంగంలో కూడా ఉండాలని, పరీక్ష ఒక్కటే అయినప్పటికీ కోటాల నియామకం ఈ కమిషన్ ద్వారా జరపాలని కొందరి సూచన. పరీక్ష పత్రాలు ఒక్కటే అయినప్పటికీ నియామకాల కోసం రిజర్వేషన్ల అమలుకోసం ప్రత్యేక పబ్లిక్ సర్వీస్ కమిషన్ అవసరం. అన్ని రంగాల్లో, పరిపాలనా వ్యవస్థలో, ఉద్యోగాల్లో, న్యాయ వ్యవస్థలో, సైనిక వ్యవస్థలో, సైంటిస్టుల వ్యవస్థలో, సమస్త రంగాల్లో రిజర్వేషన్లు అమలు జరపడం ద్వారా, ప్రాదేశిక నియోజకవర్గాల వారీగా అమలు జరపడం ద్వారా సమన్యాయం, సమంగా అన్ని ప్రాంతాలు, అన్ని వర్గాలు ఎదగడం సాధ్యమవుతుంది. ■


**యోజన చందా ఆన్‌లైన్‌లో**

భారత ప్రభుత్వ ప్రచురణల విభాగం వారి యోజన, ఇతర పత్రికలకు చందాను ఆన్‌లైన్‌లో చెల్లించవచ్చు. www.Bharatkosh.gov.in వెబ్ సైట్‌లో Publications' Division వారి linkను క్లిక్ చేసి సూచనలను అనుసరించండి. చెల్లింపులు నెట్ బ్యాంకింగ్, క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్ ద్వారా చెయవచ్చు.

చందా వివరాలు సంవత్సరానికి రూ. 230/–, రెండు సంవత్సరాలకు రూ. 430/–, మూడు సంవత్సరాలకు రూ. 610/–లు.

*– సీనియర్ ఎడిటర్*

# మైనార్టీ వర్గాలకు విద్య ద్వారా సాధికారత

- యస్.యమ్.డి.షరీఫ్



**ముస్లిం మైనార్టీ వర్గాలు విద్యాభివృద్ధిలో భాగస్వాములు కావాలి. అనవసర అపోహల నుంచి బయటికి రావాలి. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులను అందిపుచ్చుకోవాలి. ప్రభుత్వం-పౌరులు కలిసినప్పుడే ఏ రంగంలో అయినా అభివృద్ధి సాధ్యమన్న సంగతి గుర్తుపెట్టుకోవాలి. ఇప్పటికే చైతన్యవంతులైన, విద్యావంతులైన పలువురు మైనార్టీ పెద్దలు తమ సమాజాన్ని చైతన్యం దిశగా నడిపేందుకు కృషి చేయాలి. అప్పుడే ప్రభుత్వాలు చేస్తున్న కృషికి సార్థకత లభిస్తుంది.**


మైనార్టీల్లో అతిపెద్ద సమూహం ముస్లిములు. దేశవ్యాప్తంగా వీరు 15 శాతం మంది ఉన్నారు. ముస్లిములు చదువుకు దూరంగా ఉన్నారని చిన్నచిన్న పనులు చేసుకుంటూ పొట్టపోసు కుంటున్నారని సచార్ కమిటీ తేల్చి చెప్పింది. వీరిని విద్య, ఉపాధి రంగాల్లో భాగస్వాములు చేస్తే కానీ బాగుపడరని సూచించింది. దీంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెనుకబడిన మైనార్టీ వర్గాల ప్రజల కోసం అనేక విద్య, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాయి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యాశాఖ లెక్కల ప్రకారం (2017-2018) లో మొత్తం 1622 ఉర్దూ పాఠశాలలున్నాయి. వీటిలో ప్రాథమిక పాఠశాలలు 1129 ఉంటే, ప్రాథమికోన్నత పాఠశాలలు 355 ఉన్నాయి. ఈ పాఠశాల లన్నింటిలోనూ 1,15,863 మంది పిల్లలు చదువుకుంటున్నారు. వీరిలో 65,724 మంది బాలికలు ఉన్నారు. ఉర్దూ మీడియం పిల్లలు ఉన్నత చదువులు చదువుకోవడానికి వీలుగా రాష్ట్రంలో 18 జూనియర్ కాలేజీలు, 16 డిగ్రీ కాలేజీలు 5 విశ్వవిద్యాలయాలు పనిచేస్తున్నాయి. అవకాశాలు ఎన్ని కల్పిస్తున్నప్పటికీ బడిముఖం చూస్తున్న ముస్లిం మైనార్టీ విద్యార్థుల సంఖ్య పెద్దగా పెరగడం లేదు.

దేశవ్యాప్తంగా ముస్లింల అక్షరాస్యతా శాతం 57.155 అయితే అందులో పురుషుల అక్షరాస్యత 62.41 శాతం, మహిళల అక్షరాస్యత 57.15 శాతం ఉన్నారు. 2006లో సచార్ కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం జాతీయస్థాయిలో ఏటా బడి మానేస్తున్న పిల్లల సంఖ్య 13.2శాతంగా ఉంటే అందులో ముస్లిం బాలల సంఖ్య 17.6 శాతంగా ఉంది. డిగ్రీ పూర్తి చేసిన ప్రతి 25 మందిలో ఒకరు, పీజీ పూర్తి చేసిన ప్రతి 50 మందిలో ఒకరు మాత్రమే ముస్లింలు ఉంటున్నారు. దీనంతటికీ కారణం పేదరికం, చైతన్యలేమి.

అందుకే కేంద్రం, బలహీనవర్గాలు, మైనార్టీల్లో ప్రాథమిక దశలో బడిమానేసే పిల్లల సంఖ్యను తగ్గించి వందశాతం అక్షరాస్యత సాధించేందుకు సర్వశిక్షా అభియాన్‌ను ఏర్పాటు చేసింది. ఇది 2001 నుంచి రాష్ట్రాల్లో పని చేస్తోంది. అయితే ఈ విద్యాసంవత్సరం నుంచి ఈ ప్రాజెక్టు పేరును 'సమగ్ర శిక్షా అభియాన్'గా మార్చారు. 1వ తరగతిలో పాఠశాలలో చేరిన పిల్లవాడు 12వ తరగతి వరకూ నిరాటంకంగా చదువుకోవడానికి అను గుణంగా ఈ ప్రాజెక్టు రూపురేఖలు మార్చను న్నారు. అయితే ఇప్పటికే ఆయా రాష్ట్రాల్లో సర్వశిక్షా అభియాన్ తరపున మైనార్టీల విద్యోన్నతి కోసం అనేక కార్యక్రమాలు ఉన్నాయి.

మీడియా సలహాదారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్టు, విజయవాడ.
E-mail : shariffvempalli@gmail.com




మన రాష్ట్రం విషయానికొస్తే ఉర్దూ పాఠశాలలకు తోడు సర్వశిక్షా అభియాన్ తరపున మదర్సా విద్యను ప్రోత్సహిస్తున్నారు. మదర్సాల్లో సాంప్రదాయ విద్యతో పాటు ఆధునిక విద్యను అందిస్తున్నారు. మదర్సాల్లో విద్యావాలంటీర్లను నియమించి ఇంగ్లీషు, తెలుగుతో పాటు సైన్స్, గణితం బోధిస్తున్నారు. ఉచితంగా పాఠ్య పుస్తకాలు ఇస్తున్నారు. ఉర్దూలో వీడియో పాఠాలు కూడా రూపొందించి పిల్లలకు బోధిస్తున్నారు. మిగతా పాఠశాలలతో సమానంగానే మధ్యాహ్న భోజనం సదుపాయం కల్పిస్తున్నారు. గత ఏడాది నుంచి సర్వశిక్షా అభియాన్ తరపున యూనిఫాం దుస్తులను కూడా పంపిణీ చేస్తున్నారు. సర్వశిక్షా అభియాన్ సహాయం తీసుకుంటున్న మదర్సాలు



రాష్ట్రంలో 255 ఉన్నాయి. వీటిల్లో 16,032 మంది బాలలు చదువుకుంటున్నారు. వీరితో ఓపెన్ స్కూలు ద్వారా ఎస్ఎస్సీ పరీక్షలు రాయిస్తున్నారు. ఆ పరీక్షలు రాయడానికి కావాల్సిన ఫీజులను సర్వశిక్షా అభియాన్ సంస్థ చెల్లిస్తోంది. ప్రభుత్వ సహాయం తీసుకోని మదర్సాలు రాష్ట్రంలో ఇంకా 425 ఉన్నట్టుగా అధికారులు గుర్తించారు. వారిక్కూడా కౌన్సిలింగ్ నిర్వహించి ప్రాజెక్టు తరపున సహాయం అందించేందుకు ప్రయత్నిస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు.

ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం అమల్లో భాగంగా సర్వశిక్షా అభియాన్ బడి బయట ఉన్న మైనార్టీ పిల్లలను గుర్తించి వారిని బడిలో చేరుస్తోంది. వారికోసం ప్రత్యేకంగా ఉపాధ్యాయులను నియమించి శిక్షణ అనంతరం వారి వయసుకు తగ్గ తరగతుల్లో చేరుస్తోంది. మైనార్టీల్లో చదువు ప్రాధాన్యతపై చైతన్యం కలిగేందుకు ఏటా వినూత్న ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ ఏడాది జూన్ 25 నుంచి 30వ తేదీ వరకు సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో బడిబయట ఉన్న మైనార్టీ పిల్లల కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించింది.



**మైనార్టీల్లో 'బాలికా విద్య'కు ప్రోత్సాహం :**

అన్ని వర్గాల్లో మాదిరిగానే మైనార్టీల్లో కూడా లింగ వివక్ష కొనసాగుతోంది. చదువుకునే అవకాశానికి ఆడపిల్లలు అంతగా నోచుకోవడం లేదు. చిన్నవయసులోనే ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయడం, రజస్వల అనంతరం ఆడపిల్లలను ఇంట్లోనే ఉంచేయడం వంటి కారణాలతో రాష్ట్రంలో ఆడపిల్లల డ్రాపవుట్ రేటు ఎక్కువగా ఉంది. అందుకే మైనార్టీల్లోని బాలికల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా అనేక కార్యక్రమాలు చేస్తోంది. ఆడపిల్ల చదువు యొక్క ప్రాధాన్యతను తెలియజేస్తూ ప్రచారకార్యక్రమాలు నిర్వహిస్తోంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో నడిచే సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో కేవలం ఆడపిల్లల కోసం 352 కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీలు) ఉన్నాయి. 2005 నుంచి ఇవి పనిచేస్తున్నాయి. ఇక్కడ వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల పిల్లలు, డ్రాపవుట్లు, పేద, అనాథ ఆడపిల్లలను చేర్చుకుంటారు. పైసా ఖర్చు లేకుండా పిల్లలు ఇంటర్మీడియెట్ వరకు ఇక్కడ చదువుకోవచ్చు. ఉచిత భోజనం, వసతి, పుస్తకాలు, దుస్తులు, నెలానెలా కాస్మోటిక్ చార్జీలు అన్నీ చెల్లిస్తారు. ఒక్కో పాఠశాలలో 200మంది ఆడపిల్లలు చదువుకుంటున్నారు. ఏటా మొత్తం ఇక్కడ 70వేల మంది ఆడపిల్లలకు ఉచిత బోధన, వసతి లభిస్తోంది. పూర్తిగా మహిళలే ఈ పాఠశాలలను నడుపుతారు కాబట్టి ఆడపిల్లలకు పూర్తి రక్షణ ఉంటోంది.



ఈ 352 కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీబీవీ) తిరిగి కేవలం మైనార్టీల ఆడపిల్లల కోసం 18 కేజీబీవీలు ఉన్నాయి. గుంటూరు జిల్లాలో 3, ప్రకాశం జిల్లాలో 3, చిత్తూరులో 1, అనంతపురంలో 6, కర్నూలు జిల్లాలో 5 కేజీబీవీలు పనిచేస్తున్నాయి. 2017-2018 లెక్కల ప్రకారం వీటిల్లో 564 మంది మైనార్టీ బాలికలు చదువుకుంటున్నారు. నిజానికి ఇది చాలా తక్కువ. ముస్లిం మైనార్టీల్లో ఆడపిల్లల పట్ల ఉన్న వివక్ష లేదా అభద్రత ఇందుకు కారణమని చెప్పవచ్చు.

ముస్లిం మైనార్టీ వర్గాలు విద్యాభివృద్ధిలో భాగస్వాములు కావాలి. అనవసర అపోహల నుంచి బయటికి రావాలి. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులను అందిపుచ్చుకోవాలి. ప్రభుత్వం- పౌరులు కలిసినప్పుడే ఏ రంగంలో అయినా అభివృద్ధి సాధ్యమన్న సంగతి గుర్తుపెట్టుకోవాలి. ఇప్పటికే చైతన్యవంతులైన, విద్యావంతులైన పలువురు మైనార్టీ పెద్దలు తమ సమాజాన్ని చైతన్యం దిశగా నడిపేందుకు కృషి చేయాలి. అప్పుడే ప్రభుత్వాలు చేస్తున్న కృషికి సార్థకత లభిస్తుంది. ■




ప్రాతూరి పోతయ్య శర్మ

**1) 'మాసిన్రామ్ ' ప్రత్యేకతలు ఏవి ?**
ఎ) మేఘాలయలో ఈస్ట్ ఖాసి హిల్స్‌లో ఉంది.
బి) అత్యధిక వర్ష పాతం పడుతుంది (ఈ విషయంలో గతంలో చిరపుంజి రికార్డుని అధిగమించింది)
సి) ఇక్కడ సుమారు 11,861 మిల్లీమీటర్లు, 40 అడుగుల వర్షం, 10 నెలల కాలంలో పడుతుంది
డి) పైవన్నీ

**2) 'కుటు పలాంగ్ – బాలూ ఖాలి క్యాంపు' ప్రత్యేకత ఏమిటి?**
ఎ) ఇది ప్రపంచంలోనే అతిపెద్ద కాందిశీకుల క్యాంపు
బి) బంగ్లాదేశ్‌లో ఉంది. ఇందులో 27 రెఫ్యూజీ సెటిల్మెంట్‌లు ఉన్నాయి.
సి) మయన్మార్ నుండి వలస వచ్చిన 1.1 మిలియన్ రోహింగ్యాలు నివశిస్తున్నారు.
డి) పైవన్నీ

**3) భారత దేశంలో, ప్రతి నెలా GST కలెక్షన్ రూ.1.1 లక్షలకు చేరుకుంటుందని భావిస్తున్నారు. ఏ రాష్ట్రము నుండి GST అత్యధికంగా అనగా రూ.46,826.04 కోట్లు, ప్రతి నెలా వసూలు అవుతోంది?**
ఎ) ఉత్తర ప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) కర్ణాటక డి) తమిళనాడు

**4) జూన్, 2018లో వసూలయిన GST రూ. 95,610 కోట్లలో ఏ ఏ రకాల నుండి ఎంతెంత వస్తోంది? (కోట్ల రూపాయలలో)**
ఎ) CGST : 15,968
బి) SGST : 22,021
సి) IGST : 49,498 (ఇందులో రూ.24,493 కోట్లు దిగుమతుల మీద వచ్చిన పన్ను)
డి) పైవన్నీ (ఇవి గాక 'cess' ద్వారా రూ.8,122 కోట్లు వచ్చాయి)

**5) 'బయో ప్లాస్టిక్' దేనితో తయారు చేస్తారు?**
ఎ) మట్టిలో కలిసిపోయే ఇంధన పదార్థాలు (లేక) ఆలుగడ్డలు మరియు మొక్క జొన్న పిండితో
బి) నైలాన్ సి) PVC డి) ఇవేవి కావు

**6) జస్టిస్ B.S. చౌహాన్ దేనికి ఛైర్మన్?**
ఎ) NHRC బి) లా కమిషన్
సి) CCI డి) IRDAI

**7) కావేరి వాటర్ మేనేజ్‌మెంట్ అథారిటీ (CWMA) ఛైర్మన్ ఎవరు?**
ఎ) S. మసూద్ హుస్సేన్ బి) టింకూ బిస్వాల్
సి) S.K. ప్రభాకర్ డి) A. అంబరసు

**8) కావేరి వాటర్ మేనేజ్‌మెంట్ అథారిటీ పరిశీలించాల్సిన అంశాలు ఏవి ?**
ఎ) తమిళనాడు వార్షిక నీటి వాటా అయిన 192 tmcft ను, 177.25 tmcft కి కుదించారు . దీనిలో 10 రోజుల కొకసారి ఎంత విడుదల చెయ్యాలో నిర్ణయిస్తారు.
బి) మూడు రాష్ట్రాల్లో జూన్ 1, 2018 నాటికి ఉన్న 8 డ్యాంలలో ఎంత నీరు నిల్వ ఉందో తెల్సుకోవటం.
సి) కావేరి బేసిన్‌లో ఖచ్చితంగా ఎంత నీరు వస్తుందో దానికి సంబంధించిన డేటా సేకరించటం.
డి) పైవన్నీ

**9) US ఇండియా 2 + 2 డైలాగ్ ఎక్కడ ప్రారంభించదలిచారు (గతంలో)?**
ఎ) టోక్యో బి) వాషింగ్టన్ D.C., USA
సి) మాస్కో డి) కోపెన్ హేగన్

**10) 300 మిలియన్ కి.మీ. దూరంలో ఉన్న 'ర్యూగా (డ్రాగన్ పాలస్) ఆస్టరాయిడ్' ని చేరిన జపాన్ మిషన్ ఏది?**
ఎ) హయ బూసా2 ప్రోబ్ బి) MOM
సి) చంద్రయాన్ – 2 డి) అపోలో

**11) UN ఇంటర్నేషనల్ ఆస్టరాయిడ్ డే ఎప్పుడు?**
ఎ) జూన్ 21 బి) జూన్ 30
సి) జూన్ 5 డి) డిసెంబర్ 10

**12) UGC స్థానంలో ఏది రాబోతున్నది?**
ఎ) హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ అఫ్ ఇండియా (HECI) బి) NITI అయోగ్
సి) CBSE డి) UPSC

**13) చైనా ప్రతిపాదించిన 2 + 1 డైలాగ్ మెకానిజంలో 1 (ఒకటి) దేన్నీ తెలియచేస్తుంది?**
ఎ) ఇండియా
బి) దక్షిణ అసియాలో ఏ మూడవ దేశాన్ని అయినా
సి) రష్యా డి) దక్షిణ ఆఫ్రికా

**14) ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్, కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్ సహాయ, సలహాలపై ఆధారపడి పనిచేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ కింది వాటిల్లో వేటిని మినహాయించారు?**
ఎ) ల్యాండ్ బి) పోలీస్
సి) పబ్లిక్ ఆర్డర్ డి) పైవన్నీ

**15) 2018 వింబుల్డన్ పురుషుల విజేత ఎవరు?**
ఎ) రోజర్ ఫెదరర్ బి) నోవాక్ జెకోవిక్
సి) కెవిన్ ఆండర్సన్ డి) రాఫెల్ నాదల్

**16) ఎయిర్ ఇండియా గురించి ఈ కింది వాటిల్లో ఏది కరెక్ట్ ?**
ఎ) దీని ఛైర్మన్ : ప్రదీప్ సింగ్ ఖరోలా
బి) 76 శాతం యాజమాన్యపు హక్కులు ప్రైవేటు వారికి ఇవ్వాలని గతంలో ప్రయత్నాలు జరిగాయి.
సి) ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసిక ఫలితాల ప్రకారం 20 శాతం ఆదాయం కార్గో (సరుకుల రవాణా) సేవల నుండి వస్తోంది.
డి) పైవన్నీ

**17) ది కమిషన్ ఫర్ అగ్రికల్చరల్ కాస్ట్ & ప్రైసెస్ (CACP) గురించి ఏది కరెక్ట్?**
ఎ) ఇది స్టాట్యుటరి పానెల్ (కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖలో).
బి) వ్యవసాయ పంటల సీజన్‌లలో, దాదాపు 23 పంటలకు కనీస మద్దతుధర (MSP) గురించి కేంద్రప్రభుత్వానికి సిఫార్సు చేస్తుంది.
సి) CCEA ఛైర్మన్ : ప్రధాన మంత్రి
డి) పైవన్నీ

**18) ఇటీవల వార్తల్లో ఉన్న 'థాంలూంగ్' గుహ కాంప్లెక్స్ ఏ దేశంలో ఉంది?**
ఎ) ఆఫ్ఘనిస్తాన్ బి) థాయిలాండ్
సి) చైనా డి) మంగోలియా

**19) తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కోసం ఉన్న హైదరాబాద్ హైకోర్ట్ నూతన చీఫ్ జస్టిస్ ఎవరు?**
ఎ) ఇందు మల్హోత్రా
బి) జస్టిస్ తొట్టథిల్ B. రాధాకృష్ణన్
సి) జస్టిస్ రమేష్ రంగనాథన్
డి) జస్టిస్ భానుమతి

**20) V. గోపాల స్వామి కమిటీ ఎన్నుకున్న ఇన్‌స్టిట్యూషన్స్ అఫ్ ఎమినేన్స్‌లో ఏవేవి కలవు?**
ఎ) IISc, బెంగళూరు బి) IIT, ముంబై & ఢిల్లీ
సి) బిట్స్, పిలాని డి) పైవన్నీ

**21) ఇన్‌స్టిట్యూషన్స్ అఫ్ ఎమినేన్స్‌కు గల అవకాశాలేవి?**
ఎ) తమ స్వంత భోధన అంశాలు & పాఠ్య ప్రణాళిక నిర్ణయించుకోవచ్చు.
బి) 30 శాతం విదేశీ విద్యార్థులను చేర్చుకోవచ్చును & ఫీజ్ వసూలులో ఎలాటి అంక్షలు ఉండవు
సి) AICTE , UGC లేక HECI రెగ్యులేషన్స్ వర్తించవు. డి) పైవన్నీ

**22) సుప్రీమ్ కోర్ట్ ఆఫ్ ఇండియాలో జరిగే ప్రొసీడింగ్స్ ను టెలివిజన్‌లో ప్రత్యక్షంగా చూపించటం వలన కలిగే లాభాలు ఏవి?**
ఎ) పారదర్శకత, జస్టిస్ అందుబాటులో ఉండటం, సాధ్యమౌతుంది.
బి) 'ఓపెన్ కోర్ట్' సిస్టం విస్తరించినట్లవుతుంది
సి) తమిళనాడు, కేరళ వంటి దూర ప్రాంతంలో నివసించే కక్షిదారులు , తమ ఇళ్ళ వద్దే ఉండి తమ కేసుల గురించి తెలుసుకుంటూ ఉండవచ్చును. డి) పైవన్నీ

**23) నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్, నూతన ఛైర్‌పర్సన్ ఎవరు?**
ఎ) ఆషా కోత్వాల్
బి) జస్టిస్ ఆదర్శ్ కుమార్ గోయెల్
సి) జాన్ ఫిషర్ డి) రీటా ఇస్సాక్ – నదియె

**24) భారతదేశంలో ఎంత మంది MUDRA ఋణాలు తీసుకున్నారు? (కోట్లలో)**
ఎ) 6
బి) 12 (వీరికి రూ. 4 లక్షల కోట్లు ఋణంగా ఇచ్చారు) సి) 5 డి) 2

**25) స్విస్ దేశ కరెన్సీ ఏది?**
ఎ) యూరో బి) స్విస్ ఫ్రాంక్ (CHF)
సి) పౌండ్ డి) ద్రాచ్మ

**26) ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (FATF) వివరాలేవీ?**
ఎ) దీన్ని 1989లో స్థాపించారు.
బి) ఇది ఇంటర్ – గవర్నమెంట్ సంస్థ.
సి) మనీలాండరింగ్, టెర్రరిస్ట్ ఫైనాన్సింగ్ వంటివి, అంతర్జాతీయ ఫైనాన్షియల్ సిస్టంకు భంగం కల్గించే అంశాలను నిరోధించటం దీని పని
డి) పైవన్నీ

**27) హైబ్రిడ్ యాన్యుయిటీ మోడల్ (HAM) వివరాలు ఏవి ?**
ఎ) దీన్ని జనవరి, 2016లో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది
బి) ఈ మోడల్‌లో ప్రాజెక్ట్ ఖర్చులో 40 శాతం వ్యయాన్ని ప్రభుత్వం భరిస్తుంది . మిగిలిన దాన్ని డెవలపర్ భరిస్తాడు
సి) HAM కింద జాతీయ రహదారుల వంటి 104 ప్రాజెక్ట్‌లను ప్రకటించారు
డి) పైవన్నీ

**28) SBI & నాబార్డ్ కలిసి చేసుకున్న ఒప్పందం ప్రకారం బ్యాంకులనుండి పంటల ఋణాలు పొందేందుకు, భూమిని కుదవ పెట్టకుండా, జాయింట్ లయబిలిటీ గ్రూప్స్ (JLGs) ఏర్పాటు చేసుకోవచ్చును. JLG లను ఎవరు ఏర్పాటు చేసుకోవచ్చును?**
ఎ) నోటి మాటపై భూమిని కౌలుకు తీసుకున్న, భూమి లేని నిరుపేద రైతులు.
బి) షేర్ క్రాపర్స్
సి) భూమిని కౌలుకు తీసుకున్న రైతులు
డి) పై అందరూ

**29) 2006లో ఏర్పాటైన UN హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నుండి ఏ దేశం వైదొలగినట్లు తెలిపింది?**
ఎ) జపాన్ బి) USA సి) చైనా డి) నేపాల్

**30) NATOలో దాదాపు 29 సభ్యులున్నారు. మిలిటరీ ఖర్చు కోసం ఏ దేశం ఎంత వెచ్చిస్తోంది? (US $ బిలియన్‌లలో)**
ఎ) USA : 701.1 బి) UK : 61.5
సి) కెనడా : 21.6
డి) పైవన్నీ (NATO మొత్తం మిలిటరీ వ్యయం US$ 1.013 ట్రిల్లియన్లు)

**31) IDBI బ్యాంకులో ఎంత శాతం మూలధనం వాటా కొనటానికి LIC ప్రయత్నాలు చేస్తోంది?**
ఎ) 51 శాతం
బి) 40 శాతం (రూ.10,000 కోట్లు)
సి) 10 శాతం డి) 5 శాతం

**32) 500 సంవత్సరాల క్రితం మరణించిన సంత్ కబీర్‌దాస్ సమాధి ఎక్కడుంది?**
ఎ) కాబుల్
బి) మఘార్, సంత్ కబీర్‌దాస్ జిల్లా, ఉత్తరప్రదేశ్
సి) లాహోర్ డి) ఔరంగాబాద్

**33) నీలగిరి తాహ్ర్ (వన్యప్రాణి గొర్రె) పశ్చిమ కనుమల్లో ఎక్కడెక్కడ నివసిస్తోంది?**
ఎ) చిన్నార్ బి) ఎరావికులం
సి) పరాంబికులం డి) పై అన్ని చోట్ల

**34) మధ్యధరా సముద్రం గురించి ఏది కరెక్ట్?**
ఎ) తీరం పొడవు : సుమారు 46,000 కి.మీ.
బి) తీరంగుండా పోతున్న దేశాలు : సుమారు 21
సి) ఇది అట్లాంటిక్ మహాసముద్రంతో, జిబ్రాల్టర్ సంధిగుండా అనుసంధానమై ఉంది.
డి) పైవన్నీ

**35) పశ్చిమ కనుమలు ఏ రాష్ట్రాలగుండా వ్యాపించి ఉన్నాయి?**
ఎ) తమిళనాడు బి) కేరళ, కర్ణాటక
సి) మహారాష్ట్ర, గోవా డి) పైవన్నీ

**36) పశ్చిమ కనుమలలో 12 ఏళ్లకు ఒకసారి పూలు పూసే నీలకురింజ, 2018 సంవత్సరంలో ఏ నెలలలో పుష్పిస్తుంది?**
ఎ) ఆగష్టు నుండి అక్టోబర్
బి) ఏప్రిల్ సి) మే డి) జూన్

**37) '3 Ps : పీపుల్, ప్రాస్పెరిటీ, పీస్' ఎవరి స్లోగన్?**
ఎ) మూన్ జే – ఇన్ (దక్షిణ కొరియా అధ్యక్షుడు)
బి) షీ జిన్ పింగ్ సి) డోనాల్డ్ ట్రంప్
డి) వ్లాదిమిర్ పుతిన్

**38) 'బాబర్ నామా' పుస్తకం ప్రకారం మొఘల్ సామ్రాజ్యాన్ని స్థాపించిన బాబర్ జన్మ స్థలం ఏది?**
ఎ) ఆండీజాన్, ఫర్ఘాన (ఈస్టర్న్ ఉజ్బెకిస్తాన్)
బి) కాబుల్ సి) మాస్కో డి) పెషావర్

**39) ఫిబ్రవరి 14, 1483 న జన్మించిన బాబర్ అసలు పేరు ఏది?**
ఎ) హుమాయున్ బి) జహీరుద్దీన్ మొహమ్మద్
సి) సలీం డి) జహంగీర్

**40) జబల్ పూర్‌కి 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న భేడాఘాట్ దగ్గరున్న 'థౌండర్ ఫాల్' (థౌండర్ జలపాతం) ఏ నదికి చెందినది?**
ఎ) గోదావరి బి) నర్మదా నది
సి) బ్రహ్మపుత్ర డి) సింధు నది

**41) 2021లో భారతదేశం జనాభా లెక్కలను ఏ రూపంలో భద్ర పరచనున్నారు?**
ఎ) ఎలెక్ట్రానిక్ పద్ధతిలో బి) పేపర్ మీద
సి) చెక్క మీద డి) రాళ్ల మీద

**42) కావేరి నదికి ఉన్న రిజర్వాయర్లు ఏవి ?**
ఎ) హేమావతి, హరాంగి, కృష్ణరాజసాగర్
బి) కాబిని, మెట్టూర్, భవాని సాగర్
సి) అమవరావతి, బాణాసుర సాగర్
డి) పైవన్నీ

**43) సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా (ఫిబ్రవరి 2018) తీర్పు ప్రకారం కావేరి నదీ జలాలు ఏ రాష్ట్రానికి ఎంత? (tmcft లలో)**
ఎ) కర్ణాటక : 284.75
బి) తమిళనాడు : 404.25
సి) కేరళ :30 & పుదుచ్చేరి : 7 డి) పైవన్నీ

**44) కొలకత్తాలో 'ఆసియాటిక్ సొసైటీ'ని ఎవరు స్థాపించారు?**
ఎ) స్వామి దయానంద్ బి) సర్ విలియం జోన్స్
సి) స్వామి వివేకానంద డి) మదర్ థెరెస్సా

**45) ICICI బ్యాంకు నూతన COO & హోల్ టైం డైరెక్టర్ ఎవరు?**
ఎ) సందీప్ బక్షి బి) రజనీష్ కుమార్
సి) అరుంధతి భట్టాచార్య
డి) ఉష అనంత సుబ్రమణ్యన్

**46) జూలై 10, 2018 నాటికి, రాజ్యసభలో ఏ పార్టీకి ఎన్ని సీట్లు ఉన్నాయి?**
ఎ) BJP : 104
బి) Cong (I) & ఇతరులు : 115
సి) నామినేటెడ్ : 5 ; అన్ డిసైడెడ్ : 17 ; ఖాళీలు : 4 డి) పైవన్నీ

**47) చెరకు పండించే రైతులకు, చక్కర కర్మాగారాలు రూ. 22,000 కోట్లకు పైగా బకాయిలను చెల్లించాలి. ఈ చెల్లింపులు సులభతరం చేయ టానికి, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలేవి?**
ఎ) ప్రొడక్షన్ సబ్సిడీ ; బఫర్ స్టాక్, మినిమమ్ రిటైల్ ప్రైస్ (MRP)
బి) దిగుమతి సుంకాలు పెంచటం
సి) చెరుకు గెడల రసం నుండి ఎథనాల్ ఉత్పత్తి పెంచటం డి) పైవన్నీ

**48) గవర్నర్ పాలనలోకి వెళ్ళిన J & K అసెంబ్లీలో ఏ పార్టీకి ఎన్ని సీట్లు ఉన్నాయి?**
ఎ) PDP : 28 ; BJP : 25
బి) నేషనల్ కాన్ఫరెన్స్ : 15
సి) INC : 12 ; ఇతరులు : 7 డి) పైవన్నీ

**49) ఇటీవల కేంద్ర ప్రభుత్వం 14 వ్యవసాయ పంటలకు కనీస మద్దతు ధర (MSP) పెంచింది. ఈ కింది వాటిల్లో ఏది కరెక్ట్? (రేట్ : రూ./ఒక క్వింటాల్‌కి)**
ఎ) వరి : రూ. 1,750 (కామన్ వెరైటీ )
బి) వేరుసెనగ : రూ. 4,890
సి) మొక్క జొన్న : రూ. 1,700
డి) పైవన్నీ

**50) వ్యవసాయ పంటల MSP గురించి చర్చల్లో ఉన్న అంశాలు ఏవి ?**
ఎ) A2 + FL ( A2 : విత్తనాలకు , ఇర్రిగేషన్ కు పెట్టిన అసలు ఖర్చు) (FL:కుటుంబ సభ్యుల లేబర్ / శ్రమకి చెల్లించని పైకము)
బి) C2 = A2 + FL + అద్దె (లేక) స్వంత భూమి మీద అద్దె (లేక) ఫిక్స్‌డ్ కాపిటల్ మీద వడ్డీ
సి) ఈ సంవత్సరం ప్రభుత్వం A2 +FL+50 ప్రాతిపదికన MSP నిర్ధారించినది
డి) పైవన్నీ

**51) భారత రాజ్యాంగం ఆర్టికల్ 239 AA (4) లో ఏమి రాసి ఉంది?**
ఎ) ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌కి సహాయం మరియు సలహాలు అందించటానికి కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్ ఉంటారు.
బి) ఢిల్లీని రాష్ట్రంగా ప్రకటించుకోవచ్చును.
సి) లెఫ్టినెంట్ గవర్నర్ తన జీతం పెంచుకోవచ్చును.
డి) ఇవేవి కావు

**52) హయ్యర్ ఎడ్యుకేషన్ ఫండింగ్ ఏజెన్సీ (HEFA) గురించి వివరాలేవీ ?**
ఎ) దీన్ని 2017లో NBFC గా ప్రారంభించారు.
బి) 2022 నాటికి విద్యా సంస్థల అకాడమిక్ & రీసెర్చ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్‌కి కావాల్సిన రూ. ఒక లక్ష కోట్ల నిధులను సేకరిస్తుంది.
సి) ఇది సేకరించిన సొమ్ము ప్రభుత్వం నడిపించే కేంద్రీయ విద్యాలయాలకూ అందుబాటులో ఉంటుంది. డి) పైవన్నీ

**53) ఈ కింది వాటిల్లో ఎక్కడ మడ (MANGROVE) అడవులు ఉన్నాయి ?**
ఎ) సుందర్ బన్స్ : పశ్చిమ బెంగాల్
బి) భీతర కణిక : ఒడిశా
సి) కోరింగా : తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ డి) పైవన్నీ

**54) నిఫా వైరస్ గురించి ఏది కరెక్ట్?**
ఎ) ఇది పండ్లు తినే గబ్బిలాల ద్వారా వ్యాప్తి చెందుతుంది అనుకుంటున్నారు.
బి) పూణేలో ఉన్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ దీనిపై పరిశోధన చేస్తోంది.
సి) రివర్స్ ట్రాన్‌స్క్రిప్టేజ్ పాలిమేరేజ్ చైన్ రియాక్షన్ పద్ధతిలో వైరల్ జీనోంను పరీక్షించారు.
డి) పైవన్నీ (ఈ వైరస్ కేరళ, బెంగాల్, అస్సాం, బంగ్లాదేశ్‌లలో ఉంది)

**55) PAT ఏమిటి ?**
ఎ) పాడ్ అబోర్ట్ టెస్ట్.
బి) ఇస్రో PAT నిర్వహించింది.
సి) అత్యవసర పరిస్థితిలో క్రూ ఎస్కేప్ సిస్టంలో ఇది కీలకమైనది. డి) పైవన్నీ

**56) 1987లో బాలకృష్ణన్ రిపోర్ట్‌లో ఏమి రాసి ఉంది?**
ఎ) ఢిల్లీ ఒక రాష్ట్రము కాదు . ఇది నేషనల్ కాపిటల్. ఢిల్లీ దేశం మొత్తానికి చెందినది.
బి) ఢిల్లీకి లెఫ్టినెంట్ గవర్నర్ రాజ్యాంగపరమైన ముఖ్యుడు (హెడ్) కాదు.
సి) నేషనల్ ఇంట్రెస్ట్ దృష్ట్యా ఢిల్లీ మీద కంట్రోల్ కేంద్రప్రభుత్వానికి ఉండాలి.
డి) పైవన్నీ

**57) 'DNA ప్రొఫైల్' అంటే ఏమిటి ?**
ఎ) DNA శాంపిళ్ళు సేకరించి, విశ్లేషించటం; ఒక వ్యక్తి యొక్క DNAని ప్రాసెస్ చెయ్యటం, లక్షణాలు తెల్సుకోటానికి
బి) DNA నాశనం చెయ్యటం
సి) పిల్లల్ని సృష్టించటం డి) ఇవేవి కావు

**58) 'లుజ్నికి' స్టేడియం ఎక్కడుంది?**
ఎ) క్రోషియా బి) మాస్కో, రష్యా
సి) ఫ్రాన్స్ డి) యునైటెడ్ కింగ్‌డం

**59) ఇటీవల కాలంలో అంతర్జాతీయ మార్కెట్‌లో రూపాయి మారకం విలువ (US డాలర్ రేట్‌తో పోలిస్తే) పడిపోవటానికి గల కారణాలు ఏవి?**
ఎ) క్రూడ్ ఆయిల్ ధరలు పెరగటం.
బి) US డాలర్ ఇండెక్స్ బలపడటం
సి) కరెంటు ఎకౌంటు డెఫిసిట్ (CAD) పెరిగి పోవటం ; మరియు కాపిటల్ అవుట్ ఫ్లో ఎక్కువ కావటం. డి) పైవన్నీ

**60) 'దాయ్‌నాంగ్ నాన్' పర్వతం ఏ దేశంలో ఉంది?**
ఎ) ఉత్తర కొరియా బి) థాయిలాండ్
సి) దక్షిణ కొరియా డి) హాంగ్‌కాంగ్

**61) FIFA వరల్డ్ కప్ గెలిచినది ఎవరు?**
ఎ) ఫ్రాన్స్ బి) జపాన్
సి) అర్జంటినా డి) క్యూబా

**62) 'యాన్ అన్ సర్టెన్ గ్లోరి : ఇండియా అండ్ ఇట్స్ కాంట్రాడిక్షన్స్' అనే పుస్తకం ఎవరు రాశారు?**
ఎ) అమర్త్యసేన్ & జీన్ డ్రెజ్
బి) ఏమ్మాన్యుఎల్ మాక్రాన్
సి) మీనా అరోరా నాయక్
డి) జియా పింగ్వా

**63) ఈ కింది వాటిల్లో ఏది కరెక్ట్ ?**
ఎ) NISPG : నేషనల్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ పాలసీ అండ్ గైడ్ లైన్స్
బి) NTRO : నేషనల్ టెక్నికల్ రీసెర్చ్ ఆర్గనైజేషన్
సి) NCSC : నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రెటేరియట్
డి) పైవన్నీ

**64) చేపలను నిల్వ ఉంచటానికి వాడే హానికర రసాయనం 'ఫార్మలిన్' వల్ల కలిగే హాని ఏది ?**
ఎ) కళ్ళలో మంట, గొంతులో ఇన్ఫెక్షన్
బి) చర్మం దురదలు ; కడుపులో మంట
సి) దీర్ఘకాలంలో మూత్ర పిండాలు, లివర్ చెడిపోవచ్చును డి) పైవన్నీ

**65) మయన్మార్ (బర్మా) - మణిపూర్ సరిహద్దు సంబంధించి గతంలో చేసుకున్న ఒప్పందాలు ఏవి?**
ఎ) యాం డాబూ ఒప్పందం : క్రీ.శ.1826
బి) జాన్ స్టోన్ లైన్ : క్రీ.శ. 1834
సి) మాక్స్ వెల్ (లేక ) పెంబార్టేన్ – జాన్ స్టోన్ – మాక్స్ వెల్ లైన్ (దీన్నే 38 పిల్లర్స్ అంటారు) : క్రీ.శ.1896 (రంగూన్ అగ్రిమెంట్ : మార్చి 10, 1967) డి) పైవన్నీ

**66) FIFA వరల్డ్ కప్ 2018 ఫైనల్‌కి చేరిన క్రోషియా వివరాలేవీ?**
ఎ) క్రోషియాతో సహా 32 టీంలు ఆడటానికి క్వాలిఫై అయ్యాయి.
బి) క్రోషియా తొలిసారిగా ఫైనల్స్‌కి చేరింది
సి) క్రోషియా జనాభా 4.1 మిలియన్లు
డి) పైవన్నీ

**67) S-400 ట్రియంఫ్ వివరాలేవీ?**
ఎ) ఇది మోస్ట్ అడ్వాన్స్ ఎయిర్ డిఫెన్సు సిస్టం
బి) విమానాల నుండి, క్షిపణుల నుండి, మానవ రహిత విమానాల నుండి వచ్చే దాడులను ఒకేసారి ఎదుర్కొంటుంది.
సి) S-400కు ఉన్న రాడార్లు, 1000 కిమీ దూరం నుండి శత్రు దాడుల్ని ఆటోమాటిక్‌గా ఇట్టే పట్టేస్తుంది డి) పైవన్నీ

**68) భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 80 (1) (a) ప్రకారం, ఆర్టికల్ 80 (3) ప్రకారం భారత రాష్ట్రపతి, ఇటీవల రాజ్యసభకి ఎవర్ని నామినేట్ చేశారు?**
ఎ) రఘునాథ్ మొహాపాత్ర
బి) సోనాల్ మాన్ సింగ్ ; రాకేష్ సిన్హా
సి) రామ్ షకల్ డి) పై అందరూ

**69) మే, 2018లో భారతదేశ మర్చండైజ్ ట్రేడ్ డెఫిసిట్ (వాణిజ్య లోటు) ఎంత? (బిలియన్ US డాలర్లలో)**
ఎ) 13.72 బి) 14.62 సి) 10 డి) 5

**70) DNA ప్రొఫైల్స్‌ను ఎన్ని రకాలుగా వర్గీకరిస్తారు?**
ఎ) క్రైమ్ సీన్ ఇండెక్స్ బి) సస్పెక్ట్స్ ఇండెక్స్
సి) ఆఫెండర్స్ ఇండెక్స్ డి) పైవన్నీ

**71) మెక్సికో అధ్యక్షుడి ఎన్నికల్లో ఎవరు గెల్చారు?**
ఎ) రికార్డో అనయా
బి) ఆండ్రేజ్ మాన్యువల్ లోపెజ్ ఓబ్రడార్
సి) జోస్ అంటోనియో మీడ్ డి) వీరెవరు కారు

**72) సునీల్ మెహతా కమిటి దేన్నీ సిఫార్సు చేసింది?**
ఎ) బ్యాంకులను విలీనం చెయ్యటం
బి) పెద్ద, స్ట్రెస్డ్ లోన్స్ కోసం, అస్సేట్ మేనేజ్ మెంట్ కంపెనీ (AMC) /ARC ని ఏర్పాటు చేయటం
సి) బ్యాంకులను ప్రైవేటు రంగంలోకి తీసుకు రావటం
డి) బ్యాంకుల మధ్య పోటీతత్వం పెంచటం.

## జవాబులు (ఆగష్టు - 2018)

| | | | |
|---|---|---|---|
| 1–డి | 19–బి | 37–ఎ | 55–డి |
| 2–డి | 20–డి | 38–ఎ | 56–డి |
| 3–బి | 21–డి | 39–బి | 57–ఎ |
| 4–డి | 22–డి | 40–బి | 58–బి |
| 5–ఎ | 23–బి | 41–ఎ | 59–డి |
| 6–బి | 24–బి | 42–డి | 60–బి |
| 7–ఎ | 25–బి | 43–డి | 61–ఎ |
| 8–డి | 26–డి | 44–బి | 62–ఎ |
| 9–బి | 27–డి | 45–ఎ | 63–డి |
| 10–ఎ | 28–డి | 46–డి | 64–డి |
| 11–బి | 29–బి | 47–డి | 65–డి |
| 12–ఎ | 30–డి | 48–డి | 66–డి |
| 13–బి | 31–బి | 49–డి | 67–డి |
| 14–డి | 32–బి | 50–డి | 68–డి |
| 15–బి | 33–డి | 51–ఎ | 69–బి |
| 16–డి | 34–డి | 52–డి | 70–డి |
| 17–డి | 35–డి | 53–డి | 71–బి |
| 18–బి | 36–ఎ | 54–డి | 72–బి |

### లంచం ఇవ్వజూపినా నేరమే!:



లంచగొండితనమనే మహమ్మారిని తరిమి కొట్టడానికి ప్రభుత్వం మరో చర్యకు పూనుకున్నది. లంచం తీసుకోవడమే కాదు, ఇవ్వజూపినా నేరంగా పరిగణించాలని ప్రతిపాదిస్తూ the Prevention of Corruption (Amendment) Bill ను రాజ్యసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ నేరానికి పాల్పడిన వ్యక్తులకు ఏడు సంవత్సరాల కారాగార శిక్షతో పాటు, జరిమానా కూడ విధించవచ్చు. ఈ బిల్లు ముఖ్యంగా పెద్ద పారిశ్రామిక వేత్తలు, రాజకీయ నాయకుల తప్పుడు ఫిర్యాదులను నివారించడానికి ఉద్దేశించినట్లు కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ మంత్రి జితేంద్ర సింగ్ అన్నారు. Transparency International వారు 11 రాష్ట్రాలలో జరిపిన ఒక సర్వే ప్రకారం 45 శాతం మంది భారతీయులు తమ పనులు కావడానికి గత సంవత్సరం కనీసం ఒక్కసారైనా లంచం ఇచ్చారని తేల్చారు.

### వన ధన పథకం:





కేంద్ర అటవీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ గిరిజన సహకార మార్కెటింగ్ అభివృద్ధి సంస్థ, ట్రై ఫెడ్ (Tribal Cooperative Marketing Development Federation of India Limited , TRIFED) ద్వారా ఈ వన ధన పథకాన్ని ఏప్రిల్ 14, 2018న ప్రారంభించింది. గిరిజన ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలను కల్పించడం, మార్కెట్‌ను విస్తరించడం ద్వారా గిరిజనుల ఆదాయాన్ని పెంచే లక్ష్యంతో ఈ పథకం ప్రారంభమైంది. ఈ పథకాన్ని కేంద్ర స్థాయిలో గిరిజన మంత్రిత్వశాఖ, రాష్ట్ర స్థాయిలలో ట్రై ఫెడ్ పర్యవేక్షిస్తాయి.

### నూతన వైద్య విధానం మైక్రోబయోం:



మన శరీరంలో కేవలం 43 శాతం మాత్రమే జీవ కణాలు. మిగిలినదంతా అత్యంత సూక్ష్మజీవుల ఆవాసం. దీనిని మైక్రోబయోం అంటారు. ఈ సమూహాలే మన శరీరానికి కలిగే శక్తి గానీ, వ్యాధులు గానీ అంటే మనకు ఆశ్చర్యం కలగవచ్చు. కాన్సర్ నుండి, మానసిక అనారోగ్యాల వరకూ అన్నీ వీటివల్లే! ఈ మైక్రోబయోం వంశపారంపర్యంగా రాదనీ, ఎవరికి వారికి జీవన విధానాల ద్వారా రూపొందుతుందని ఇజ్రాయిల్‌కు చెందిన Weizmann Institute of Sciences పరిశోధకుల అభిప్రాయం. 43 శాతం ఉండే జీన్స్‌ను మనం మార్చలేక పోవచ్చుకానీ, ఆరోగ్యకరమైన జీవనంతో మైక్రోబయోంను మరింత పటిష్టపరచు కోవచ్చని వారి అభిప్రాయం. ఈ మైక్రోబయోంలో ఎక్కువగా బాక్టీరియా, కొంతవరకు ఆర్కియా, ఫంగి లేదా వైరస్‌లు ఉంటాయి.



మన శరీరంలో ఉండే వివిధ రకాల సూక్ష్మజీవులు.

### సమగ్ర శిక్ష పథకం:




కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి ప్రకాష్ జవదేకర్ ప్రీ స్కూల్ నుండి, సీనియర్ సెకండరీ స్థాయి వరకు ఉన్న విద్య విధానానికి సంస్కరణలు చేస్తూ ఒక నూతన "సమగ్ర శిక్ష" విధానాన్ని ఇటీవల ప్రకటించారు. ఇప్పటివరకూ ఉన్న విధానానికి విప్లవాత్మక మార్పులు చేస్తూ, ఉపాధ్యాయులకు నూతన సాంకేతికతతో పనిచేసే శిక్షణనిస్తూ మధ్యలో ప్రాథమిక స్థాయి, సెకండరీ, సీనియర్ సెకండరీ అనే వ్యత్యాసాలు లేకుండా మొత్తం ఒకే ప్రవాహంలా సాగిపోయే విధంగా ఉంటుం దనీ, ప్రధానమంత్రి ఇటీవల ప్రకటించిన అందరికీ విద్య-నాణ్యమైన విద్య లక్ష్యానికి అనుగుణంగా ఉంటుందని ఆయన ప్రకటించారు. గత సంవత్సరం సర్వ శిక్షా అభియాన్, రాష్ట్రీయ మాధ్యమిక శిక్ష అభియాన్, ఉపాధ్యాయుల శిక్షణకు కలిపి రూ. 28 వేల కోట్ల రూపాయలు కేటాయిస్తే, ఈ నూతన విధానంలో 2018-19 సంవత్సరానికి రూ. 34 వేల కోట్లు, 2019-

20 సంవత్సరానికి రూ. 41 వేల కోట్లను కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. పది లక్షల పాఠశాలలకు ఐదు వేల నుండి, ఇరవై వేల రూపాయల వరకు గ్రంథాలయ గ్రాంటు, ప్రతి పాఠశాలకు క్రీడా పరికరాలకోసం రూ. 10,000 – రూ. 25,000 ల వరకు అదనపు గ్రాంటును ఇస్తామని తెలియచేశారు.

### 'ప్రగతి' ద్వారా ప్రధాన మంత్రి సంభాషణ :



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఐ.సి.టి. ఆధారితమైన మల్టీ- మోడల్ ప్లాట్ ఫార్మ్ ఫర్ ప్రో- యాక్టివ్ గవర్నెన్స్ అండ్ టైమ్లీ ఇంప్లిమెంటేషన్ (పిఆర్ఎజిఎటిఐ.. ప్రగతి) మాధ్యమం ద్వారా జరిగిన 26వ ముఖాముఖి సమావేశాన్ని సమీక్షించారు. ఇంతవరకు నిర్వహించిన 25 'ప్రగతి' సమావేశాలలోనూ మొత్తంమీద 10 లక్షల కోట్లకు పైగా వ్యయంతో కూడిన 227 ప్రాజెక్టులను, పలురంగాలలో ప్రజా ఫిర్యాదుల పరిష్కారం తీరును కూడా సమీక్షించారు. 26వ సమావేశంలో తపాలా కార్యాలయాలు, ఇంకా రైల్వేలకు సంబంధించిన ఫిర్యాదుల స్వీకారం మరియు పరిష్కారం దిశగా నమోదైన పురోగతిని ప్రధాన మంత్రి సమీక్షించారు. అమృత్ మిషన్ అమలులోని పురోగతిని, లక్షిత పిడిఎస్ కార్యకలాపాల తాలూకు ఎండ్–టు–ఎండ్ కంప్యూటరైజేషన్ కార్యక్రమాన్ని కూడా ఆయన సమీక్షించారు.

### కృషి కళ్యాణ్ అభియాన్

జూన్–జులై నెలలలో దేశవ్యాప్తంగా ఎంపికచేసిన 111 జిల్లాలలో ఒక్కొక్క జిల్లాలో 25 గ్రామాల చొప్పున గుర్తించి




కేంద్రం కృషి కళ్యాణ్ పథకాన్ని అమలు చేసింది. అయితే ఇలా ఎంపికైన గ్రామాలు కనీసం వెయ్యి మంది కన్నా ఎక్కువ జనాభాతో ఉండాలి. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నీతి ఆయోగ్ సహకారంతో ఈ జిల్లాలను ఎంపిక చేసింది. వ్యవసాయం, సహకార–రైతు సంక్షేమం, పాడి–పశుసంవర్ధక శాఖ, మత్స్య పరిశ్రమ వంటి రంగాలలో ప్రత్యేక కార్యక్రమాల అమలుకు ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. ఈ కార్యక్రమాల మొత్తం అజమాయిషీ, ఆయా జిల్లాలకు చెందిన కృషి విజ్ఞాన్ కేంద్రాలకు అప్పగించారు. వచ్చే ఐదు సంవత్సరాలలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలన్న ప్రధాని లక్ష్యానికి అనుగుణంగా, ఈ విధమైన పలు కార్యక్రమాలను చేపట్టారు.

### ప్రధానితో ముఖాముఖి.

వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో ప్రధాని వీడియో బ్రిడ్జి ద్వారా సంభాషించారు. అటల్ బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, వయ వందన యోజన అనే నాలుగు ప్రధాన పథకాల లబ్ధిదారులతో సంభాషించారు. దేశ ప్రధాని నేరుగా ఇలా లబ్ధిదారులతో గతంలో ఏడుసార్లు మాట్లాడారు. తన ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సాంఘిక సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రధాని – సాంఘిక సంక్షేమ పథకాలు ప్రజలకు పుష్టి చేకూరుస్తాయి అన్నారు. జీవితంలోని ఆటుపోట్లను ఎదుర్కోవడమే కాక, కుటుంబాలకు ఆర్థిక పరిపుష్టిని కలుగ చేస్తాయి అన్నారు.

2014 నుండి, 2017 వరకు నాలుగు సంవత్సరాలలో ప్రారంభించిన 28 కోట్ల జన ధన బ్యాంకు ఖాతాలు ప్రపంచంలోని మొత్తం బ్యాంకు ఖాతాలలో 55 శాతం. నేడు దేశంలో మహిళలు అధికంగా బ్యాంకు ఖాతాలను కలిగి ఉన్నారు. 2014 లో 53 శాతంగా ఉన్న బ్యాంకు ఖాతాల సంఖ్య నేడు 80 శాతానికి చేరింది. ఐదు కోట్లకు పైగా ప్రజలు నేడు రూ. 300/– ల అతి తక్కువ ప్రీమియం చెల్లించి, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం కింద లబ్ధిపొందారు.

ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం కింద 13 కోట్ల మంది ప్రమాద బీమా ప్రయోజనాన్ని పొందారు. ఈ పథక ప్రయోజనం పొందటానికి కేవలం సాలుకు 12 రూపాయలు చెల్లిస్తే, రెండు లక్షల బీమా ప్రయోజనం పొందవచ్చు. దాదాపు మూడు లక్షల మంది వృద్ధులు గత సంవత్సరం ప్రారంభించిన వయ వందన పథకం ప్రయోజనం పొందారు. ఈ పథకం కింద, వృద్ధులు పెట్టే పెట్టుబడులపై 10 సంవత్సరాలకు 08 శాతం నికర వడ్డీని పొందటమే కాక, ఆదాయపు పన్ను పరిమితిని 2.5 లక్షల రూపాయలనుండి, 03 లక్షల రూపాయలకు పెంచింది. వృద్ధుల సంక్షేమానికి అనేక చర్యలను చేపట్టింది. 20 కోట్లకు పై బడిన ప్రజలకు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన, అటల్ పెన్షన్ యోజన అనే మూడు పథకాల లబ్ధిని గత మూడు సంవత్సరాలనుండి అందిస్తున్నారు.

### లబ్ధి దారుల స్పందన:

వివిధ పథకాల లబ్ధిదారులు ఈ పథకాలు తమకు ఏవిధంగా ఉపయోగపడ్డాయో వివరించారు. ఆయా పథకాలను ప్రారంభించిన ప్రధానమంత్రికి ధన్యవాదాలు తెలియచేస్తూ, వీటిలో అనేకం జీవితాలనే మార్చివేయగలవని అన్నారు. ■

# వృద్ధాప్య సమస్యలు ... వాస్తవ పరిశీలన

- శ్రీమతి షేలు శ్రీనివాసన్



**ఉద్యోగ విరమణ అనంతర జీవితం రాజకీయ చర్చల్లో తరాల అంతరాలను తొలగించివేస్తుంది. వయసు దాటిన తర్వాత కూడా క్రియాశీలంగా ఉండడం వల్ల, సమాజానికి వారు భారంగా మారుతున్నారన్న భావన తొలిగి పోతుంది. సామాజిక ఉనికి, సామాజిక భాగస్వామ్యం లభిస్తాయి. ఒంటరి తనం దూరం అవుతుంది. దాని స్థానంలో నలుగురిలో ఒకరిగా, నలుగురి కంటే మరో మెట్టు పైన జీవించే అవకాశం లభిస్తుంది.**

'ప్రొడక్టివ్ ఏజింగ్' ... ఉత్పాదక వయసు దాటిన తర్వాత, అంటే ఉద్యోగ విరమణ అనంతరం ఏమిటి? వృద్ధాప్యం, వార్ధక్యం, వయో భారం ఇవ్వన్నీ వేరు వేరు పదాలు కాదు. ఒకే పదానికి పర్యాయ పదాలు. వేర్వేరు పద ప్రయోగాలు. అయితే శాస్త్రీయంగా చూసినప్పుడు ప్ర్రొడక్టివ్ ఏజింగ్ అంటే ఉత్పాదక సామర్థ్య వయసు. శారీరక, మానసిక సామర్థ్య స్థాయిల నడుమ సాగే పరస్పర క్రియాశీల సంభాషణ (ఇంటరాక్షన్)ను బట్టి వార్ధక్య స్థాయిని సమస్యను గుర్తించడం జరుగుతుంది. వయసు మీద పడే కొద్దీ మానసిక స్థితి గతులలో తేడాలు వస్తాయి. అయితే, ఈ మార్పులను వెనక్కి మళ్ళించి మామూలు స్థితికి తీసుకు రావడం ఒకప్పుడు అసాధ్యం. ఇప్పుడు కాదు. వయసుపై జన్యు ప్రభావానికి సంబందించి చేసిన పరిశోధనల ద్వారా వార్ధక్య సమస్యకు సినేగేనిక్స్ ('Cenegenics') పరిష్కారంగా కనిపిస్తుంది. సినేగేనిక్స్ అంటే జన్యుపరమైన లోపాలను సరిదిద్దే ఆధునిక చికిత్స. నిజానికి లాస్ వేగాస్ లాంటి నగరాల్లో ఇలాంటి చికిత్సా కేంద్రాలు ఇప్పటికే ఉన్నాయి. వయసు, వృద్ధాప్య సంబంధిత అంశాలను అధ్యనం చేసే జెనిటాలజీ, నాడీసంబంధ మనస్తత్వ శాస్త్రం న్యూరోసైకాలజీ, రంగంలో జరుగుతున్న పరిశోధనలను గనుక గమనిస్తే మానసిక క్రియాశీల చర్యల ద్వారా నాడీ కణాలు (న్యూరాన్లు) పునరుత్పత్తిచెంది, ఇతర నాడీ కణాలతో సంబంధాలను ఏర్పర్చుకుంటాయి. ఇదంతా సైన్సుకు సంబంధించిన విషయం. ఆ విషయాన్ని అలా పక్కన పెట్టి సాధారణ పరిభాషలోకి వస్తే, సమస్యలను పరిష్కరించే సామర్థ్యం ఉండి కూడా పరిష్కారాల జోలికి వెళ్ళని వ్యక్తి, చివరకు ఆలోచనా సామర్థ్యాన్నే కోల్పోతాడు. కాబట్టి మనం దీన్నొక గుణ పాఠంగా తీసుకోవాలి అందుకే వార్ధక్యంలో అడుగు పెట్టే వయసులో ఎప్పుడూ చురుగ్గా ఉండండి. మీరు చురుగ్గా ఉంటే వార్ధక్యం మీవైపు కన్నెత్తి చూడదు. వృధ్యాప్యం మీజోలికి రాదు. ఏది కావాలో అది ఎంచుకోవడం మీ చేతుల్లోనే ఉంది, అంటారు. .

వార్ధక్యానికి సంబంధించి అనేక పరిశోధనలు జరిగాయి. శాస్త్ర వేత్తలు అనేక థియరీలను ప్రతిపాదించారు. అందులో, వేర్ అండ్ టీర్ థియరీ, న్యూరోఎండోక్రినె థియరీ, ఎవల్యూషన్ వెర్సెస్ హిస్టరీ థియరీ, ది జెనెటిక్ కంట్రోల్ థియరీ, ది ఫ్రీ రాడికల్ థియరీ, వేస్ట్ ఎక్యూమ్యేషన్ థియరీ, కలోరిక్ రిస్ట్రిక్షన్ థియరీ, ప్రొడక్టివ్ ఏజింగ్ థియరీ వంటివి అనేకం ఉన్నాయి. ఈ థియరీలు మనం సుదీర్ఘ కాలం

డిగ్నిటీ ఫౌండేషన్, డిగ్నిటీ రిటైర్మెంట్ టౌన్‌షిప్ వ్యవస్థాపక అధ్యక్షులు.
E-mail : sheilu.sreenivasan@dignityfoundation.com

ఇప్పటికంటే మెరుగ్గా జీవించేందుకు ఉపకరిస్తాయి. నిజానికి, ఇందుకు సంబంధించిన విషయ పరిజ్ఞానం ఏదైతే ఉందో, అది మన రోజు వారీ జీవితంలో కాసింత ఉత్సాహాన్ని నింపుతుంది. వృద్ధులు "ఉత్పాదక" క్షేత్రంలోకి కార్యోన్ముఖులు అయ్యేందుకు దోహదం చేస్తుంది. వయసు, వృద్ధాప్యంపై పరిశోధనలు చేసే సమయంలో నాకు నేను ఎంతో ఉద్రేకానికి, ఉత్సాహానికి గురయ్యాను.

వయసుతో పాటు వచ్చే శారీరక మానసిక మార్పులకు సంబంధించి ఎంతో కాలంగా ఎన్నో పరిశోధనలు జరిగాయి. అయితే, ఇంతవరకు జరిగిన పరిశోధనలు ఒకెత్తు అయితే గడచిన దశాబ్ద కాలంలో జరిగిన మార్పులు ఒకెత్తు. ఈ దశాబ్ద కాలంలో జరిగిన మార్పులు జన్యు పరిశోధనలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టాయి. ఇంతవరకు జంతువులపై జరిగిన పరిశోధనలలో జన్యు మార్పిడి ద్వారా వయసు గడియారాన్ని వెనక్కి తిప్ప వచ్చును అన్న విషయం అనుభవంలోకి వచ్చింది. జంతులపై జరిపిన పరిశోధనలలో ఒకే ఒక జన్యు కణాన్ని పునరుత్పత్తి చేయడం ద్వారా వయసు మీద పడి వార్ధక్యంలోకి అడుగు పెడుతున్న జంతువులు వెనక్కి తిరిగి యవ్వనంలోకి అడుగు పెట్టడం కనిపించింది.



ఇదే ప్రక్రియలో జన్యు మార్పిడి చేస్తే, మనుషుల్లోనూ అరవైలో ఇరవై వయసు, కాకపోయినా, 90 ఏళ్ల వృద్ధుడు అందులో సగం అంటే 45 ఏళ్ల నడిమి వయసు మానసిక అనుభూతిని పొందుతారు. మనసులో భావనలే కాదు,శరీరంలో మార్పులు కనిపించే అవకాశం లేక పోలేదు. ఈ పరిశోధనల ఫలితంగా వార్ధక్యం ఇతర రోగాల వంటి మరో రోగమే అని తేలింది. ఈ రోగాన్ని నయం చేయడం లేదా వాయిదా వేయడం అసంభవం ఏమీ కాదన్న అభిప్రాయం బలపడుతోంది. ఏ నేపధ్యంలోనే వయసు, వార్ధక్యం లోతు పాతులు, లోగుట్లు తెల్సుకునేందుకు అనేక మంది అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. ఫలితంగా ఇంతకాలం వయసు రహస్యాలను కప్పి ఉంచిన పొరలు తొలగి పోతున్నాయి.

ఈ ప్రగతి అంతా కూడా పాశ్చాత్య దేశాలలో జరుగతున్నపరిశోధనల ఫలితం. అయితే, మన దేశంలో ఆ పరిస్థితి లేదు. ఇప్పటికీ మన దేశంలో 60 ఏళ్లు పైబడిన వృద్ధుల్లో 90 శాతం మంది తిండి, బట్ట, గూడు, వైద్య సేవలు, బీమా, ఆదాయ, ఆహార భద్రత వంటి సమస్యలతోనే సతమతమవుతున్నారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వ జోక్యం చేసుకుని, సమస్య పరిష్కారానికి అవసరం అయిన చర్యలు తీసుకోవల్సిన అవసరం ఉంది. అయితే అదే సమయంలో ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలు సమస్య పరిష్కారానికి తమవంతు పాత్రను పోషించవలసిన అవసరం చాలా ఉంది. సందేహం లేదు. ఈ వ్యాసంలో నేను ఇవే విషయాలను విపులంగా చర్చించే ప్రయత్నం చేస్తున్నాను.

వృద్ధుల విషయంలో వ్యతిరేక అభూత భావనలు, భయాలు, దయనీయ వివక్ష ఉన్న సమాజంలో పరిస్థితిని చక్క దిద్దేందుకు మనం ఏమి చేయాలి? ఏమి చేయగలం అని ప్రశ్నించుకుంటే, అంత తేలిగ్గా సమాధానం చిక్కదు. ఇది చాలా సంక్లిష్ట సమస్య. నిజానికి అదే, ఇప్పుడు మన ముందున్న ప్రధాన సమస్య. ఉదాహరణకు, ప్రస్తుతం 81 ఏళ్ల వయసుగల ముంబై వాసి, ఈ ఏ అబ్రహంకు సంస్కృతం నేర్చుకోవాలన్న కోరిక కలిగింది. కాలేజీలో చేరి సంస్కృతం చదువుకోవాలని అనుకున్నారు. అయితే, వయసు కారణంగా నగరంలో ఉన్న కాలేజీలో ఆయనకు ప్రవేశం లభిచలేదు. ఆయన మరో మార్గం లేక, బొంబాయి విశ్వ విద్యాలయంలో వయోపరిమితి లేని పిహెచ్.డిలో చేరారు. అలా 75 సంవత్సరాల వయసులో సంస్కృతంలో డిగ్రీ సాధించారు. ఇలా వృధ్యాప్యం కారణంగా అవకాశాలు దూరం అయిన అనేక వాస్తవ సంఘటనలను 'డిగ్నిటీ డైలాగ్' అనే మాస పత్రికలో చూడవచ్చును. ఈ పత్రిక వృద్ధుల పత్రిక. ఈ పత్రికలో రచనలు చాలావరకు వృద్ధులు పంచుకున్న వారి వారి స్వీయ అనుభవాలు. అందులోని విషాదం. అసంతృప్తి, నిరాశ, నిస్పృహ, అయినవాళ్ళు, నా అనుకున్న వాళ్ళు చేసిన మోసాలు నిండిన విషాద వ్యధలు. అందులోని సంతోష క్షణాల కథలు.

ఈ నేపధ్యంలో వృద్ధులకు వ్యవస్థీకృత సదుపాయాలు, అవకాశాలు కలిపించడం ఇప్పుడు మన దేశం ముందున్న ప్రధాన సవాలు. మన దేశం వయో వ్యత్యాసాలను గమనిస్తే యూరప్, జపాన్ దేశాలలో పరిస్థితే కనిపిస్తుంది. ఇందులో ఇకటి జుట్టు నెరిసిన దేశం అయితే రెండవది వార్ధక్యంతో వణుకుతున్న దేశం. నిజానికి టాటా ఇన్స్టిట్యూట్ అఫ్ సోషల్ సైన్సెస్ మాజీ డైరెక్టర్, ప్రముఖ సామాజిక శాస్త్రవేత్త పర్తోనాథ్ ముఖర్జీ, 1996 లో కంప్యూటర్ స్కిల్ కోర్స్ పూర్తి చేసిన సీనియర్ సిటిజన్స్ స్నాతకోత్సవంలో అన్నట్లుగా ఈ విషయంలో "ప్రభుత్వాల కంటే ప్రభుత్వేతరస్వచ్ఛంద సంస్థలు, ఎన్జీవోలే ఎక్కువ చొరవ చూపుతున్నాయి. వృద్ధులకు ఎక్కువ అవకాశాలు కలిపిస్తున్నాయి. మన జనాభా ధోరణులకు తగిన విధంగా వినూత్న ఆలోచనలతో వృద్ధులకు అవకాశాలు కలిపిస్తున్నాయి."

విద్యావంతులైన మధ్య తరగతి సీనియర్ సిటిజన్స్ అవసరాలకు అనుగుణంగా కొత్త విషయాలను తెలుసుకుని, ఉత్పాదక పనులను కొనసాగిస్తున్నారు. పాశ్చాత్య దేశాలలో వృద్ధులు రిటైర్మెంట్ తర్వాత విశ్రాంత జీవితాన్ని గడుపుతూ, తింటూ, తాగుతూ కులాసా జీవితాలను గడిపేందుకు ఇష్ట పడుతుంటే, మన దేశంలో అందుకు విరుద్ధంగా రిటైర్మెంట్ తర్వాత



సామాజిక సేవ రంగాల్లో కొత్త కొత్త అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఇష్టపడు తున్నారు. మన దేశంలో రిటైర్మెంట్ తర్వాత జీవితంలో సెకండ్ ఇన్నింగ్స్‌లో ఏదో ఒక లక్ష్యం కోసం పనిచేయడం కనిపిస్తుందే కానీ, ఏదో అలా కాలక్షేపం చేయడం ఉండదు.

ఇందుకో ఉదాహరణ ముంబై నగరంలో ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బిఎంసి) సహకారంతో పనిచేస్తున్న 'క్లీనింగ్ ముంబై విత్ డిగ్నిటీ 'సంస్థ కార్యకలాపాలు చేకోవచ్చును. ఈ స్వచ్ఛంద సంస్థలో 663 మంది సభ్యులున్నారు. వీరంతా ఉద్యోగ విరమణ చేసిన వృద్ధులే కావడం విశేషం. వీరంతా మార్నింగ్ వాకింగ్ చేస్తూ, అదే సమయంలో రోడ్లను శుభ్రంచేస్తున్న బిఎంసి సిబ్బందితో మాట్లాడతారు. సమస్యలు ఉంటే తెలుసుకుంటారు. అలాగే, వారాంతంలో మునిసిపల్ వార్డ్ అధికారులతో సమావేశమై సమస్యలు, పరిష్కార మార్గాలను చర్చిస్తారు. స్వాతంత్ర దినోత్సవం వేడుకలను 'ఫ్రీడమ్ ఫ్రమ్ గార్బేజీ ఆందోళన్'గా నిర్వహించారు. ఇలా అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని సీనియర్ సిటిజన్స్ సద్వినియోగం చేసుకున్నారు. కమ్యూనిటీ లీడర్స్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. చెత్తా చెదారం వీధుల్లో వేయకండి, పరిసరాల పరిశుభ్రతను పాటించండి అని ప్రజలకు కేవలం మాటల్లో చెప్పడం కాదు చేతల్లో చూపించి మంచి అవగాహన కలిపించారు. 'మోడల్ స్ట్రీట్స్' ను నమూనాగా చూపించి ఇరుగు పొరుగు వీధుల ప్రజలు అవే పద్ధతులను పాటించేలా చేయడంతో ప్రతి వీధి పరిశుభ్రంగా మారుతోంది. అంతే కాదు, చెత్తను వేరు చేసి, కంపోస్ట్ ఎరువు తయారు చేయడం సీనియర్ సిటిజన్స్ చేసి చూపిన అత్యద్భుత సేవా కార్యక్రమం. ఇంకా చెప్పాలంటే ఈ కార్యక్రమం పర్యావరణ కార్యకర్తలలో ఉత్సా హాన్నినిపింది. పర్యావరణ పరిరక్షణలో సామాజిక కోణాన్ని ఆవిష్కరించిన ఉద్యమంగా గుర్తింపు పొందింది. సీనియర్ సిటిజన్స్ చూపిన చొరవ. సహజంగా అందరికి ఆదర్శంగా నిలిచింది. సీనియర్ సిటిజన్స్'లో సహజంగా వయసుకు సంబంధించిన ఆందోళన ఉంటుంది. ఆ ఆందోళనలకు విరుగుడు సామాజిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం. అదొక అద్భుత ఔషధంగా పని చేస్తోందని అనేక మంది వృద్ధులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

సీనియర్ సిటిజన్స్ సేవా కార్యక్రమాలకు మరో మంచి ఉదాహరణ సీనియర్ సిటిజన్స్ 'హెల్ప్ లైన్'. ఇందులో సుమారు 200 మంది సభ్యులున్నారు. ముంబై నగరంలో ఒంటరిగా ఉంటున్న సీనియర్ సిటిజన్స్‌కు ఈ హెల్ప్ లైన్ ద్వారా సాహచర్య సేవలు అంది స్తున్నారు. అంటే అదేమీ కాదు, వారితో మాట్లాడుతూ వారికి చేదోడుగ నిలవడమే. "కొన్ని కొన్ని సందర్భాలలో తోడు లేని వృద్ధులు 40 నిమిషాలు అంతకంటే ఎక్కువ సేపు మాట్లాడుతారు" అని హెల్ప్ లైన్ కార్యకర్త నేర్గిష్ ఓలియా (75) చెప్పారు. కడుపున పుట్టిన పిల్లలు లేదా బంధువులతో ఆస్తి వివాదాలలో చిక్కుకున్న వారికి సుమారు 50 మంది సేవలు అందిస్తు న్నారు. ''ఇలా అవసరం ఉన్న వారికీ అందుబాటులో ఉండి సహకరించడంలో నేను నాలోని అశాంతిని, వత్తిడిని దూరం చేయ గలుగుతున్నాను'' అంటారు మైత్రాని అనే కురువృద్ధుడు. ఆయన వయసు 85 వసంతాలు.

ఉత్పాదక వయసు (ప్రొడక్టివ్ ఏజ్) నిర్వచనాన్ని కేవలం ఆదాయం ఆర్జించే పనికి మాత్రమే పరిమితం చేయరాదు. ఉద్యోగ విరమణ అనంతర జీవితాన్ని పని... పనిలో సామాజిక సేవ... అందులోనే విశ్రాంతి, మానసిక శారీరక ఆరోగ్యంగా నిర్వచించ వచ్చును. ఉద్పాదక వయసును విస్తరించి శరీర కష్టానికి ఆవల ఉన్న సామాజిక బాధ్యతలను, జీవితం ఫస్ట్ ఇన్నింగ్స్‌లో చేయాలనుకుని చేయలేని పనులను చేరిస్తే, ఫస్ట్ ఇన్నింగ్స్ కంటే సెకండ్ ఇన్నింగ్స్ మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. మరింత తృప్తిని మిగులిస్తుంది.

ఉద్యోగ విరమణ అనంతర జీవితం రాజకీయ చర్చల్లో తరాల అంతరాలను తొలగించివేస్తుంది. వయసు దాటిన తర్వాత కూడా క్రియాశీలంగా ఉండడం వల్ల, సమాజానికి వారు భారంగా మారుతున్నారన్న భావన తొలిగి పోతుంది. అలాగే, వృధ్యాప్యంలో చేసే పనుల వలన మంచి ఆరోగ్యం, ప్రేరణ, అవగాహన సామర్థ్యం లేదా అభిజ్ఞాత పనితీరు, జీవిత, ఆత్మ తృప్తి, ఆత్మ సాక్షాత్కారం వంటి అనేక మానసిక ప్రయోజనాలు చేకూరతాయి. ఇక మూడవ ముఖ్య ప్రయోజనం సామాజిక ఉనికి, సామాజిక భాగస్వామ్యం లభిస్తాయి. ఒంటరి తనం దూరం అవుతుంది. దాని స్థానంలో నలుగురిలో ఒకరిగా, నలుగురి కంటే మరో మెట్టు పైన జీవించే అవకాశం లభిస్తుంది.

వృధ్యాప్యంలో క్రియాశీల జీవితం ఆత్మ గౌరవాన్ని పెంచుతుంది. మానసికంగానూ ఉన్నత స్థితికి చేరుస్తుంది. మన దేశంలో వృద్ధులు పేరు, ప్రతిష్ఠ, డబ్బుసంపాదన, సంపద కోరుకోరు. పెద్దలు కోరుకునేదల్లా ఇంటా బయట గౌరవం ఒక్కటే. ఉపయో గకరమైన పని చేస్తున్నామన్న భావనే కాదు, వాస్తవంగా



చేసే పనిలోనూ వృద్ధులు ఆనందాన్ని పొంద గలరు. అంతే కాదు, చేస్తున్న పనిలో లభించే తృప్తితో తమ ఆత్మ గౌరవం పదింతలు పెరిగిందని మహదానందం పొందుతారు. మనవడో, మనువరాలో నానమ్మ తమ జీవితాలను అర్ధవంతంగా తీర్చిదిద్దుతోందని అనుకుంటే, అలా చూస్తే, నానమ్మ మహదానంద పడిపోతుంది. మరింత సంతోషంగా పిల్లల బాధ్యతను తీసుకుంటారు. పిల్లలు తమ తల్లి తండ్రులు, తాత, నానమ్మ, అమ్మమ్మల నుంచి ఎంతో నేర్చుకుంటారు. పెద్దల మాట తీరు, ప్రవర్తన పిల్లల మీద ప్రభావం చూపుతాయి. పెద్దలు ఎంత అర్ధవంతంగా జీవిస్తే పిల్లలు అదే బాటలో నడుస్తారు. డిగ్నిటీ ఫౌండేషన్ వ్యక్తి గత సంభాషణలు, ఇంటర్వ్యూలు, ఉత్తర ప్రత్యుత్తరాలు, వ్యాసాల ద్వారా సేకరించిన సమాచారాన్ని బట్టి గ్రహించిన వాస్తవం ఇదే. సీనియర్ సిటిజన్స్ తమ శేష జీవితాన్ని గౌరవంగా కొనసాగించాలని కోరుకుంటారు. అంతే గానీ మరొకరికి భారంగా బతకాలని కోరుకోరు.

మన పూర్వీకుల దృష్టిలో వృధ్ధాప్యం ఒక వరం. క్రియాశీల జీవితాన్ని వదిలేసి కృష్ణా రామ అనుకుంటూ శేష జీవితం గడపాలనేది మన పెద్ద భావన. అయితే, ఇప్పుడు, ఆ దృక్పథం వేగంగా మారిపోతోంది. పాత భావనల స్థానాన్ని లౌకిక వాదం, శాస్త్రీయ, ఆధునిక దృక్పథం ఆక్రమిస్తోంది. సరళీకృత విద్య విధానం వలన ప్రయోజనం పొందిన స్వాతంత్ర్యానంతర తొలి తరం వరకు అయితే ఇది పూర్తిగా వాస్తవం. ఆ తరం అలోచనలు ఆ విధంగానే సాగాయి.

సమాజ ఉత్పాదక సామర్థ్యంలో వృద్ధుల పాత్రను గుర్తించడం ఎంత ముఖ్యమో వృద్ధులు కొనుగోలు శక్తిని గుర్తించడం, వారి మార్కెట్ భాగస్వామ్యాన్ని గుర్తించడం కూడా అంతే ముఖ్యం. మార్కెట్‌లో వృద్ధులు భాగస్వామ్యం ముఖ్య భూమికను పోషిస్తుంది. వాల్ స్ట్రీట్ జర్నల్, "భారత దేశంలో వృద్ధుల ఆరోగ్య, వైద్య చికిత్సా మార్కెట్ భారతీయ వ్యాపారవేత్తలు గుర్తించని బంగారు గని" అని ప్రకటించింది. దీన్ని భారతీయ వ్యాపారవేత్తలు పూర్తిగా వినియోగించుకోలేదని కూడా జర్నల్ పేర్కొంది. సీనియర్ సిటిజన్స్‌కు తగిన విధంగా సరిపోయేలా బీమా, గృహ నిర్మాణం, ఆరోగ్యం, విశ్రాంతి, వినోదం, సాంస్కృతిక వికాసం ఇలా సేవలు రుపొందించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ సదుపాయాలు, సేవలు అందుబాటు లోకి వచ్చే వరకు పెద్దలు, వృద్ధుల అవసరాలను తీర్చే బాధ్యత ప్రభుత్వేతర సంస్థలు, ఎన్జీవోలు నిర్వర్తించవలసి ఉంటుంది. డిగ్నిటీ ఫౌండేషన్ 2011 లో ముంబై, చెన్నై, బెంగళూర్, పూణేలో రిటైర్మెంట్ ఎక్స్పో నిర్వహించింది. వృద్ధుల అవసరాలకు అనుగుణంగా మార్కెట్ సామర్థ్యం పెంచుకోవలసిన అవసరాన్ని నొక్కి చెప్పింది.

వృద్ధుల పట్ల ప్రభుత్వ బాధ్యతలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవడంతో పాటుగా వయో బేధాలను గుర్తించి వయో వర్గీకరణ చేపట్టవలసిన సమయం ఆసన్నమైంది. ఇది చాలా విస్తృత మైన సంక్లిష్ట సమస్య. బహుముఖ మైనది. సమస్య పరిష్కారానికి ప్రత్యేక విషయ పరిజ్ఞానం, అవగాహన అవసరం. ఈ నేపధ్యంలో సమాజంపై వృద్ధుల ప్రభావాన్ని సమగ్రంగా విశ్లేషించేందుకు ప్రభుత్వం మేధావుల కమిటీని ఏర్పాటు చేయాలని కోరుతున్నాము. జాతీయ వృద్ధుల విధానం 1999 ప్రగతిశీల దృక్పథం గల చక్కని డాక్యుమెంట్. అయితే మారుతున్న కాలంతో పాటుగా వృద్ధుల స్థితిగతులు, ఆలోచన ధోరణులు,అవసరాలలో చాలా చాలా మార్పులు చోటు చేసుకున్నాయి. ఉదాహరణకు, 80 ఏళ్ళు పైబడిన వారి సంఖ్య చాలా వేగంగా పెరుగుతోంది. సంవత్సరానికి ఇంచుమించుగా 700 శాతం వంతున 80 ఏళ్ళు పైబడిన వారి సంఖ్య పెరుగుతోంది. వృద్ధుల జనాభా వృద్ధి రేటు సాధారణ జనాభా వృద్ధి రేటు కంటే 350 శాతం ఎక్కువగా ఉంది. కాబట్టి వృద్ధుల అవసరాలను తీర్చేందుకు కొత్త పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేయవలసిన అవసరం అదే స్థాయిలో పెరుగుతోంది. నిజానికి అనేక స్వచ్ఛంద సంస్థలు తమ తమ వనరులను ప్రభుత్వ వనరులతో సమ్మిళితం చేసేందుకు సిద్ధంగా ఉన్నాయి. ప్రభుత్వం అనుమతి, సారధ్యం కోసం ఎదురు చూస్తున్నాయి.

రాష్ట్రాల స్థాయిలో కేరళ, తమిళనాడు, మధ్యప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్ సహా మరికొన్ని రాష్ట్రాలు వృద్ధుల కోసం ప్రత్యేకంగా అభిలషణీయ, అభినందనీయ పథకాలను చక్కగా అమలు చేస్తున్నాయి. వృద్ధులను ఆదుకుంటున్నాయి. ఈ అనుభవాల నుంచి నేర్చుకునేందుకు ఎంతో ఉంది. ఇందులో ప్రధానంగా వచ్చే దశాబ్ద కాలంలో విధాన నిర్ణయాలను తీసుకునే రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, అదే విధంగా ప్రభుత్వ విధానాలు, పథకాలను అమలు చేసే ప్రభుత్వ అధికారులు, సిబ్బందికి సమస్యల పట్ల అవగాహన కలిపించ వలసిన బాధ్యత మాత్రం ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలపై ఉంది. సీనియర్ సిటిజెన్ బృందాలు, కొన్ని ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ నిర్ణయాలలో, వృద్ధుల విధానాల రూపకల్పనలో క్రియాశీల పాత్రను పోషిస్తున్నాయి. అయితే ఇది సరిపోదు. ఇంకా సుస్థిర ప్రయత్నాలు జరగవలసిన అవసరం ఎంతైనా ఉంది. అనేక మంత్రిత్వ శాఖల మధ్య సమన్వయం సాధించేందుకు ఢిల్లీ స్థాయిలో మరింత కృషి అవసరం. ఇందులో భాగంగా, తొలి ప్రయత్నంగా వ్యవస్థీకృత ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలు, ఎన్జీవోలు, సీనియర్ సిటిజన్స్ సంస్థలు సంయుక్తంగా ప్రభుత్వానికి తమ గళం వినిపిస్తున్నాయి. సంబంధిత ప్రభుత్వ శాఖలతో చర్చలు జరుపుతున్నాయి. ఈ ప్రయత్నాలు ఫలించే రోజు ఎంతోదూరంలో లేదు. ■

# పంచాయతీరాజ్ వ్యవస్థలో అట్టడుగు వర్గాలకు సాధికారత

- డాక్టర్ టి. బ్రహ్మానందం
- డాక్టర్ కె.వి. శ్రీనివాస్



**సమాజంలోని అట్టడుగు వర్గాలను సాధికారం చేయడానికి 73వ రాజ్యాంగ సవరణ ఉద్దేశించబడింది. అయినప్పటికీ, ఈ చట్టం అమల్లోకి వచ్చిన తొలినాళ్లలో సమాజంలో అసమానతల కారణంగా, అనాదిగా వస్తున్న ఆచారాల కారణంగా, నిరుపేదరికం కారణంగా అనుకున్న మార్పు తీసుకొని రాలేకపోయింది. అయితే తరువాతి కాలంలో ఈ అట్టడుగు వర్గాలు నిర్ణయాధికారంలో చురుగ్గా పాల్గొంటున్నారు. వారి సమూహాలను, ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవడంలో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తున్నారు.**

సాంఘిక, మానసిక స్థాయిల్లో జరుగుతున్న వివిధ రకాలైన మార్పులను గుర్తించడానికి, వివిధ నేపథ్యాలలో వినియోగించే పోటీ తత్వంతో కూడుకున్న పదమే సాధికారత! సాధికారత అనే పదం విస్తృతార్థంలో ప్రజల అవకాశాలు, సామర్థ్యాలను విస్తృత పరిచి, వారి ఆకలి, కోరికలు, పేదరికం నుంచి స్వేచ్ఛ కల్పిస్తూ, వారి జీవితాలను ప్రభావితం చేసే అంశాలలో భాగస్వామ్యం కల్పించడం, వారికి నిర్ణయాధికారాన్ని ఇవ్వడం ఉంటాయి. మానవ హక్కులు, ఆర్థిక అభద్రత, మారుమూల సమూహాలు, వారి సామర్థ్య నిర్మాణాలు, సాధారణ హక్కులకు సంబంధించిన వివిధ నేపథ్యాలలో సాధికారత అనే భావన పని చేస్తుంది. సాధికారతలో రెండు ముఖ్యమైన అంశాలు పని చేస్తాయి. సామర్థ్యాల అభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి, ప్రజల శక్తి ఒక వైపు ఉంటే, వారి జీవితాలను ప్రభావితం చేసే అంశాలలో నిర్ణయాధికారాన్ని సాధించడం మరోవైపు ఉంటుంది. సైద్ధాంతికంగా చూస్తే, సాధికారతా ప్రక్రియ అన్నది అవగాహన పెంచుకోవడం, క్రియాశీలకంగా ఉండడం ద్వారా ప్రజలు వారి జీవితాలపై నియంత్రణ సాధించడంగానూ చెప్పుకోవచ్చును.

చారిత్రకంగా కొన్ని సాంఘిక, సాంస్కృతిక అనుభవాల నేపథ్యంతో నిర్ణయాలు వ్యవస్థలకు వెలుపల ఉన్న కొన్ని సామాజిక వ్యవస్థలకు సాధికారత విషయంలో నిర్ణయాలు తీసుకొనే సంస్థల్లో రాజకీయ సమీకృతం, ఉనికిలో ఉన్న అధికారిక సంబంధాల్లో మార్పు అవసరం అవుతాయి. ప్రజాస్వామిక రాజకీయ నిర్మాణంలో సాధికారత అన్నది, పరిపాలనా సంస్థల్లో ఒక సరైన ప్రభావంతమైన ప్రాతినిధ్యాన్ని కల్పిస్తూ, తత్ఫలితంగా ఆయా వర్గాలకు చెందిన ప్రజలు తమ ప్రాతినిధ్యంతో వారి సమస్యలను చెప్పుకొనే అవకాశం లభించడంతో, వారి జీవితాలను ప్రభావితం చేసే అంశాలపై జరిగే నిర్ణయాధికారంలో భాగ స్వామ్యం అవుతారు.

పరిపాలనా వ్యవస్థల్లో అట్టడుగు వర్గాల రాజకీయ ప్రాతినిధ్యం అన్నది వారి జీవితాలకు సంబంధించిన నియమాలను మార్చే శక్తిని పొందుతూ సమాజంలో మిగిలిన వర్గాలతో అధికారిక సంబంధాలను బేరసారం చేసే స్థాయికి చేరకుంటారు. రాజకీయ సాధికారత అన్నది రాజకీయ సమ్మిళితంగా ఉంటుంది. అట్టడుగు వర్గాలకు రాజకీయ నిర్ణయాలు తీసుకోవడంలో తగు ప్రాధాన్యత లభిస్తుంది.

అసోసియేట్ ప్రొఫెసర్, సెంటర్ ఫర్ మల్టీడిసిప్లినరీ డెవలప్‌మెంట్ రీసెర్చ్, ధర్వాడ్, కర్ణాటక. E-mail : tdosamma@gmail.com
పోస్ట్ డాక్టోరల్ ఫెలో, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు.

## అట్టడుగు వర్గాలు

భారతదేశంలో 1.3 బిలియన్ జనాభా ఉంది. ఏడాదికి సగటు ఆర్థికాభివృద్ధి 6 నుంచి 7 శాతంగా పరిగణించినప్పటికీ, జనాభాలో దాదాపు ఒకింట నాలుగో వంతు దారిద్ర్యంలో జీవిస్తున్నట్లుగానే భావించాలి. ప్రతి పది మంది భారతీయుల్లో ఏడుగురు గ్రామీణ ప్రాంతాల్లోనే జీవిస్తున్నారు. దేశంలోని పేదల బాగోగులు, సమానత్వం, సాంఘిక హక్కులు, వారి ఆర్థిక పరిస్థితి అనివార్యంగా పరస్పర ఆధారితంగా ఉంటుంది. ఇకపోతే దేశంలో అట్టడుగు వర్గాలను స్పష్టంగానూ, అంత తేలిగ్గానూ గుర్తించలేము. దేశంలో సాంఘిక అల్లిక అన్నది జాతుల వైవిధ్యంతో, సామాజిక అంతస్థులతో, కలయికలో విజాతీయంగా ఉంటుంది. నిరక్షరాస్యత, కంటికి కనిపించే పేదరికం, సంక్లిష్టమైన సాంఘిక–జాతుల వాతావరణంలో పేదలు తరతరాలుగా చారిత్రక అణచివేతలకు గురి అవుతూ వస్తున్నారు.

షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల సంక్షేమానికి రాజ్యాంగంలో కల్పించిన ఒక రక్షితమైన, ప్రాధాన్యపరమైన ఏర్పాట్లలో భాగంగా సమానత్వం, విద్య, ప్రభుత్వ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించడం కీలకమైనవి. సాంఘిక కార్యకాలాపాల నుంచి వారిని తొలగించడం, బహిరంగ ప్రదేశాలలో వారి రాకపోకలపై నిషేధాలు, అంటరానితనం లేదా వివక్షాపూరిత చర్యలను నిషేధించడం జరిగింది. తక్కువ హింసాపూరితమైన ఆర్థిక, సాంఘిక జీవన పరిస్థితుల్లో కూడా కనిపించని ఒత్తిళ్లు, నిబంధనల కారణంగా పంచాయతీ రాజ్ వ్యవస్థలో వారి ప్రాతినిధ్యం నామమాత్రంగానే ఉంది. దీంతో రాజకీయ భాగస్వామ్యంలో వారి వాటా అన్నది సంఘంలోని బలమైన వర్గాలతో ఆయా వ్యక్తుల ఆర్థిక, రాజకీయపరమైన సంబంధాల కారణంగా నిర్ణయించబడుతోంది.

## చారిత్రిక నేపథ్యం

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేసే బాధ్యత భారత ప్రభుత్వ భుజస్కంధాలపై పడింది. భారత దేశం గ్రామ పంచాయతీల దేశం కాబట్టి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం ద్వారానే గ్రామాలు సుసంపన్నమవుతాయి. గ్రామ స్వరాజ్యంలో మహాత్మా గాంధీ బలంగా విశ్వసించారు. ఆయన సిద్ధాంతం ప్రకారం, గ్రామాన్ని ఆ గ్రామంలో నివసించే గ్రామస్తులే పరిపాలించుకోవాలి. ఎన్నికైన పంచాయతీ ద్వారా స్వయం పాలన చేసుకోవాలి. అయితే ఆశ్చర్యంగా, ముసాయిదా రాజ్యాంగ ప్రతిలో ఈ విషయం చేర్చలేదు. అయితే తదుపరి గాంధీజీ జోక్యంతో దీన్ని రాజ్య విధానంలో భాగంగా ఆదేశిక సూత్రాల్లోని ఆర్టికల్ నెంబర్ 40లో చేర్చారు.

ప్రారంభంలో ప్రజల ఆసక్తిని, ఉత్సాహాన్ని పొందడంలో విఫలమయ్యారు. పంచాయతీలకు జవసత్వాలు తీసుకొని రావడానికి, ప్రణాళికా సంఘం 1956లో బల్వంత రాయ్ మెహతా నేతృత్వంలో ఒక అధ్యయన బృందాన్ని ఏర్పాటు చేసింది. "క్షేత్రస్థాయిలో పని చేసే సంస్థ మాత్రమే స్థానిక నాయకత్వానికి, స్థానిక ప్రజలకు మధ్య అనుసంధానం సాధిస్తుంద''ని దేశంలో మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థ (పీఆర్ఐ)కి ఆ కమిటీ సిఫార్సు చేసింది.

పంచాయతీరాజ్ వ్యవస్థ 1960 మధ్య కాలంలో దేశంలోని అన్ని ప్రాంతాలకు వ్యాపించింది. దీంతో క్షేత్రస్థాయిలో తమ సమస్యల పరిష్కారానికి ఒక వ్యవస్థ ఉందని ప్రజలు భరోసాగా భావించారు. అయితే, రెండేళ్ల తరువాత పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతం కావడంలో విఫలమైంది. పంచాయతీ రాజ్ వ్యవస్థకి రాజ్యంగ బద్ధమైన హక్కులు లోపించడంతో అది ఒక ప్రభుత్వ ఏజెన్సీలాగానే పని చేస్తోంది తప్ప దానికంటూ సొంతమైన పరిపాలనా వ్యవస్థ లేదని నిపుణులు గుర్తించారు. మాథూర్ ప్రకారం, ఆనాటి పంచాయతీ వ్యవస్థ ప్రజాస్వామ్యాన్ని మరింత లోతుగా తీసుకెళ్లే ప్రజా భాగస్వామ్యం ఉన్న సంస్థగా లేదని గుర్తించారు. కేవలం అది జాతీయ విధానాలను అమలు చేసే ఒక పరిపాలనా సాధనంగా మాత్రమే తయారైంది.

## 73వ రాజ్యాంగ సవరణ

సెప్టెంబర్ 1991లో పంచాయతీరాజ్ బిల్లును ప్రవేశపెట్టి, దాన్ని 1992లో 73 రాజ్యాంగ సవరణ చట్టం కింద కొన్ని స్వల్ప సవరణలతో ఆమోదించడంతో ఏప్రిల్ 24, 1993 నుంచి అమల్లోకి వచ్చింది. ఈ చట్టంలోని కీలక అంశమేంటంటే, పంచాయతీ రాజ్ వ్యవస్థకి రాజ్యాంగ హోదా లభించడంతో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఈ చట్టాన్ని అమలు చేయడం తప్పనిసరి అయింది. ఈ సవరణ పంచాయతీ రాజ్ వ్యవస్థ పనితీరు, అధికారాలు, నిర్మాణంలో ఒక ఏకీకృతం తీసుకొచ్చింది. గ్రామీణ భారతంలోని జీవించే ప్రజల జీవన ప్రమాణాలు, ఆర్థికాభివృద్ధి, సాంఘిక పురోగతిని సాధించడంలో పంచాయతీ రాజ్ వ్యవస్థకి అధికారాలు దఖలమయ్యాయి. అధికార పంపిణీలో సాధారణ ప్రజల భాగస్వామ్యం పెంపొందించి, ప్రజాస్వామ్య భారతంగా మార్చడంలో బహుశా పంచాయతీ రాజ్ వ్యవస్థ కీలకంగా మారిందని చెప్పాలి.

ఈ చట్టం గ్రామీణ, మండల, జిల్లా స్థాయి వంటి మూడు అంచెల్లో పని చేస్తుంది. ఈ చట్టం ప్రకారం ప్రతి గ్రామంలో గ్రామ సభ ఉండాలని నిర్దేశిస్తోంది. ఈ చట్టంలోని మరో కీలకాంశం ఏంటంటే గ్రామంలో జనాభా నిష్పత్తి ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు సీట్ల కేటాయింపుతో పాటు మొత్తం సీట్లలో మూడింట ఒక వంతు మహిళలకు రిజర్వు చేయాల్సి ఉంటుంది. దేశంలో సాంఘిక, రాజకీయ నిర్మాణంలో మార్పు తీసుకొనిరావడానికి సమూల మార్పుగా జనాభా దామాషా ప్రకారం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వారికి చైర్‌పర్సన్ పదవుల రిజర్వేషన్ కీలకంగా మారింది. దీని ప్రకారం దేశంలో ఉన్న 2,39,582 పంచాయతీ రాజ్‌లలో 36.86 శాతం మహిళలకు, 11.26 శాతం ఎస్టీలకు,

18.51 శాతం ఎస్సీలకు కేటాయించే విధంగా రిజర్వేషన్ విధానాన్ని రూపొందించారు.

## పంచాయతీరాజ్ వ్యవస్థలో అట్టడుగు వర్గాలు

ప్రస్తుతం దేశంలో 17 రాష్ట్రాలు మాత్రమే పంచాయతీ రాజ్ వ్యవస్థలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నాయి.

అలోక్ ప్రకారం (2013-2014) దేశ వ్యాప్తంగా ఉన్న 27,70,755 గ్రామ పంచాయతీల్లో తప్పనిసరి రిజర్వేషన్ ప్రకారం 43 శాతం మంది మహిళలు, 19.28 శాతం మంది ఎస్టీలు, 15 శాతం మంది ఎస్సీలు ఎన్నికవుతున్నారు. ప్రతి అయిదేళ్లకూ స్థానిక స్థాయిలో 50 లక్షల మందికి పైగా ప్రతినిధులు పంచాయతీలకు ఎన్నిక కావడంతో దేశంలో నిజమైన ప్రజాస్వామిక విప్లవం సాకారమైంది. వీరిలో 13 లక్షల మంది మహిళలు, 5.5 లక్షలకు పైగా షెడ్యూల్ కులాలకు చెందిన వారున్నారు. ఈ 5.5 లక్షల్లో షెడ్యూల్డ్ కులాలకు చెందిన మహిళలు కూడా గ్రామ పంచాయతీ ప్రెసిడెంట్లుగా, వార్డు మెంబర్లుగా ఎన్నికవుతున్నారు. (వివరాలు పట్టిక నెంబర్ 1లో..)

సమాజానికి దూరంగా ఉంచే లేదా సంఘ దృష్టిలో ఎస్సీలు, ఎస్టీలు అంటే ఉన్న తక్కువ భావనను తొలగించడంలో పంచాయతీ రాజ్ వ్యవస్థ ఒక ప్రణాళికాబద్ధమైన దృక్పథాన్ని అవలంభించింది. సరికొత్త తరం పంచాయతీ రాజ్ వ్యవస్థ పని చేయడంతో అనేక సమస్యలు ఎక్కువగా మానవ హక్కులకు సంబంధించినవి తెరపైకి వచ్చాయి. ఇక ఎన్నికైన షెడ్యూల్డ్ తెగలు, షెడ్యూల్డ్ కులాల ప్రతినిధులు పంచాయతీ స్థాయిలో నిర్ణయాలు తీసుకొనే ప్రక్రియలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ పేదలకు అనుకూలమైన కార్యక్రమాలను అమలు చేయడంలో భాగస్వామ్యులయ్యారు. ఈ విషయాలను ప్రచురితమైన లేదా అప్రచురిత మైన అకడమిక్ అధ్యయనాల్లో వెల్లడైంది. ఎన్నికైన ఎస్సీ ప్రతినిధులు వ్యవసాయం, పశు పోషక సంబంధ వ్యవహారాలకు రుణాలు

**పట్టిక 1: (ఏప్రిల్ 1, 2014 ప్రకారం) గ్రామ పంచాయతీల్లో మహిళలు, బలహీన వర్గాల ప్రాతినిధ్యం**

| వరస సంఖ్య | రాష్ట్రం | మహిళా సంఖ్య | ప్రాతినిధ్యం రిజర్వేషన్ శాతం | ఎస్సీ సంఖ్య | ప్రతినిధులు రిజర్వేషన్ శాతం | ఎస్టీ సంఖ్య | ప్రతినిధులు రిజర్వేషన్ శాతం | మొత్తం సంఖ్య |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | ఆంధ్రప్రదేశ్ | 129028 | 50.0 | 48720 | 18.88 | 23610 | 9.2 | 257,055 |
| 2 | అరుణాచల్‌ప్రదేశ్ | 3889 | 33.0 | లేదు | లేదు | 9372 | 99 | 9,372 |
| 3 | అసోం | 9903 | 50.0 | 1344 | 4.66 | 886 | 3.6 | 26,844 |
| 4 | బీహార్ | 68066 | 50.0 | 22201 | 16.36 | 1053 | 0.8 | 136.130 |
| 5 | చత్తీస్‌గఢ్ | 86538 | 50.0 | 19753 | 11.0 | 63864 | 32.0 | 158,776 |
| 6 | గోవా | 504 | 33.0 | లేదు | లేదు | 92 | 8.0 | 1,559 |
| 7 | గుజరాత్ | 40015 | 33.0 | 8247 | 7.00 | 25967 | 14.0 | 120,048 |
| 8 | హరియాణా | 24876 | 33.3 | 14683 | 20.00 | లేదు | లేదు | 68,152 |
| 9 | హిమాచల్‌ప్రదేశ్ | 13947 | 52.6 | 7467 | 24.70 | 1299 | 6.6 | 27,832 |
| 10 | జమ్ము & కశ్మీర్ | 9905 | 33.0 | 2708 | 8 | 3723 | 11.0 | 33,847 |
| 11 | జార్ఖండ్ | 31157 | 50.0 | 5870 | 11.00 | 18136 | 34.1 | 53,207 |
| 12 | కర్ణాటక | 41577 | 50.0 | 17723 | 18.46 | 10275 | 9.6 | 95,307 |
| 13 | కేరళ | 9907 | 50.0 | 867 | 5.0 | 187 | 1.7 | 19,107 |
| 14 | మధ్యప్రదేశ్ | 204111 | 50.0 | 60726 | 15.00 | 113642 | 27.5 | 203,221 |
| 15 | మహరాష్ట్ర | 101569 | 50.0 | 22201 | 11.25 | 30236 | 14.1 | 396,918 |
| 16 | మణిపూర్ | 836 | 51.0 | 39 | 1.96 | 36 | 2.6 | 1,724 |
| 17 | ఒడిషా | 78482 | 50.0 | 16390 | 16.25 | 22240 | 22.1 | 100,863 |
| 18 | పంజాబ్ | 33484 | 33.0 | 30923 | 25.79 | లేదు | లేదు | 96,576 |
| 19 | రాజస్థాన్ | 60351 | 50.0 | 19542 | 17.20 | 15342 | 12.6 | 120.727 |
| 20 | సిక్కిం | 549 | 50.0 | 77 | 7.0 | 418 | 38.0 | 1,099 |
| 21 | తమిళనాడు | 40075 | 35.0 | 30270 | 24.00 | 1841 | 1.0 | 119,399 |
| 22 | త్రిపుర | 2044 | 50.0 | 1508 | 27.11 | 309 | 5.1 | 5,676 |
| 23 | ఉత్తరాఖండ్ | 34494 | 50.0 | 12230 | 19.80 | 2067 | 3.1 | 61,452 |
| 24 | ఉత్తరప్రదేశ్ | 309511 | 39.0 | 185159 | 24.0 | లేదు | లేదు | 773,980 |
| 25 | పశ్చిమ బెంగాల్ | 19762 | 50.0 | 17605 | 41.67 | 4168 | 14.3 | 58,865 |
| | **కేంద్ర పాలిత ప్రాంతాలు** | | | | | | | |
| 26 | అండమాన్ నికోబార్ | 289 | 33.8 | లేదు | లేదు | లేదు | లేదు | 876 |
| 27 | చండీగఢ్ | 57 | 34.4 | 28 | 18.66 | లేదు | లేదు | 149 |
| 28 | దాద్రా, నాగర్ హవేలీ | 47 | 36.9 | 3 | 2.00 | 112 | 81.8 | 125 |
| 29 | డామన్ దయ్యూ | 41 | 33.0 | 4 | 1.00 | 16 | 11.0 | 111 |
| 30 | లక్షద్వీప్ | 41 | 33.0 | లేదు | లేదు | 110 | 1.00 | 110 |
| 31 | పుదుచ్చేరి | 370 | 36.2 | 239 | 21.00 | లేదు | లేదు | 1,021 |
| | **ఇండియా** | **1355425** | **43.0** | **546528** | **15.0** | **349001** | **19.28** | **2950128** |

మూలం : రాష్ట్ర ప్రభుత్వాలు సమర్పించిన సమాచారం మేరకు.

గమనిక : మేఘాలయా, మిజోరం, నాగాలాండ్ రాష్ట్రాలను 73వ సవరణ చట్టం నుంచి మినహాయించారు.

మంజూరు చేయడానికి ప్రాధాన్యత ఇచ్చారు. అదే విధంగా రహదారులు, తాగునీరు, వీధి దీపాలు వంటి వాటికి కూడా ప్రాధాన్యత ఇచ్చారు. దీని ప్రకారం ఎస్సీ ప్రతినిధులు ఎక్కువ అభివృద్ధి కార్యకలాపాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా వారి కమ్యూనిటీకి ప్రయోజనం కలిగేలా వ్యవహరించారు. (ఈ విషయాలు ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లాకి చెందిన వెంకట రవి, సుందర్ రాజ్ అధ్యయనాల్లో వెల్లడయ్యాయి.

మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థలో జరిగే ఎన్నికల్లో నియోజకవర్గాల వారీ నిర్మాణాత్మక రిజర్వేషన్లను తప్పనిసరిగా మారుస్తూ పోవాలని ఆర్టికల్ 243 (డి) సూచిస్తోంది. అయితే రెండోసారి అదే నియోజక వర్గంలో అదే వర్గం పోటీ చేయకుండా ఈ చట్టంలోని నిబంధనలు ఉన్నప్పటికీ వారు పొరుగున ఉన్న నియోజక వర్గంలో రిజర్వేషన్ కింద పోటీ చేయడానికి అవకాశం కల్పించారు. సమాజంలోని అట్టడుగు వర్గాలను పైకి తీసుకొని రావడంలో ఇదే నిజమైన భాగస్వామ్య ప్రజాస్వామ్యంగా చెప్పుకోవాలి.

సిక్కిం, రాజస్థాన్, తమిళనాడు, కేరళ, కర్నాటకల్లోని గ్రామీణవాసుల్లోని అవగాహనా స్థాయి గ్రామ సభల నిర్వహణలో కీలక మార్పులు తీసుకొనిరావడానికి, నిర్ణయాలు తీసుకోవడంలో, తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడంలో ఎంతో దోహదపడింది. ఈ నేపథ్యంలో, తమిళనాడు ప్రభుత్వానికి చెందిన ఒక ఉదాహరణను ద్వారకానాథ్ ఉదహరిస్తూ, గ్రామసభలను 2, అక్టోబర్, 1 మే, 15 ఆగస్టున తప్పనిసరిగా గ్రామ సభలను నిర్వహించాలనే ఆ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను గుర్తు చేశారు. ఇక మధ్యప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టంలోని మరో కీలకాంశం ఏంటంటే, ఏటా కనీసంగా 16 గ్రామ సభలను నిర్వహించాలని పేర్కొంది. ఇది క్షేత్రస్థాయిలో స్వయం పాలనకు ఇది చక్కటి మార్గంగా బాటలు వేసింది.

మరో ఆసక్తికరమైన అంశం ఏంటంటే, పంచాయతీరాజ్‌లో మహిళల రాజకీయ సాధికారత ద్వారా వారి సాంఘిక స్థాయిని పెంచింది. సమాన ఫాయిదాలో మహిళలు సమాజానికి చెందిన అన్ని అంశాల్లో భాగస్వాములయ్యారు. ప్రజా రంగంలో మహిళలకు పంచాయతీరాజ్ చక్కటి వేదిక కల్పించింది. పంచాయతీ పరిధిలోని అన్ని సాంఘిక కార్యకలాపాల్లోనూ వారికి ఆహ్వానాలు అందుతున్నాయి. ఉడిపి జిల్లాలో పద్మనాభ భట్ అధ్యయనంలో ఈ విషయాలు వెల్లడయ్యాయి.

పంచాయతీ రాజ్ వ్యవస్థ పనితీరును గడిచిన రెండు దశాబ్దాలుగా పరిశీలిస్తే పౌర కార్యకలాపాల నిర్వహణతో పాటు ఒక సుస్థిరమైన పురోగతి కనిపిస్తుంది. అయితే, పంచాయతీరాజ్ వ్యవస్థలోని అనేక మంది సభ్యులు, చైర్ పర్సన్స్ వారి ప్రత్యక్ష లేదా పరోక్ష ఎన్నికల కన్నా స్థానిక పరిపాలనలో లోపించిన అర్థవంతమైన భాగస్వామ్యం పట్ల అసంతృప్తితో ఉన్నారు.

### అట్టడుగు వర్గాలకు అడ్డంకిగా ఉన్న అంశాలు

రాజస్థాన్, మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్, ఒడిశా, మధ్యప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, హరియాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో పంచాయతీరాజ్ ఎన్నికల్లో పోటీ చేయాలంటే అభ్యర్థులకు ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉండరాదనే నిబంధన ఉంది. ఈ నిబంధన పురుషులకు, మహిళలకు వ్యతిరేకంగా ఉన్నప్పటికీ ప్రత్యేకించి షెడ్యూల్ తెగలు, షెడ్యూల్ కులాల మహిళలకు అడ్డంకిగా మారింది. ఈ కమ్యూనిటీల్లో పెద్ద, సంయుక్త కుటుంబాల సంస్కృతి ఎక్కువగా ఉంటుంది.

గ్రామీణ భారతంలో అనాదిగా బలంగా ఉన్న వర్గాల కారణంగానూ, రాజ్యాంగంలోని 73వ సవరణ కారణంగానూ స్థానికంగా వైరుధ్యపూరితమైన వాతావరణం నెలకొని, తత్ఫలితంగా తరుచుగా కాకపోయినా భారీ స్థాయిలో మానవ హక్కుల ఉల్లంఘనతో పాటు హింస, రక్తపాతం, ప్రాణ నష్టం జరుగుతున్నాయి. విచ్చలవిడిగా జరుగుతున్న హింస కారణంగా చాలా పంచాయతీ ఎన్నికల్లో పోటీ లేకుండా ఎన్నికలు ఏకగ్రీవం అవుతున్నాయి. రాష్ట్రాలకు, పంచాయతీలకు మధ్యే కాకుండా, అనాదిగా వస్తున్న బలమైన వర్గాలకు, అట్టడుగు వర్గాల నుంచి సరికొత్తగా తెరపైకి వచ్చిన నాయకత్వానికి మధ్య క్షేత్రస్థాయిలో పోరు జరుగుతోంది. బలహీన వర్గాలను ప్రత్యేకించి షెడ్యూల్ కులాలు, తెగల నుంచి వస్తున్న ప్రతినిధులను గ్రామాల్లో బలమైన వర్గాలు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నాయి. ఈ వర్గాలు స్వేచ్ఛగా వ్యవహరించడానికి, పంచాయతీ కార్యాలయాలు నిర్వహణకి, సమావేశాలు ఏర్పాటు చేయడానికి, ప్రచారాలు చేసుకోవడానికి, ఓటింగ్ ప్రక్రియలో పాల్గొనడం వంటి రాజ్యాంగపరంగా సంక్రమించిన హక్కులను అనుభవించడంలో గ్రామాల్లోని బలమైన వర్గాలను తీవ్రంగా అడ్డుకుంటున్నాయి.

### ముగింపు:

సమాజంలోని అట్టడుగు వర్గాలను సాధికారం చేయడానికి 73వ రాజ్యాంగ సవరణ ఉద్దేశించబడింది. అయినప్పటికీ, ఈ చట్టం అమల్లోకి వచ్చిన తొలినాళ్లలో సమాజంలో అసమానతల కారణంగా, అనాదిగా వస్తున్న ఆచారాల కారణంగా, నిరుపేదరికం కారణంగా అనుకున్న మార్పు తీసుకొని రాలేకపోయింది. అయితే తరువాతి కాలంలో ఈ అట్టడుగు వర్గాలు నిర్ణయాధికారంలో చురుగ్గా పాల్గొంటున్నారు. వారి సమూహాలను, ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవడంలో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తున్నారు. ఇవన్నీ ఉన్నప్పటికీ ఇప్పటికీ కొన్ని సమస్యలు పట్టి పీడిస్తూనే ఉన్నాయి. మహిళలను సాధికారం చేయడం ద్వారా ఈ సమస్యలు పరిష్కరించాల్సి ఉంది. పంచాయతీరాజ్ వ్యవస్థలో మహిళా సాధికారత వైపుగా వేసే అడుగులు ప్రత్యేకించి సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతికి దోహదపడతాయి. ■

# మహిళా సాధికారత తెలంగాణ పథం

- డా॥ బొల్లేపల్లి సుదక్షణ




**తెలంగాణ ప్రభుత్వం జనవరి 1, 2015న ఆరోగ్యలక్ష్మి పథకాన్ని ప్రారంభించింది. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న గర్భవతులు, బాలింతలు, చిన్నపిల్లలకు ఈ పథకం క్రింద సంపూర్ణ పోషకాలతో పూర్తి భోజనాన్ని అందిస్తారు. దీనికోసం ప్రభుత్వం ప్రతిఏటా 850కోట్ల రూపాయలను కేటాయిస్తున్నది. రాష్ట్రంలో దాదాపు ఏటా 6లక్షల 30వేల ప్రసవాలు జరుగుతున్నాయి. అందులో 91 శాతం ప్రసవాలు ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో జరుగుతున్నాయి.**

దశాబ్దాలపాటు స్వరాష్ట్రం కోసం జరిగిన పోరాటాల ఫలితంగా 2014లో తెలంగాణ, దేశంలో 29వ రాష్ట్రంగా ఏర్పడింది. బాలారిష్టాలను అధిగమించి ప్రగతి పథంలో నడుస్తూ తన అస్థిత్వాన్ని చాటుకుంటున్నది. సామాజిక సంక్షేమాన్ని కాంక్షిస్తూ ప్రభుత్వం స్త్రీ సంక్షేమానికి పెద్ద పీట వేసింది. స్త్రీ అభివృద్ధిలోనే కుటుంబ, సమాజ అభివృద్ధి వుందని నమ్మిన ప్రభుత్వం స్త్రీ సంక్షేమానికి వినూత్న పథకాలను ప్రవేశపెట్టి స్త్రీల సాంఘిక, ఆర్థిక సాధికారతకు ఇతోధికంగా తోడ్పాటు నందిస్తున్నది.

## ఆరోగ్యలక్ష్మి

1975లో దళితులు, గిరిజనులు, నగరంలోని మురికివాడల్లో నివసించే వారికోసం సమీకృత శిశు అభివృద్ధి పథకాన్ని ప్రవేశపెట్టింది కేంద్ర ప్రభుత్వం. ఈ పథకం క్రింద అన్ని వర్గాల గర్భిణులు, బాలింతలు, ఆరేండ్లలోపు పిల్లల సమగ్రాభివృద్ధికి "సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకాన్ని" (ICDS) ప్రవేశపెట్టారు. ఈ పథకం పోషకాహారం, రోగనిరోధకశక్తి పెంపు, ఆరోగ్యవిద్య, ప్రీ స్కూల్ స్టడీ, పోషక మరియు ఆరోగ్యసేవలు మొదలైన ఆరు రకాల సేవలను అందిస్తుంది. గత 40 సం॥ల నుండి రాష్ట్రంలో ICDS అమలవుతుంది. దీని ఉద్దేశ్యాలు 1. 6 సం॥ల లోపు పిల్లల ఆరోగ్య మరియు పోషణ స్థితిని మెరుగుపర్చడం. 2. శిశు మరణాలు, అనారోగ్యం, సరియైన పోషణ లేకపోవడం, బడి మానివేయటము తగ్గించడం. 3. పిల్లల శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధికి పునాదులు వేయడం మొదలైనవి. తెలంగాణ ప్రభుత్వము మహిళా శిశు సంక్షేమం కోసం గర్భిణులలో, చిన్నపిల్లలలో పోషకాహార లోపం సమస్యను అధిగమించడానికి, సమగ్ర శిశు సేవా పథకాన్ని మరింత పటిష్ఠం చేసింది. ప్రసూతి మరణాల నిష్పత్తిని తగ్గించడానికి, మాతృ మరణరేటును తగ్గించే దిశగా చర్యలను చేపట్టింది. జననీ సురక్షా యోజన ద్వారా ఆస్పత్రులలో ప్రసవాలను ప్రోత్సహించడం, గర్భిణులకు శస్త్రచికిత్సలతో పాటు ప్రసవాలకు ఖర్చు లేకుండా ఉచితంగా నిర్వహిస్తున్నది. వారి ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి ఆరోగ్య సంరక్షణ కార్డులను అందించి, గర్భవతిగా ఉన్నప్పుడు, ప్రసవ సమయంలో, అనంతరం టీకా మందులతో సహా సేవలందించడం ద్వారా, మాతా శిశు సంరక్షణను చేపడుతున్నది. ఈ పథకంలో గర్భిణి, బాలింతలకు పౌష్టికాహారాన్ని ఇవ్వడం కోసం ICDS మొదట టి.హెచ్.ఆర్ (Take Home Ration) పథకాన్ని ప్రవేశపెట్టింది. అయితే ఇందులో పౌష్టిక విలువలు తక్కువగా ఉండటం, ఇంట్లో

అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రంగారెడ్డి జిల్లా.
E-mail : sudhakshanabollepally@gmail.com

వారందరూ దాన్ని పంచుకోవటం వంటివి జరుగుతుండడంతో ఈ లోపాలన్నీ సరిదిద్దే ఉద్దేశ్యంతో ప్రభుత్వం జనవరి 1, 2015న ఆరోగ్యలక్ష్మి పథకాన్ని ప్రారంభించింది. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న గర్భవతులు, బాలింతలు, చిన్నపిల్లలకు ఈ పథకం క్రింద సంపూర్ణ పోషకాలతో పూర్తి భోజనాన్ని అందిస్తారు. ఈ పథకాన్ని అంగన్‌వాడి కేంద్రాల ద్వారా అమలుచేస్తారు. ఈ ఆహారం ప్రపంచ ఆరోగ్య సంస్థ పౌష్టికాహార నిబంధనల ప్రకారం తయారుచేయబడుతుంది. దీనికోసం ప్రభుత్వం ప్రతిఏటా 850కోట్ల రూపాయలను కేటాయిస్తున్నది.

**ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యాలు :-**

గర్భవతులకు, బాలింతలకు అవసరమైన ఆహారం యొక్క నాణ్యతను పెంచి, అదనపు పౌష్టికాహారాన్ని అందించడం, ఈ ఆహారం కేవలం వారికే అందేటట్లు చూడడం, వారు నెలకు కనీసం 90 కంటే ఎక్కువ ఐ.ఎఫ్.ఎ (ఐరన్ మరియు ఫోలిక్ యాసిడ్) ట్యాబ్లెట్లు తీసుకొనేటట్లు చూడడం, అంగన్‌వాడి కేంద్రాలలో తల్లుల నమోదు శాతాన్ని పెంచి, వారిలో రక్తహీనతను నిరోధించడం, పౌష్టికాహార లోపం కలిగిన పిల్లలు గర్భిణులకు, బాలింతలకు ఎప్పటికప్పుడూ ఆరోగ్య సంరక్షణ ద్వారా మాతా-శిశు మరణాలను తగ్గించడం లక్ష్యాలుగా పెట్టుకున్నారు. ఈ పథకం ప్రకారం గర్భిణులకు, బాలింతలకు సంపూర్ణ పౌష్టికాయుతమైన ఓ.ఎఫ్.ఎమ్. (One full meal) ను అంగన్‌వాడి కేంద్రాల ద్వారా అందజేస్తారు. ఈ పూర్తి భోజనంలో అన్నం, పప్పు, కాయగూరలు, ఆకుకూరలు, సాంబారు, పెరుగులతో కనీసం 25 రోజులపాటు వారికి భోజనం మరియు ఉడికించిన గుడ్డు 30 రోజుల వరకు మరియు 200 మిల్లీలీటర్ల పాలు అందిస్తారు. వీటితో పాటు గోధుమలు, పాలపొడి, చక్కెర, నూనెలతో కూడిన 21/2 కిలోల ప్యాకెట్‌ను అందిస్తారు. ఈ సంపూర్ణ ఆహారంలో 40-45 శాతం క్యాలరీలు, 40-45 శాతం ప్రోటీన్లు మరియు క్యాల్షియం ఉంటాయి. అదేవిధంగా 7 నెలల నుండి 3 సం॥ల పిల్లలకు బాలామృతముతో పాటు 16 గుడ్లు, 3 నుండి 6 సం॥ల పిల్లలకు నెలకు 30 గుడ్లు, బాలామృతము అందిస్తారు. వారికిచ్చే భోజనంలో పౌష్టికాహార విలువలను గమనిస్తారు. ఈ పథకం క్రింద రాష్ట్రంలో ఉన్న మొత్తం 149 ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టులలో (గ్రామాలలో - 99, నగరాలలో - 25, గిరిజన ప్రాంతాలలో - 25) ఉన్న అంగన్‌వాడి కేంద్రాలు (ముఖ్య అంగన్‌వాడి కేంద్రాలు 31711, చిన్న అంగన్‌వాడి కేంద్రాలు 3989) లలో మొత్తం 2228150 మంది లబ్ధిదారులు ఉన్నారు. అందులో 531310 మంది గర్భిణులు, బాలింతలు కాగా, 1042675 7 నెలల నుండి 3 సం॥ల వయస్సు గల పిల్లలు, 654165 మంది 3 సం॥ల నుండి 6 సం॥ల వయస్సు గల పిల్లలు లబ్ధి పొందుతున్నారు.

**బాలికా సంరక్షణ పథకం :**

తెలంగాణ ప్రభుత్వం ఆడపిల్లల రక్షణ కోసం లింగ వివక్షతను రూపుమాపడం కోసం ఆడపిల్లలు సాధికారతను సాధించే దిశగా నూతన కార్యక్రమాలను రూపొందించింది. ఈ పథకంలో అమ్మాయిల భద్రత, సంపూర్ణ అభివృద్ధి, బంగారు భవిష్యత్తుతో పాటు లింగ శాతాన్ని తగ్గించడానికి ఆడ శిశు భ్రూణ హత్యలను నివారించడం కోసం చర్యలు చేపడుతుంది. ఈ పథకంలో భాగంగా, పాఠశాలలో అమ్మాయిల పేర్లు నమోదు జరిగేటట్లు చూడడం, వారు కనీసం ఇంటర్మీడియట్ వరకు చదివేటట్లు చూడడం, అమ్మాయిలు 18 సం॥లు నిండిన తరువాతనే వివాహం చేసుకొనేలా చూడడం, ఇద్దరూ అమ్మాయిలే పుట్టినా, కుటుంబ నియంత్రణకు తల్లిదండ్రులను ప్రోత్సహించడం, బాలికలు, స్త్రీల హక్కులను కాపాడడమే కాక వారు సాంఘిక, ఆర్థిక సాధికారత, స్వావలంబన దిశగా పయనించేటట్లు చూడడం, బాలికల అభివృద్ధికి ప్రతిబంధకంగా ఉన్న మూఢనమ్మకాలను, సనాతన కట్టుబాట్లు, వైఖర్లను మార్చడం, బాలికల స్థాయిని పెంచేవిధంగా కుటుంబాలను బలోపేతం చేయడం.

ఈ పథకం క్రింద ఒకే అమ్మాయి ఉన్నట్లయితే, ఆ అమ్మాయికి ఒక లక్ష రూపాయలు 20 సం॥ల తరువాత ఇస్తారు. ఇద్దరు అమ్మాయిలయితే ఇద్దరికీ 30 వేల రూపాయలు 20 సం॥ల తరువాత ఇస్తారు. పై రెండు విషయాలలోను అమ్మాయిలకు ప్రతి సంవత్సరం 1200 ఉపకారవేతనం 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు ఇస్తారు. జీవిత భీమా క్రింద సాధారణ మరణానికి 30వేల రూపాయలు, సంపూర్ణ వైకల్యం సంభవిస్తే రూ.75 వేలు, పాక్షిక వైకల్యానికి రూ.37 వేలు ఇస్తారు.

| క్ర. సం. | వస్తువు | పౌష్టికాహార విలువలు | | |
|---|---|---|---|---|
| | | శక్తి (కిలో క్యాలరీలు) | ప్రోటీన్లు | క్యాల్షియం |
| 1. | అన్నము | 51756 | 10.20 | 15.00 |
| 2. | పప్పు | 10440 | 7.25 | 22.50 |
| 3. | పాలు | 273.00 | 10.03 | 493.00 |
| 4. | గుడ్డు | 100.92 | 7.76 | 35.00 |
| 5. | కూరగాయలు | 5250 | 1.50 | 16.06 |

ప్రసవాలు నూరు శాతం ప్రభుత్వ ఆసుపత్రులలోనే జరగడానికి వీలుగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసు పత్రులను ఆధునీకరించారు. దాంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా కొత్త మాతాశిశు సంరక్షణ కేంద్రాలను ఏర్పాటుచేశారు. బిడ్డ ఆరోగ్యంగా పుట్టి, ఆరోగ్యంగా పెరగాలనే ఉద్దేశ్యంతో కె.సి.ఆర్ కిట్ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఈ పథకంలో గర్భిణులు ఆసుపత్రికి వెళ్ళడం కోసం, ప్రసవం అనంతరం ఇంటికి వెళ్ళడం కోసం ప్రభుత్వం ఉచిత వాహన

సదుపాయాన్ని ఏర్పాటు చేసింది. 102 నెంబరుకు ఫోన్ చేస్తే వాహనం ఇంటికి వస్తుంది. ఈ సదుపాయం కోసం రాష్ట్రంలో 250 వాహనాలు పనిచేస్తున్నాయి. గర్భం దాల్చిన 3 నెలల నుండి ప్రసవం అయ్యే వరకు ఆరోగ్య పరీక్షలకు తీసుకొని పోవడం, తిరిగి ఇంటిలో దించడం, ప్రసవానంతరం ఇంటిలో దించడం, శిశువులకు టీకాల సమయంలో మళ్ళీ ఆసుపత్రికి తీసుకురావడం మొదలైన పనులు ఈ వాహనం చేస్తుంది. ఈ పథకం కోసం 561 కోట్ల రూపాయలను ప్రభుత్వం కేటాయించింది.

మాతాశిశు సంక్షేమానికి ఎక్కువ శ్రద్ధ వహించిన ప్రభుత్వం ఈసారి బడ్జెట్‌లో 7,375 కోట్ల రూపాయలను వెచ్చించింది. అందులో కేవలం గర్భిణుల సంక్షేమం కోసమే 561 కోట్లు కేటాయించారు. కె.సి.ఆర్ కిట్ పథకం అమలైన తర్వాత 8,26,143 మంది స్త్రీలు తమ పేర్లను ప్రభుత్వ ఆసుపత్రులలో నమోదు చేయించు కున్నారు. ఇందులో రెండు వేల రూపాయాల విలువ గల 16 వస్తువులు ఉంటాయి. రాష్ట్రంలో




శిశు మరణాల రేటు 39 నుండి 31 శాతనికి తగ్గింది. ఈ పథకానికి దేశ, విదేశాల సంస్థల నుండి ప్రశంసలు, అవార్డులు వస్తున్నాయి. ఈ పథకం క్రింద గర్భిణిగా వున్నప్పటి నుండి శిశువుకు 8 నెలలు నిండే వరకు తల్లిబిడ్డల సంరక్షణ ప్రభుత్వమే చూసుకుంటుంది. వారికి పౌష్టికాహారంతో పాటు మెరుగైన వైద్యసేవలను అందిస్తుంది. గర్భిణీ స్త్రీలకు ప్రతినెలా ఉచితంగా పరీక్షలను నిర్వహిస్తారు. గర్భధారణ కాలంలో వారు ఉపాధిని కోల్పోతున్నందున వారిని ఆర్థికంగా ఆదుకొనే నిమిత్తం ప్రభుత్వం రూ.12 వేలు ఇస్తుంది. అమ్మాయి పుడితే అదనంగా మరో వెయ్యి రూపాయలు ఇస్తున్నారు. ఈ నగదును 4 విడతలుగా అందిస్తారు. గర్భిణిగా ఆసుపత్రిలో పేరు నమోదు చేసుకున్న అనంతరం అన్నిరకాల పరీక్షలు నిర్వహించి, తొలివిడతగా రూ.3వేలు ఇస్తారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు జరిగితే మగపిల్లవాడైతే రూ.4వేలు, ఆడపిల్లయితే రూ.5వేలు రెండవ విడతగా ఇస్తారు. బిడ్డకు 14 వారాలు నిండిన తరువాత పెంటావాలెంట్, ఓ.పి.వి. డోసులు ఇచ్చినప్పుడు 3వ విడతగా రూ.2 వేలు, 9 నెలలు నిండిన తరువాత మీజిల్స్ టీకా ఇచ్చినప్పుడు మిగిలిన నగదును నాల్గవ విడతగా ఇస్తారు. ఈ సదుపాయం కేవలం ఇద్దరు పిల్లలకు మాత్రమే వర్తిస్తుంది. కవలలైతే ఒక్కసారే. దీనికోసం ప్రతి గర్భిణికి ఒక నెంబర్ ఇస్తారు. దీని ద్వారా వారు రాష్ట్రంలో ఎక్కడైనా ఈ సదుపాయం వినియోగించుకోవచ్చు. దీనికోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించారు. భవిష్యత్తులో ఏవైనా ఇబ్బందులు వచ్చిననప్పుడు ఏరియల్ ఆసుపత్రికి రెఫర్ చేసిన సందర్భాలలో, వారి రికార్డును చూసి మెరుగైన వైద్యం అందించవచ్చు. గర్భిణీలకు ఇచ్చే డబ్బు కోసం, వారి పేరుమీద బ్యాంకు ఖాతాలను తెరుస్తారు. ఈ మేరకు ప్రాథమిక ఆరోగ్య శాఖ, జిల్లా, రాష్ట్రం యూనిట్లుగా గర్భిణుల వివరాలను నమోదు చేస్తారు. రాష్ట్రంలో దాదాపు ఏటా 6లక్షల 30వేల ప్రసవాలు జరుగుతున్నాయి. అందులో 91 శాతం ప్రసవాలు ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో జరుగుతున్నాయి. మిగిలిన కాన్పులు ఎ.ఎన్.ఎమ్.ల ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. ఈ మేరకు గర్భిణులను గుర్తించి వారికి ప్రోత్సాహక సొమ్మును ఇస్తారు. ఈ పథకం ప్రకటించిన అనంతరం 1,65,961 మంది గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రులలో తమ పేర్లను నమోదు చేసుకున్నారు. 1,83,801 మంది ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవించారు.

కె.సి.ఆర్. కిట్ సఫలమై ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవం కోసం చేరే వారి సంఖ్య పెరగడంలో, ప్రభుత్వం రాష్ట్రంలో కొత్తగా 27 మాతాశిశు సంరక్షణ కేంద్రాలను నెలకొల్పాలని నిర్ణయించింది. గాంధీ ఆసుపత్రిలో మాతాశిశు సంరక్షణకు అదనంగా మరో 300 పడకలు అందుబాటులోకి తెచ్చింది. హైదరాబాదులో 4, వరంగల్‌లో 2 తో సహా వివిధ జిల్లాల్లో 23 ప్రసూతి కేంద్రాలు ఉన్నాయి. ప్రస్తుతం పనిచేస్తున్న మాతాశిశు ఆరోగ్య కేంద్రాలకు తోడు 50 పడకలతో కామారెడ్డి, సూర్యాపేట, ఏటూరునాగారం, మంథని, అచ్చంపేటలలో కొత్త కేంద్రాలను నిర్మించాలని, ఈ ఒక్కో కేంద్రానికి రూ.7 కోట్లు చొప్పున జాతీయ ఆరోగ్య మిషన్ నిధుల నుండి కేటాయించారు.

**షాదీముబారక్, కళ్యాణలక్ష్మి పథకాలు :**

పెండ్లి అంటే ఖర్చుతో కూడుకొన్నది. అందులో ఆడపిల్లల పెండ్లి ఇంకా ఖర్చుతో కూడుకొన్నది. పేదరికంలో ఉన్నవారికి సాంప్రదాయాలు కూడా భారముగా పరిణమిస్తున్నాయి. ప్రభుత్వం అక్టోబర్ 2, 2014న కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశ పెట్టింది. కళ్యాణలక్ష్మి పథకం మొదట ఎస్.సి., ఎస్.టీలకు తరువాత బి.సి., ఈ.బి.సీలకు వర్తింపజేసింది. షాదీముబారక్ పథకం ముస్లిం మైనారిటీలకు చెందిన ఆడపిల్లల పెండ్లిళ్ళ కోసం ప్రవేశపెట్టబడింది. అనంతరం ఇది ఆత్మ హత్యలకు పాల్పడిన రైతు కుటుంబాలకు కూడా వర్తింపజేస్తామని ప్రకటించింది. అయితే దీనికి కొన్ని అర్హతలు విధించారు. అవి – ఈ పథకానికి దరఖాస్తు చేసుకొనేవారు తెలంగాణ స్థానికులై ఉండాలి. పెండ్లికూతురు 18 సం॥లు నిండి వుండాలి. ఆదాయం సం॥నికి రూ.2 లక్షలకు మించరాదు. దరఖాస్తు చేసుకున్న వారు పుట్టినతేది, కుల ధృవీకరణ, ఆదాయ ధృవీకరణ, పెండ్లి కూతురు, పెండ్లి కొడుకు ఆధార్ కార్డులు, వధువు బ్యాంకు ఖాతా పుస్తకం, పెండ్లి పత్రికలతో కూడిన దరఖాస్తు ఫారాన్ని తెలంగాణ ఈ–పాస్‌లో దరఖాస్తు చేసుకుంటే పెండ్లికి 10 రోజుల ముందు ఆర్థిక సహాయం అందుతుంది. దీనికి సంబంధించిన సమాచారం జిల్లా కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో గాని,

సాంఘిక సంక్షేమ కార్యాలయంలో గాని పొందవచ్చు.

ఈ పథకం ప్రవేశపెట్టనప్పుడు ప్రభుత్వం అందించే సహాయం రూ.51 వేలుగా ఉండేది. అనంతరం 2017 బడ్జెట్‌లో రూ.75,116/–లకు పెంచారు. తిరిగి 2018 బడ్జెట్‌లో ఈ నగదును రూ.1,00,116/–లుగా పెంచారు. ముఖ్యమంత్రి మానసపుత్రికగా భావించే ఈ పథకంలో ఈ నాలుగేండ్లలో 3,69,472 మంది యువతులకు లబ్ధి చేకూరింది.

**ఆసరా పెన్షన్ల పథకం :**

వికలాంగులను, వృద్ధులను, చేనేత, బీడి, గౌడ కార్మికులను, వితంతువులను ఆదుకొనేందుకు ప్రభుత్వం నవంబర్ 8, 2014న ఈ పథకాన్ని ప్రారంభించింది. గ్రామాలలో రూ.1.50 లక్షలు, నగరాలలో రూ.2 లక్షల లోపు ఆదాయమున్నవారు ఈ పథకానికి అర్హులు. దీనికోసం ప్రభుత్వం రూ.5,500/– కోట్లు కేటాయించింది. మొదట ఈ పథకంలో అర్హులైన వారికి రూ.200/–లు ఇచ్చేవారు. తెలంగాణ ఏర్పడిన తరువాత దానిని రూ.1000/–లకు పెంచారు. రాష్ట్రంలో దాదాపు 13,19,922 మంది వితంతువులు దీని వలన లబ్ధి పొందుతున్నారు. ఈ పెన్షన్ తీసుకొనేవారు 18 సం॥లు నిండినవారై వుండాలి. భర్త మరణ ధృవీకరణ పత్రాన్ని కలిగి వుండాలి. లబ్ధిదారు పునర్వివాహ విషయంలో గ్రామ సెక్రటరీ ప్రతి సం॥ సర్టిఫై చేయాలి. వీరి దరఖాస్తులు గ్రామీణ ప్రాంతాలలో గ్రామ పంచాయతీ సెక్రటరీ, వి.ఆర్.ఓ.లు, పట్టణ ప్రాంతాలలో బిల్‌కలెక్టర్లు పరిశీలిస్తారు. భర్త మరణించి, ఆదుకొనే తోడును కోల్పోయి దిక్కులేక దీనావస్థలో వున్న వితంతువుల జీవితానికి ఈ పెన్షన్ ఆసరాను, భరోసాను కల్పిస్తుంది. ఇప్పటివరకు రాష్ట్రంలో లబ్ధిపొందుతున్న వితంతువులు 14,26,213. దీనికోసం ప్రభుత్వం రూ.5,500 కోట్లు కేటాయించింది.

వితంతువులతో పాటు ఆసరా పథకం ద్వారా ఒంటరి, దిక్కులేని మహిళలకు జీవన భృతిని కల్పించడం కోసం జూన్ 2, 2017న ప్రభుత్వం ఒంటరి మహిళల ఆసరా పథకాన్ని ప్రారంభించింది. దేశంలోనే ఇటువంటి పథకాన్ని మొదటిసారి అమలుచేస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. దీని ముఖ్య ఉద్దేశ్యం కుటుంబం తోడు లేని, ఆర్థిక స్థోమత సహాయం లేని, ఎవరూ తోడులేని ఒంటరి మహిళలు పేదరికంలో దీనావస్థలో కూరుకొని పోకుండా వారి ఆర్థిక, సాంఘిక సాధికారతకు సహకారం కల్పిస్తూ వారి జీవికకు తోడ్పాటునందించడం. ఈ పథకం క్రింద ఒంటరి స్త్రీకి నెలకు రూ.1000/–లు ఇస్తారు. ఈ పథకం కోసం ప్రభుత్వం రూ.5,600ల కోట్లను కేటాయించింది. అంతేగాక వీరి సంతానానికి కూడా ఎటువంటి ప్రవేశ పరీక్షలు లేకుండా తెలంగాణ ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ప్రవేశం కల్పించబడుతుంది. ఈ పథకాన్ని పొందేవారు 18 సం॥లు పైబడినవారు, భర్త నుండి, కుటుంబం నుండి విడిపోయిన వారు, గ్రామాలలో అయితే 30 సం॥లు పైబడిన అవివాహితులు, నగరాలలో అయితే 35 సం॥లు పైబడిన అవివాహితులు, ఎక్కడా, ఎటువంటి ఆర్థిక సహాయం లేని వారై ఉండాలి. రాష్ట్రం మొత్తం మీద అధికారికంగా 1,08,302 మంది వితంతువులు లబ్ధిదారులుగా వున్నారు. ఒంటరి మహిళలు అందరితో సమానంగా సాంఘిక, ఆర్థిక సాధికారతను సాధించాలనే ఉద్దేశ్యంతో వారికి ఆర్థిక సహాయం అందిస్తూ, వారి పిల్లలను కూడా చదివించుకునే అవకాశం కల్పిస్తూ ఈ పథకం వారి జీవికకు ఎంతో హితోపకారిగా వుంది.

**షీ టీమ్స్ :**

సమాజంలో పురుషునితో సమానంగా తన స్థానాన్ని నిలుపుకొనేందుకు స్త్రీ కృషి చేస్తూనే వుంది. విద్య, ఉద్యోగాలు, అవకాశాలు స్త్రీలను మేథో పరంగా పురుషులతో సమాన స్థాయిలో నిలిపినా, శారీరకంగా స్త్రీ పురుషునితో సమానం కాలేకపోవడం, ఛాందస భావాలు మొదలైన కారణాల వలన ఈనాటి సమాజంలో స్త్రీ ఇంకా వివక్షతకు గురి అవుతూనే వుంది. ఈనాడు సమాజంలో విద్య, ఉద్యోగ నిమిత్తం, ఇతర అవసరాల నిమిత్తం బయటకు వెళ్ళిన బాలికలకు, స్త్రీలకు రక్షణ లేకుండా పోయింది.




ఈవ్ టీజింగ్, మానభంగాలు, యాసిడ్ దాడులు, హత్యాదాడులు సర్వసాధారణమైపోయాయి. ఇటువంటి స్థితులలో మహిళలను రక్షించడానికి ప్రభుత్వం ప్రత్యేక బలగాలను నియమించింది. అవే షీ టీమ్స్. ముఖ్యంగా వీటిని జంట నగరాలలోని మహిళల రక్షణ కోసం అక్టోబర్ 24, 2014లో ప్రారంభించింది. దీని నినాదం "ఫర్ యు విత్ యు ఆల్‌వేస్". ఈ పథకం ప్రస్తుతం డిప్యూటి పోలీస్ కమీషనర్ స్వాతి లక్రా ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నడుస్తున్నది. ఈ టీమ్‌లో ఒక ఎ.ఎస్.పి., అతని క్రింద నల్గురు లేక ఐదుగురు స్త్రీ, పురుష కానిస్టేబుళ్ళ (అన్ని వయస్సుల వాళ్ళు) ప్రతి జోన్‌లో పనిచేస్తుంటారు. వీరంత డి.ఎస్.పి స్థాయి పోలీసు అధికారి క్రింద విధులు నిర్వహిస్తారు. తమ విధులను రహస్యంగా నిర్వహిస్తుంటారు. ఈవ్ టీజింగ్, గృహ హింస, కార్యాలయాలలో లైంగిక వేధింపులు మొదలైనవి నియంత్రిస్తారు. వీటి కోసం 24×7 రోజుల పర్యవేక్షణ ఉంటుంది. వీరు మార్గదర్శక్ పేరుతో కౌన్సిలింగ్‌లను నిర్వహిస్తారు. స్త్రీల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ పట్టుబడిన వారికి సెక్షన్ 290 ఐ.పి.సి. మరియు 70(సి) పెట్టీ కేసుగా మందలించి వదిలేస్తారు. తిరిగి అవే పనులు చేస్తుంటే ఐ.పి.సి. సెక్షన్ 590 మరియు 354 ప్రకారం నేరంగా పరిగణిస్తారు. ఇవి రెండూ సెక్షన్ 376 క్రింద వారిని శిక్షించడానికి సమర్థవంతంగా

ఉపయోగపడతాయి. బాధితులు తమ విషయాలను ఫోన్ ద్వారా, వాట్సాప్ ద్వారా, ట్విట్టర్ లేదా ఫేస్‌బుక్ ద్వారా చెప్పవచ్చు. లేదా 100కు ఫోన్ చేయవచ్చు. వీరి వివరాలు గోప్యంగా ఉంచుతారు.

జంట నగరాలలో దాదాపు 100 షీ టీములు పనిచేస్తున్నాయి. వీటి పనితీరు వలన 85 శాతం స్త్రీలపై వేధింపులు తగ్గాయి. మహిళల భద్రత కోసం ప్రత్యేక దృష్టితో స్త్రీలు ఎక్కువగా ఉండే చోట్ల ఈ టీములు పనిచేస్తాయి. వీరంతా సివిల్ డ్రస్సులో నిఘా కెమెరాలను కలిగి వుంటాయి. పోకిరీలపై నిర్భయ చట్టం క్రింద కేసులను నమోదు చేస్తారు. అంతేగాక మహిళల రక్షణకు ఆంధ్రప్రదేశ్ ర్యాగింగ్ చట్టం, తమిళనాడు ఈవ్ టీజింగ్ చట్టాలను ప్రత్యేక చట్టాలుగా రూపొందించాలని ప్రయత్నాలు చేస్తున్నారు. షీ టీమ్స్ బాలికలు, స్త్రీలు నిర్భయంగా బయట తిరగడానికి, వారి పనులు చేసుకోవడానికి వీలు కల్పిస్తున్నాయి. అంతేగాక వారి రక్షణ కోసం 24 గంటల ప్రత్యేక రక్షణ, ప్రభుత్వ శాఖలలో విధినిర్వహణలలో వేధింపులు లేకుండా ప్రత్యేక మహిళా కౌన్సిలర్ల ఏర్పాటు, పనిచేసే స్థలాలలో లేబర్ డిపార్ట్‌మెంటు నుండి టోల్‌ఫ్రీ నెంబర్ ఏర్పాటు, పోలీసు స్టేషన్లలో వీరికి ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లు, బస్సులలో విభజన మరియు సి.సి. కెమెరాల ఏర్పాటు, మహిళల కోసం 181 టోల్‌ఫ్రీ నెంబర్ ఏర్పాటు, ప్రతి జిల్లాలలో ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటు, షీ క్యాబ్స్ ఏర్పాటు, భ్రూణహత్యల నిరోధక చర్యలు వంటి కార్యక్రమాలను కూడా చేపడుతున్నారు. వీరి సమర్థవంతమైన పని తీరు ఫలితంగా నేరాల సంఖ్య తగ్గింది. దాంతో షీ టీమ్స్‌ను నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలకు వర్తింప జేయాలని ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వ కృషికి తోడ్పాటుగా సమాజం కూడా తోడ్పాటు నందిస్తుంది.

**వీ–హబ్ :**

తెలంగాణ రాష్ట్రంలోని మహిళ ఔత్సాహిక, పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందించేందుకు తెలంగాణ రూపొందించిన కార్యక్రమం వీ–హబ్ (ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్ హబ్). దీనిని మార్చి 8, 2018 మహిళా దినోత్సవం నాడు ప్రభుత్వం ప్రారంభించింది. దీని ఉద్దేశ్యం మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తికి ప్రోత్సాహాన్ని అందించి, వారిలోని ప్రతిభను వెలుగులోనికి తీసుకొని రావడం. మొదటగా రూ.15 కోట్ల కార్పస్ ఫండ్‌తో ఇది ఏర్పాటైనది. ఇందులో మహిళా పారిశ్రామికవేత్తలకు ఒక్కొక్కరికి రూ.25 లక్షల నుండి రూ.కోటి వరకు ఆర్థిక సహాయం అందుతుంది. ఇది ఐక్య రాజ్యసమితి అనుబంధ సంస్థ యు.ఎన్.డి.పి., సి.ఐ.ఐ. ఇండియా పి.డబ్ల్యు.ఎల్ మొదలైన సంస్థలతో ఒప్పందం కలిగి ఉంది. 8 మంది నిర్వహణా బృందం వీ హబ్‌లో చేరే యువతులకు సలహాలు, సూచనలు ఇస్తారు. ఇందులో కేవలం టెక్నాలజీతో కూడిన ఆలోచనాపరమైన స్టాటప్‌లు మాత్రమే కాక ఏవైనా ఆవిష్కరణలు చేసుకోవచ్చు. గ్రామీణ, నగర యువతులను సాధికారత దిశగా నడిపించి వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందించడం వీ హబ్‌ల లక్ష్యం. నీతి ఆయోగ్ సి.ఈ.ఓ అమితాబ్‌కాంత్ వీ హబ్‌లో నీతి ఆయోగ్ భాగస్వామిగా వుంటుందని ప్రకటించారు. ఈవిధంగా గ్రామీణ, నగర ప్రాంతాలలోని యువతులకు వారివారి ఆలోచనలు, ప్రతిభ ఆధారంగా వారిలో వున్న అంతర్గత శక్తులను బయటకు తీసి, ప్రపంచానికి వారిని ఒక ఎంటర్‌ప్రెన్యూర్స్‌గా పరిచయం చేసి, తద్వారా వారి సాధికారతకు వీ హబ్ తోడ్పాటునందిస్తుంది.

**షీ క్యాబ్స్ :**

నగరంలోని మహిళా డ్రైవర్లను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో సెప్టెంబర్ 8, 2015న షీ క్యాబ్స్‌ను ప్రారంభించడం జరిగినది. నగరంలో మహిళలు, ఉద్యోగినులు, విద్యార్థినుల భద్రత కోసం షీ క్యాబ్స్‌ను ఏర్పాటుచేసారు. ఈ సందర్భంగా 10 మంది మహిళలకు షీ క్యాబ్స్‌ను పంపిణీ చేసారు. ఒక్కో ట్యాక్సీకి 35 శాతం సబ్సిడీ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ షీ క్యాబ్స్ జి.పి.ఎస్.తో అనుసంధానం చేసి, తద్వారా భద్రతా చర్యలు తీసుకుంటారు. వీటిలో డ్రైవర్లు స్త్రీలే ఉంటారు. ఇందులో కేవలం స్త్రీలే ఎక్కాలి. ఇది 24×7 అందుబాటులో ఉంటుంది. ఇది జి.పి.ఎస్.తో అనుసంధానమై ఉండడం వలన క్యాబ్ ఎక్కడికి వెళ్తుంది అనే విషయం తెలుస్తుంది. ఇందులో డ్రైవర్ని పైలెట్ అంటారు. వీరు మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షితులై ఉంటారు. ఢిల్లీలో జరిగిన క్యాబ్‌రేప్ సంఘటనతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. దీని నిబంధనల తయారీకోసం ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ చైర్మన్‌గా నల్గురు సభ్యులతో కూడిన కమిటీని ప్రభుత్వం నియమించింది. వారిలో ట్రాఫిక్ డి.సి.పి., మహిళా శిశు సంక్షేమ డైరెక్టర్, హైదరాబాద్, సైబరాబాద్ కమీషనరేట్లలోని ఇద్దరు సభ్యులు ఉంటారు. వీరు మహిళా డ్రైవర్లను ఎంపిక చేస్తారు. వీరికి ఋణ సౌకర్యం ఇస్తూ వారం రోజులపాటు శిక్షణను ఇస్తారు.

విద్యార్థులు, ఉద్యోగినులు మరియు బయట తిరిగే మహిళల రక్షణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన షీ క్యాబ్స్ వలన స్త్రీలు ఎక్కడినుండైనా, ఏ సమయంలోనైనా, ధైర్యంగా, క్షేమంగా ప్రయాణించే వీలు కలుగుతుంది.

పై పథకాలతో పాటు తెలంగాణ ప్రభుత్వము మహిళల సాంఘిక, ఆర్థిక సాధికారతకు ఇంకా ఎన్నో కార్యక్రమాలను చేపట్టింది. దేశంలో మొదటి సారిగా నీలోఫర్ ఆసుపత్రిలో తల్లిపాల బ్యాంక్‌ను ఏర్పాటు చేసింది. దేశంలోనే మొదటిసారిగా మిడ్‌వైఫరీ కోర్సు అందుబాటులోకి తెచ్చి గర్భిణీలకు ప్రసూతి సమయంలో సహకరించడానికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు.

ఈవిధంగా నూతనంగా ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వం అనేక పథకాలతో మహిళలలోని సృజనాత్మకతను, శక్తిని, ఆలోచనలను బయటకు తెప్పించి, తద్వారా సమాజాభివృద్ధిలో మహిళలను భాగస్వాములను చేస్తూ, తద్వారా వారిని సాంఘిక, ఆర్థిక సాధికారతకు, స్వావలంబనకు తోడ్పాటును అందిస్తున్నది.

■

# మన మాతృమూర్తుల సంరక్షణ

- మనీషా వర్మ
- పూజా పస్సి



**సురక్షిత ప్రసవం, అత్యవసర ప్రసూతి సంరక్షణల కోసం గర్భిణులను ఆరోగ్య కేంద్రాలకు రప్పించడం లక్ష్యంగా ప్రభుత్వం 'జననీ సురక్ష యోజన' (JSY)ను ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద ఇప్పటిదాకా 1.04 కోట్ల మందికిపైగా గర్భిణులు ప్రయోజనం పొందారు. దీంతోపాటు ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రసవానికి వచ్చే గర్భిణుల కోసం 'జననీ-శిశు సురక్ష కార్యక్రమం' (JSSK) కూడా అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమం కింద ప్రసవానికి ముందు ఉచిత వైద్య పరీక్షలుసహా ఉచితంగా మందులు, ఉచిత పౌష్టికాహారం, ఉచిత రవాణా సదుపాయం కల్పించింది.**

శతాబ్ది ప్రగతి లక్ష్యాలలోని 5వ లక్ష్యంలో భాగమైన 1వ అంశం "1990 నుంచి 2015 మధ్య కాలంలో ప్రసూతి మరణాల నిష్పత్తి (MMR) మూడు వంతుల మేర తగ్గింపు" నిర్దేశాన్ని నెరవేర్చడంలో మన దేశం కీలక విజయం సాధించింది. తాజా నమూనా నమోదు వ్యవస్థ గణాంకాల ప్రకారం భారత్‌లో ప్రసూతి మరణాల నిష్పత్తి ప్రతి లక్ష సజీవ శిశు జననాలకు 130గా నమోదైంది. అంటే... 2011-13 నాటి గణాంకాలతో పోలిస్తే ప్రతి లక్ష సజీవ శిశు జననాలకు 167గా ఉన్న నిష్పత్తి 37 పాయింట్ల మేర భారీగా తగ్గిందన్న మాట. శతాబ్ది లక్ష్యాన్ని ఎలా సాధించగలిగామన్న వివరాల్లోకి వెళ్లేముందు 'ప్రసూతి మరణాల నిష్పత్తి... దానికిగల ప్రాధాన్యం ఏమిటో అవగాహన చేసుకుందాం:-

'ప్రసూతి మరణాల నిష్పత్తి'ని పేర్కొనబడిన ఒక సంవత్సరం వ్యవధిలో ప్రతి లక్ష సజీవ శిశు జననాలకు సంబంధించి ప్రదేశంతో నిమిత్తం లేకుండా గర్భ సంబంధ లేదా గర్భధారణ అనంతర లేదా (ప్రమాదవశాత్తూ లేక ఆకస్మికంగా సంభవించేవి మినహా) గర్భధారణ-శిశు జనన దశల మధ్య గర్భ నిర్వహణ లేదా గర్భస్రావం తర్వాత 42 రోజులకు సంభవించే తల్లుల మరణాల సంఖ్యగా నిర్వచించవచ్చు. అయితే, ఇది 'నిష్పత్తే' తప్ప 'శాతం' కాదన్న వాస్తవాన్ని ఇక్కడ ప్రధానంగా గుర్తుంచుకోవాలి. ప్రసూతి మరణాల నిష్పత్తి అంటే పునరుత్పత్తి వయసున్న (14-15 ఏళ్లు) వారి మరణాలు అన్నది ప్రధానాంశం. అలాగే ఒక మహిళ గర్భం ధరించాక ఆమెకుగల ప్రాణాపాయ ముప్పును సూచించేదే (సజీవ శిశు మరణాల ఆధారంగా లెక్కించే) ప్రసూతి మరణాల నిష్పత్తి అన్నమాట. అయితే, ఈ సందర్భంగా ఇది సంతాన సాఫల్య స్థాయిలను పరిగణనలోకి తీసుకోదు. కాబట్టి మాతృ మరణాల శాతాన్ని తెలిపే ప్రామాణిక సూచీగా దీన్ని ఉపయోగిస్తారు. ఇక్కడ- 'ప్రసూతి మరణాల నిష్పత్తి ఒక ముఖ్యమైన సూచీ ఎలాగవుతుంది? దీనికిగల ప్రాధాన్యం ఏమిటి?' అన్న తదుపరి ప్రశ్న మన మదిలో ఉదయిస్తుంది... ప్రసూతి మరణాల నిష్పత్తి మొత్తం జాతీయ ఆరోగ్య వ్యవస్థను ప్రతిబింబిస్తుంది. అలాగే దాని అనుకూల-ప్రతికూల ఫలితాలకు ప్రాతినిధ్యం వహిస్తుంది. ఆయా రంగాల మధ్య సంయుక్త కృషి, పారదర్శకత, తారతమ్యాలు తదితర అంశాలన్నీ ఇందులో భాగంగా ఉంటాయి. అంతేకాకుండా సమాజానికి సంబంధించిన సామాజిక-సాంస్కృతిక, రాజకీయ-ఆర్థిక సారాన్ని కూడా ఇది

మీడియా ఛీఫ్, కేంద్ర ఆరోగ్య & కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ, న్యూఢిల్లీ. E-mail : v.manisha@gmail.com
సీనియర్ కన్సల్టెంట్, కేంద్ర ఆరోగ్య & కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ, న్యూఢిల్లీ. E-mail : drpooja.mohfw@yahoo.in

విశదీకరిస్తుంది. ఆ మేరకు గర్భధారణ, శిశు జననానికి సంబంధించిన చిక్కులను పరిష్కరించే దిశగా ప్రభావవంతమైన ఆరోగ్య సంరక్షణ కల్పనలో ఆరోగ్య వ్యవస్థ సామర్థ్యాన్ని వివరించడమేగాక ఒక దేశంలో ప్రగతి, పురోగమనాల సంపూర్ణ చిత్రాన్ని ఆవిష్కరిస్తుంది.

ప్రసూతి మరణాల నిష్పత్తి ప్రాధాన్యంతో పాటు శతాబ్ది లక్ష్యాల సాధనలో మన దేశం నమోదు చేసిన విజయాన్ని గురించి అర్థం చేసుకున్నాం. ఇక ఈ మైలురాయిని అధిగమించడమంటే ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం... మన దేశంలో 2013 నుంచి చేపట్టిన సమర్థ చర్యల ఫలితంగా ప్రసవ మరణాలను గణనీయంగా తగ్గించడం ద్వారా ప్రసూతి మరణాల నిష్పత్తిని 22 శాతం మేర దిగువకు తెచ్చి విశేష పురోగమనం నమోదైంది. ఆ మేరకు 2013లో సంభవించిన మరణాలతో పోలిస్తే 2016నాటికి దాదాపు 12వేలదాకా మరణాలు తగ్గాయి. అంటే అప్పట్లో 44వేల మరణాలు నమోదు కాగా, తర్వాత మూడేళ్లలో తొలిసారిగా ఆ సంఖ్య 32వేలకు దిగివచ్చింది. తద్వారా 2013తో పోలిస్తే ప్రతిరోజూ 30 మందివరకూ మహిళలను గర్భసంబంధ మరణాల ముప్పు నుంచి తప్పించామన్న మాట. ఈ విజయంలో మూడు రాష్ట్రాలు... ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, అసోం ప్రధాన భాగస్వాములు కాగా ఆయా రాష్ట్రాల్లో (శతాబ్ది ప్రగతి లక్ష్యాల్లో నిర్దేశించిన దానికన్నా ఎక్కువే అయినా) ప్రసూతి మరణాల నిష్పత్తి 60 పాయింట్ల మేర తగ్గింది. ఆయా రాష్ట్రాల్లో శాతాలవారీగా చూస్తే–ఉత్తరప్రదేశ్/ఉత్తరాఖండ్ (29 శాతం), కేరళ (25 శాతం), మధ్యప్రదేశ్/ఛత్తీస్‌గఢ్ (22 శాతం) వంతున ప్రసూతి మరణాల నిష్పత్తి తగ్గుదలను నమోదు చేశాయి. ఇది జాతీయ సగటు 22 శాతం కన్నా ఎక్కువ లేదా సమానంగా ఉండటం గమనార్హం. మనం తీసుకునే చర్యలు సరైన దిశలో సాగేలా ఈ ఫలితాలు ప్రోత్సహిస్తున్నాయి. దేశంలో (2007–09 నుంచి 2011–13వరకూ) 5.8 శాతం, అటుపైన (2011–13 నుంచి 2014–16 వరకూ) 8.01 శాతం వంతున ఏటా సమ్మిళిత వార్షిక శాతంలో 38 శాతం గణనీయ పెరుగుదల నమోదవుతూ వచ్చిన నేపథ్యంలో తీసుకున్న చర్యలు సమర్థమైనవేనని రుజువవుతోంది. దేశంలోని పది రాష్ట్రాలు మొత్తంమీద శతాబ్ది ప్రగతి లక్ష్యాల్లో నిర్దేశించిన ప్రసూతి మరణాల నిష్పత్తి తగ్గింపు లక్ష్యాన్ని (ప్రతి లక్ష సజీవ శిశు జననాలకు 139) సాధించాయి. మరో 6 రాష్ట్రాలు జాతీయ ఆరోగ్య కార్యక్రమం నిర్దేశించిన (ప్రతి లక్ష సజీవ శిశు జననాలకు 100) లక్ష్యాన్ని అధిగమించాయి. శతాబ్ది ప్రగతి లక్ష్యాలు నిర్దేశించిన ప్రసూతి మరణాల నిష్పత్తి తగ్గింపు (ప్రతి లక్ష సజీవ శిశు జననాలకు 70) లక్ష్య సాధన దిశగా భారత్ ముందుకు దూసుకుపోతోందన్నది ఈ సందర్భంగా గుర్తించాల్సిన వాస్తవం. ఎలాగంటే... కేరళ (46), మహారాష్ట్ర (61), తమిళనాడు (66) రాష్ట్రాలు శతాబ్ది ప్రగతి లక్ష్యాల్లో నిర్దేశించిన దానికన్నా అధికంగానే సాధించాయి. ఈ విధంగా లక్ష్యాలను అధిగమించడం ఎలా సాధ్యమైందన్న ఆలోచనకు ఇది దారితీస్తుంది. ఇదెంతో సులభసాధ్యమేనని అనిపించవచ్చుగానీ, కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ బహుముఖంగా చేసిన కృషి ఈ విజయాలకు మూలం. గర్భ సంబంధ ఆరోగ్య సంరక్షణ, కార్యక్రమ సంబంధిత అంశాలపై సొంతంగా చేయాల్సిన ఖర్చును తగ్గించే సరఫరా కారకాలు, గిరాకీ కారకాలు, లభ్యత కారకాలన్నిటి విషయంలోనూ మంత్రిత్వ శాఖ విశేషంగా కృషిచేసింది.

### గిరాకీని పెంచడం

అంటే సురక్షిత ప్రసవం, అత్యవసర ప్రసూతి సంరక్షణల కోసం గర్భిణులను ఆరోగ్య కేంద్రాలకు రప్పించడం లక్ష్యంగా ప్రభుత్వం 'జననీ సురక్ష యోజన' (JSY)ను ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద ఇప్పటిదాకా 1.04 కోట్ల మందికిపైగా గర్భిణులు ప్రయోజనం పొందారు. దీంతోపాటు ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రసవానికి వచ్చే గర్భిణుల కోసం 'జననీ–శిశు సురక్ష కార్యక్రమం' (JSSK) కూడా అమలు చేయబడింది. ఈ కార్యక్రమం కింద ప్రసవానికి ముందు ఉచిత వైద్య పరీక్షలుసహా ఉచితంగా మందులు, ఉచిత పౌష్టికాహారం, ఉచిత ప్రసవ సంరక్షణతోపాటు అవసరమైతే శస్త్రచికిత్సద్వారా బిడ్డను బయటకు తీయడం (సిజేరియన్ ఆపరేషన్), ఇంటినుంచి ఆస్పత్రికి–తిరిగి ఇంటిదాకా ఉచిత రవాణా సదుపాయం తదితరాలను కల్పించింది. అంతేకాకుండా అనారోగ్యం పాలైన శిశువులకు ఏడాదిపాటు ఇదే సదుపాయాలను అందుబాటు లోకి తెచ్చింది. జననీ సురక్ష కార్యక్రమం కింద 1.3 కోట్ల మందికిపైగా గర్భిణులు ఏటా లబ్ధి పొందుతున్నారు. ఉచిత ఫోన్ నంబరుతో గర్భిణులకు అత్యవసర చికిత్సలు, ఉన్నతస్థాయి ఆస్పత్రులకు తరలించడం కోసం 24,000 కు పైగా అంబులెన్స్ వాహనాలను ప్రభుత్వం సమకూర్చింది. ఇక సరఫరా విషయానికొస్తే... 'ప్రసూతి కేంద్రాల'లో పునరుత్పత్తి, ప్రసూతి, నవజాత–కౌమార శిశు ఆరోగ్య రక్షణ (RMNCH+A) వంటి సేవలను సమగ్రంగా అందించే సదుపాయాల కల్పనకు సమృద్ధిగా నిధులు కేటాయించబడ్డాయి. ఇలా 20,000కు పైగా ప్రసూతి కేంద్రాలను ప్రభుత్వం బలోపేతం చేసింది. వీటితోపాటు 2,200 ఆరోగ్య కేంద్రాలను అత్యవసర ప్రసూతి సంరక్షణ సేవలందించే తొలిదశ ఉన్నతస్థాయి ఆస్పత్రు (FRU)లుగా స్థాయి పెంచి, సదుపాయాలు కల్పించింది. దీనికి అదనంగా ప్రాణాపాయ పరిస్థితిని ఎదుర్కొనే బాలింతల కోసం 50 ఉన్నత / అత్యున్నత స్థాయి ప్రసూతి కేంద్రాలను ఏర్పాటు చేసింది.

### ఇక్కడితో ఆగిపోలేదు

ప్రజారోగ్య కేంద్రాలలో గర్భిణులతోపాటు పిల్లలకు అత్యాధునిక, అత్యుత్తమ నాణ్యతతో ఆరోగ్య సంరక్షణ కల్పించేందుకు 100/50/30 పడకలుగల మాతా–శిశు ఆరోగ్య విభాగాల (MCH)ను మంజూరు చేసింది. అలాగే 25 రాష్ట్రాల్లోని 590 ఆస్పత్రులలో ఎక్కువ పడకలు అవసరమైన కేంద్రాలకు 32వేల అదనపు పడకలను మంజూరు చేసింది. ఇక అవసరాలకు సరిపడా సురక్షిత రక్త–రక్త పదార్థాల

సరఫరా సదుపాయం కూడా మౌలిక సదుపాయాల కల్పనలో మరొక ముఖ్యాంశం. ఇందుకోసం 933 రక్తనిధి, 1,352 రక్తపదార్థ నిల్వ కేంద్రాలను ఏర్పాటు చేసింది. కేవలం మౌలిక వసతులే కాకుండా జాతీయ ఆరోగ్య కార్యక్రమం (ఎన్‌హెచ్‌ఎం) కింద 2.27 లక్షల మందికిపైగా డాక్టర్లు, ప్రత్యేక నిపుణులు, స్టాఫ్ నర్సులు, ఆయుష్ (AYUSH) సహా అర్థ-వైద్య నిపుణులు, సహాయక నర్సుల నియామకంద్వారా అదనపు మానవ వనరులను కూడా సమకూర్చింది. ఇళ్ల ముంగిట వైద్యసహాయ సేవలతో పాటు లభ్యత మెరుగు దిశగా దాదాపు 10 లక్షల మంది 'గుర్తింపు పొందిన సామాజిక ఆరోగ్య కార్యకర్త'ల (ASHA)ను నియమించింది. ఇలా మానవ వనరుల నియామకమే కాకుండా ఎంబీబీఎస్ చదివిన వైద్యుల పూర్తి సమర్థతను ప్రోది చేయడంద్వారా ప్రత్యేక నిపుణుల కొరతను భర్తీ చేసేందుకు వారిలో ప్రాణరక్షక అనస్తీషియా (LSAS), అత్యవసర ప్రసూతి సంరక్షణ-సిజేరియన్ శస్త్రచికిత్స (EmOC) వంటి నైపుణ్యాల మెరుగు కోసం సామర్థ్య పెంపు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఇప్పటివరకూ ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లోని 1,800 మంది వైద్యాధికారులకు సిజేరియన్ శస్త్రచికిత్సలో, మరో 2,200 మందికి ప్రాణరక్షక అనస్తీషియాలో శిక్షణ ఇప్పించింది. అలాగే ప్రసూతి కేంద్రాల పరిధిలోని సిబ్బంది నైపుణ్యం పెంపు నిమిత్తం 5 జాతీయ నైపుణ్య కేంద్రాలు, 54 నైపుణ్య మెరుగు కేంద్రాలను (వీటిద్వారా ఇప్పటివరకూ 10వేల మంది ఆరోగ్య సంరక్షణ సేవా ప్రదాతలు శిక్షణ పొందారు) ఏర్పాటు చేసింది.

**కార్యక్రమ నిర్వహణకు సంబంధించి**

పునరుత్పత్తి, ప్రసూతి, నవజాత-కౌమార శిశు ఆరోగ్య రక్షణ (RMNCH+A)పై 'వ్యూహాత్మక అనుసరణ పద్ధతి'లో జాతీయ ఆరోగ్య కార్యక్రమం కింద నిరంతర సంరక్షక పర్యవేక్షణ విధానాన్ని పాటిస్తోంది. తదనుగుణంగా ఆరోగ్య కేంద్రాలలో సేవా ప్రదాన కార్యకలాపాల సందర్భంగా గర్భస్థ, బాలింత దశల్లోని మహిళలుసహా కౌమార బాలికలకు ఇనుము, విటమిన్లతో కూడిన సూక్ష్మపోషకాలను అందజేసే కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ప్రతి నెల 9న ప్రసవపూర్వ దశలోని గర్భిణులకు నాణ్యమైన సంరక్షణ లక్ష్యంగా 'ప్రధానమంత్రి జననీ సురక్షిత్ మాతృత్వ అభియాన్' (PMSMA)ను ప్రభుత్వం 2016లో ప్రారంభించింది. దీనికింద ఇప్పటి దాకా 1.25 కోట్లమంది గర్భిణులకు ప్రసవపూర్వ వైద్య పరీక్షలు నిర్వహించబడ్డాయి. ఇక ఆరోగ్య సంరక్షణకు సమాచార సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడిస్తూ మాతా-శిశు అనుగమన వ్యవస్థ (Mother and Child Tracking System - MCTS), మాతాశిశు అనుగమన సదుపాయ కేంద్రాల (Mother and Child Tracking Facilitation Centre - MCTFC))ను కూడా ప్రారంభించారు. ప్రతి గర్భిణి/బాలింత, శిశువుల ఆరోగ్య పరిస్థితిపై సకాల పర్యవేక్షణ, నాణ్యమైన సేవల దిశగా పేరు, టెలిఫోన్, చిరునామా ఆధారిత ఇంటర్నెట్ సౌకర్యంగల వ్యవస్థ (దీనిద్వారా ఇప్పటిదాకా 13.54 కోట్ల మందికి పైగా గర్భిణులు, 11.7 కోట్లమంది పిల్లలకు ప్రయోజనం కలిగింది)ను ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమం కింద ప్రసవపూర్వ, జననీ సురక్ష యోజన, టీకాల కార్యక్రమం వంటి వాటి ద్వారానూ లబ్ధిదారులు ప్రయోజనం పొందారు.

ఆరోగ్య మంత్రిత్వ శాఖ విజయాలకు సంబంధించి పైన పేర్కొన్న అంశాలన్నీ అత్యంత సమగ్రమైనవే అయినప్పటికీ ఇందుకు ప్రధానంగా దోహదపడిన అంశం మరొకటుంది. అదేమిటంటే... ప్రసూతి మరణాల నిష్పత్తి తగ్గింపు కృషిలో రాష్ట్రాలు, ప్రగతి భాగస్వాములతో మంత్రిత్వ శాఖకుగల సంయుక్త భాగస్వామ్యం. ప్రత్యేకించి ఆరోగ్యసేవా ప్రదానకర్తలు, క్షేత్రస్థాయిలోని గర్భిణులకు చేరువలోగల ముందువరుసలోని ఆరోగ్య కార్యకర్తల సమష్టి కృషి లేనిదే ఈ విజయాలు సాధ్యమయ్యేవి కావనడంలో అతిశయోక్తి లేదు. ప్రసూతి మరణాల నిష్పత్తి తగ్గింపునకు సంబంధిత సుస్థిర ప్రగతి లక్ష్యాల సాధనకు అంతర్జాతీయంగా నిర్దేశించిన గడువు 2030 కాగా, ఆ లోగానే మన దేశం దీన్ని అధిగమిస్తుందనడంలో సందేహం లేదు. ఆ మేరకు భారతదేశం విజయపథంలో నడవాలంటే తమకు మాత్రమే ప్రత్యేకంగా ఎదురయ్యే సవాళ్లను సమర్థంగా పరిష్కరించడంపై రాష్ట్రాలు శ్రద్ధ పెట్టాల్సి ఉంటుంది. దేశంలోని ప్రతి రాష్ట్రం దానికదే ఒక దేశంతో సమానమనే మాట మనం తరచూ వింటుంటాం. ఈ నేపథ్యంలో సంబంధిత ప్రాంతీయ వైవిధ్యాలను గుర్తించి తదనుగుణంగా వ్యవహరించడంద్వారా మనం అదనంగా మరికొందరు తల్లుల జీవితాలకు రక్షణనివ్వగలం. ■

## యోజన చందాదారులకు సూచన:

పోస్టులో పంపిన యోజన మాసపత్రిక అందడంలేదని పలువురు చందా దారులు ఫిర్యాదు చేస్తున్నారు. వీరందరికీ మనవి ఏమంటే, ప్రతినెలా రెండు, మూడు తేదీలలో కచ్చితంగా కాపీలను పోస్టు చేస్తాము. అయితే, ప్రతులు ఆర్డినరీ పోస్టులో వెళతాయి కనుక, ఒక్కొక్క సారి అందకపోయే అవకాశముంది. దీనికి యోజన బాధ్యతవహించదు. నెలకు ఒక ప్రతి అందకపోతే మరొకటి, మరొకటి పంపడానికి పాలనాపరమైన ఆటంకాలున్నాయి. ఒకవేళ రిజిష్టర్ పోస్టులో కావాలంటే, మామూలు ప్రతి ఒక్కింటికి రూ. 52/- లు, ప్రత్యేక సంచికకు రూ. 57/- లు చందాదారులు అదనంగా ముందుగా చెల్లించాల్సి ఉంటుంది. గమనించగలరు.

**- సీనియర్ ఎడిటర్**

# "హరిత హారం" వైపు నాలుగడుగులు

ప్రస్తుతం భారతదేశ వాతావరణ పరిస్థితులు అగమ్యగోచరంగా ఉన్నాయి. ఏ ఋతువు ఏ కాలంలో కరుణిస్తుందో చెప్పలేని పరిస్థితులు వచ్చేశాయి. దీనికంతటికి కారణం మానవాళి అందరూ ప్రకృతి సహజంగా, వ్యవహరించక పోవడమే. ఆధునిక యుగం వైపు అడుగులు వేస్తూ, పురాతన మూలాలను మర్చిపోతున్నాం. ప్రపంచ వ్యాప్తంగా జనాభా పెరిగిపోతున్నది. మన భారత దేశంలో జనాభా మరీ ఎక్కువ అనేది, అందరికీ తెలిసిన అంశమే. ఈ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రాకృతిక వనరులు పెరగడం లేదు. ముఖ్యంగా పచ్చదనం తరిగిపోతూ, భూవాతావరణం వేడెక్కి పోతున్నది. ఫలితంగా అనేక రకాల ప్రాకృతిక వైకల్యాలను ఎదుర్కోవలసి వస్తున్నది. మరీ ముఖ్యంగా వర్షాభావ పరిస్థితులను ఎదుర్కోవడంతో ఆ ప్రభావం ఆహారోత్పత్తులపై మాత్రమే కాకుండా, భూతాపం పెరిగిపోవడానికి కూడా కారణంగా మవుతున్నది. కొన్ని సర్వేల ప్రకారం గడిచిన 5 వేల సంవత్సరాల్లో ఎంత అభివృద్ధి, పట్టణీకరణ జరిగిందో, రాబోయే 50 సంవత్సరాల్లో అంతే స్థాయి పట్టణీకరణ జరుగనున్నది. పట్టణీకరణతో ముందుగా దెబ్బతినేది పచ్చదనం. పచ్చదనాన్ని పెంచుతూ, అటవీ సంరక్షణ చేపడుతూ, భావి తరాలకు కాలుష్య రహిత వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతోనే తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తున్నది.

ఇటువంటి పరిస్థితులను ముందు నుండే సంపూర్ణంగా అవలోకనం చేసుకొని వున్న తెలంగాణ ప్రభుత్వం, "హరిత హారం" కార్యక్రమాన్ని ప్రారంభించింది. తెలంగాణ అంతటా 33 శాతం పచ్చదనం పరిడవిల్లాలని ప్రగాఢంగా కోరుకుంటున్నది కాబట్టే ఏ యేటికాయేడు హరిత హారం కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయిస్తూ వెళుతున్నది. ఈ సారి వర్షాలు ఆశాజనకంగా వుండడంతో జులై మాసాంతం నుండి ప్రారంభం కానున్న హరిత హారానికీ ఆ తరువాత హరితహారాలకు ఏడాదికి వంద కోట్ల మొక్కలు నాటి, వాటిని పరిరక్షించే విధంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇంత పెద్ద మొత్తంలో మొక్కలు సిద్ధం చేయడానికి వీలుగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నర్సరీల సంఖ్యను పెంచడంతోపాటు, అడవుల పునరుద్ధరణ, సామాజిక అడవుల పెంపకంతో పాటు పండ్ల చెట్ల పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వడం అవసరం.

"సంపద సృష్టించడంతో పాటు భావితరాల ఉజ్వల భవిష్యత్తుకు హామీ ఉండాలంటే మంచి వాతావరణం చాలా ముఖ్యం. కాలుష్య వాతావరణంలో మనిషి మనుగడ సాధ్యం కాదు. కాబట్టి పర్యావరణ సమతుల్యానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం శాస్త్రీయ దృక్పథం కలిగిన మనుషులు చేసేపని. ఇప్పుడు అడవుల శాతం తక్కువగా వుంది. ఇది పెరుగకుంటే మానవాళి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుంది. కాబట్టి మిషన్ మోడ్ లో పనిచేసి తెలంగాణలో అడవుల శాతం పెంచాలి. తెలంగాణ లోని మొత్తం భూభాగంలో 24 శాతం అటవీ భూములున్నాయి. కానీ అడవులు మాత్రం 12 శాతం లోపు ఉన్నాయి. కనీసం 33 శాతం గ్రీన్ కవర్ ఉండేలా చెట్ల పెంపకం జరగాలి" అని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ ఏడాది హరిత హారం కార్యక్రమానికి కావాల్సిన నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇందుకోసం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (నరేగా) నిధులను కూడా ఉపయోగించుకోవాలి" అని ముఖ్యమంత్రి చెప్పారు.

''మొక్కలు నాటడం, వాటిని పెంచడం కేవలం ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే అని భావించకుండా, ఇది ఒక ప్రజా ఉద్యమంగా సాగాలి. అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములను చేయాలి. పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమం నిర్వహించాలి. విద్యా సంస్థల్లో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి, హరిత హారం పై అవగాహన పెంచే ప్రయత్నాలు చేయాలి" అని సీఎం కోరారు.


కేవలం మొక్కలు నాటడం ఒక్కటే కాకుండా "హైదరాబాద్‌తో పాటు అన్ని నగరాలు, పట్టణాల్లో చెరువుల పరిరక్షణ పై శ్రద్ధ వహించాలి. మురికి కాల్వలు చెరువులో కలవకుండా మళ్లింపు కాల్వలు నిర్మించాలి. సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలి. చెరువులను శుభ్రంగా, చెరువుల చుట్టూ పచ్చగా ఉండే విధంగా క్లీన్ అండ్ గ్రీన్ నిర్వహించాలి" అని ముఖ్యమంత్రి చెప్పారు. ■

తెలంగాణ రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ సౌజన్యంతో....

**ఆగస్టు 23న 'ఆంధ్రకేసరి' టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా**

# గ్రామస్వరాజ్యం - సర్వతోముఖాభివృద్ధి

**- టంగుటూరి శ్రీరామ్**



**భారత గ్రామీణ ఆర్థికాభివృద్ధిలో వ్యవసాయం తరువాత ఖాదీ ప్రధాన పాత్ర వహిస్తుందని ప్రకాశంగారి అకుంఠిత విశ్వాసం. మద్రాస్ రెవెన్యూ మంత్రిగా, మద్రాస్ ప్రీమియర్‌గా ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా ఖాదీ స్కీములను అంచెలవారీగా ప్రవేశ పెట్టాలనుకున్నారు. సుమారు 17 నీటి పారుదల పథకాలను ఆమోందిచారు. బియ్యం మిల్లుదార్ల నుంచి రైతులకు రక్షణ కోసం ప్రోత్సాహక బోనస్ పథకాన్ని ప్రత్యేకంగా ప్రవేశపెట్టారు. భారత దేశంలోని ప్రకృతి వైద్యం మీద నమ్మకంతో ఆయుర్వేద, పశు వైద్యశాలలను ప్రోత్సహించారు.**

భారత దేశం ప్రధానంగా వ్యవసాయదేశం ఈ రోజుకి కూడా 60 శాతానికి పైగా జనాభా గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్నది. వ్యవసాయం మన దేశానికి వెన్నుముక, గ్రామాలు, పల్లెలు భరతమాత పట్టుకొమ్మలు. స్వాతంత్రం సంపా దించుకున్న తరువాత "గ్రామస్వరాజ్యం" సాధించడమే లక్ష్యంగా పెట్టుకోవాలన్నది ప్రకాశం పంతులుగారి అభిప్రాయం. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశ ప్రగతి సాధ్యం. దానికి గ్రామస్వరాజ్యమే మార్గం అని సూచించారు. ఈ ఆశయ సిద్ధి కోసం ఆంధ్రకేసరి పదవిలో ఉన్నా. లేకున్న గాంధీగారి కలలైన గ్రామ స్వరాజ్యం కోసం నిర్విరామ కృషి జరుపుతూ అనేక ప్రజాసంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారు. ఆ పథకాలు సత్ఫలితాలు చూపించడంతో ప్రభుత్వం వాటి ఆధారంగా చాలా కొత్త పథకాలను ప్రవేశపెట్టింది. గ్రామ పంచాయితీలు, బ్లాక్ డెవెలప్‌మెంట్ స్కీమ్‌లు, గ్రామ స్వయం పోషక పథకాలు మొదలైనవి రూపాం తరాలు చెందిన ఆనాటి ప్రకాశం గారి అభివృద్ధి పథకాలు అని చెప్పవచ్చు. దేశ స్వాతంత్ర్యం కోసం, స్వపరిపాలన కోసం, స్వరాష్ట్రం కోసం ఆంధ్రకేసరి చూపిన ధైర్యసాహసాలు, చేసిన త్యాగాలు మనందరికి తెలుసు. సుపరిపాలన చేయడంలో దక్షిణాదిన పంతులుగారు – రెవెన్యూ మంత్రిగా, మద్రాస్ ప్రధానిగా, ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రిగా వారి పాత్ర, కృషి తెలుసు కుందాం. ఆచరిద్దాం.

అపరిమితమైన కాగితపు కరెన్సీ చెలామణీ వలన గ్రామజీవితాలను గొడ్డలిపెట్టవుతుందని, భాగ్యవంతులు మరింత భాగ్యవంతులవుతారని, పేదలు మరింత పేదలవుతారని హెచ్చరించారు. బ్రిటీష్ పాలనలో మనదేశంలో నెలకొల్పిన ఇంపీరియల్ బ్యాంకులు, దేశంలో భారీ పెట్టుబడి దారులు సంపన్నులు డైరెక్టర్లుగా ఉండి స్థాపించిన లిమిటెడ్ కంపెనీలు పారిశ్రామిక వ్యాపార, దళారీ దిగ్గజాలకే ఉపయోగపడినవే కానీ సామాన్య గ్రామీణ ప్రజకు, వ్యవసాయాభివృద్ధికి చిన్న కుటీర, గ్రామీణ పరిశ్రమలకు ఏ విధంగాను పనికి రాలేదని ప్రకాశంగారు అంకెల విధానాలతో స్పష్టపరిచారు.

అధికార కేంద్రీకరణ సిద్ధాంతాన్ని ప్రకాశం రాజమహేంద్రవరం నగర మునిసిపాలిటీ ఛైర్మెన్ అయినప్పటి నుంచి (1903 నుండి) కూడా వ్యతిరేకించారు. అధికార వికేంద్రీకరణకు పదవిలో ఉన్నా లేకున్నా తనవంతు ధర్మంగా అహర్నిశలు పాటుపడ్డారు. సర్వదా గ్రామస్వరాజ్యం కోసం కలలు కన్నారు. ఏ కొద్ది మంది చేతుల్లోనే ఉండే అధికారాన్ని ప్రజలకు మార్చేసి గ్రామం మీద వచ్చే రెవెన్యూలోని ఆదాయంలో ఒక భాగం ఆ గ్రామస్తులకే ఇచ్చి,

అధ్యక్షులు, ప్రకాశం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డవలప్‌మెంట్ స్టడీస్, విజయవాడ.
E-mail : tanguturi01@gmail.com

వారి చేతనే గ్రామ స్వరాజ్యం నడపడమే "వికేంద్రీకరణ" విధానమని ఆయన తెలిపారు.

1942 ఫిబ్రవరి 7న తన సొంత వార పత్రిక "గ్రామస్వరాజ్య" సంపాదకీయంలోనే ఆయన దూరదృష్టి, ప్రజాసేవ ఏపాటిదో బోధపడుతుంది.

"ఇంగ్లీష్ ప్రభుత్వము వచ్చిన తరువాత కోర్టులు, స్కూళ్ళు, కాలేజీలు స్థాపింపబడ్డాయి. శాసన సభలు ఏర్పాటయ్యాయి. వీటి అన్నిటి వల్ల గ్రామ ప్రజలు పూర్వకాలంలో యుండే పంచాయితీ కోర్టులు, గ్రామ పాఠశాలలు, గ్రామ సావళ్ళు అన్నికూడా వారి చేతులనుండి పోయినవి. గ్రామసంస్థలు నశించిపోయి, గ్రామస్తులు కాలేజీలకు బయట ఊళ్ళకు పోయి అప్పుల పాలైపోయినారు. ఒక యెత్తు కోర్టుల ప్లీడర్ల, కాలేజీల దళారీల ఖర్చులు మరోయెత్తు సర్కారు విధించే పన్నులభారం, రైతులు కృంగి, కూలి పోయారు. ప్రజలు తమ ఊళ్ళలో కూరగాయలు పండించుకునే అవకాశమున్నా పట్టణాలకు పోయి కూరగాయలు, పాడి పంటలున్నా వారి పిల్లలకోసమై పాలు, నెయ్యి, వెన్న, నూనే మొదలైన నిత్యావసర సరుకులు కూడా కొనుక్కోవలసిన దుస్థితి ఏర్పడుతున్నాయి. మరో మాటలో గ్రామాలు తమ స్వరాజ్యాన్ని పోగొట్టుకుంటున్నాయి..... స్వయం పోషక సిద్ధాంతముతో కూడు, గుడ్డ, గోడు మాత్రమే కాదు ఇతర అన్ని విషయములలోనూ, అంటే చదువు, తగవుల పరిష్కారము, వ్యవసాయము, పరిశ్రమలు, చిల్లర చితక వ్యాపారాలు అన్నినూ అక్కడే సంతృప్తిగా జరుగును. ఇటువంటి ఆశయం కోసం గ్రామం పునర్నిర్మాణము చేయవలెను". (గ్రామస్వరాజ్య పత్రిక, – టంగుటూరి ప్రకాశం).

భారత గ్రామీణ ఆర్థికాభివృద్ధిలో వ్యవసాయం తరువాత ఖాదీ ప్రధాన పాత్ర వహిస్తుందని ప్రకాశంగారి అకుంఠిత విశ్వాసం. మద్రాస్ రెవెన్యూ మంత్రిగా, మద్రాస్ ప్రీమియర్‌గా ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా ఖాదీ స్కీములను అంచెలవారీగా ప్రవేశ పెట్టాలనుకున్నారు. సుమారు 17 నీటి పారుదల పథకాలను ఆమోదించారు. బియ్యం మిల్లుదార్ల నుంచి రైతులకు రక్షణ కోసం ప్రోత్సాహక బోనస్ పథకాన్ని ప్రత్యేకంగా ప్రవేశపెట్టారు. భారత దేశంలోని ప్రకృతి వైద్యం మీద నమ్మకంతో ఆయుర్వేద, పశువైద్యశాలలను ప్రోత్సహించారు. వెంకటేశ్వర విశ్వవిద్యాలయం స్థాపనకు ఆయన ఆద్యుడు, ప్రత్యేక హైకోర్టు ఏర్పాటుకు ఆయనే మూల పురుషుడు.

క్షణికావేశాలకులోనై నేరాలు చేసివారికి, నేరము నిరూపించకుండా జైళ్ళలో మగ్గుతున్న ముద్దాయిలకు మరో అవకాశాన్ని కలిగించి సామాన్య జనజీవన స్రవంతిలో తీసుకొని వచ్చేందుకుగాను ఆంధ్రరాష్ట్ర అవతరణ సందర్భంలో సుమారు 2,000 మంది ఖైదీలకు క్షమాభిక్షపెట్టి విడుదల చేశారు. మానవ మనస్తత్వ పరిశోధనలో ఈ చర్యను సాహసోపేత చర్యగా శాస్త్రజ్ఞులు సైతం నమోదు చేశారు. ■


**యోజన**

**సెప్టెంబర్, 2018 ప్రత్యేక సంచిక**

**ఉపాధి - స్వయంఉపాధి**


## గమనిక

**వ్యాసకర్తలకు సూచన** యోజన మాసపత్రికకు వ్యాసాలు పంపేవారు తమ వ్యాసం సాఫ్ట్ కాపీని పేజిమేకర్ 6.5 లేదా 7 మరియు "అను" 7 ఫాంట్‌లో, వర్డ్‌లోనూ పంపాలి. వ్రాతప్రతిని కూడ హామీ పత్రంతో కలిపి పోస్టుద్వారా పంపాలి. హామీ పత్రంలో ఇది తమ స్వంత రచన అనీ, దేనికీ అనువాదం, అనుసరణ కాదనీ, మరే పత్రికకూ పంపలేదనీ, ఇంతకుముందు పుస్తకంగా ముద్రించలేదని పేర్కొనాలి. రచనలు ప్రతి నెలా 15వ తేదీ లోపు మాకు చేరాలి. ప్రచురణకు నోచుకోని రచనలు తిరిగి పంపబడవు. దీనిపై ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలకూ చోటులేదు. ఏ నెలకైనా సంబంధించిన అంశం (Topic of the month) పైనే వ్యాసాలు పంపాలి గమనించగలరు. వ్యాసాలను పంపేవారు ఏ నెలకానెల ఇచ్చే ప్రత్యేక అంశంపైననే 5వ తారీఖులోపు నాలుగు వాక్యాల అవరణం పంపాలి.


యోజన తెలుగు మాసపత్రిక, 205, రెండవ అంతస్తు, సి.జి.ఓ. టవర్స్, కవాడిగూడ, హైదరాబాద్ – 500 080.

E-mail: yojana_telugu@yahoo.co.in - yojana.telugu@nic.in

# గ్రామీణ రైతాంగ వికాసానికి ప్రభుత్వ పథకాలు

- ఎం. కృష్ణ ఆదిత్య



**ప్రభుత్వం దేశంలోని అన్ని మార్కెట్లను ఒకే తాటి కిందికి తెచ్చింది. ధర విషయంలో రైతులు మోసపోకుండా పంట ఉత్పత్తులను అమ్ముకునేలా నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్ (ఈ-నామ్) విధానాన్ని కేంద్రం అమల్లోకి తెచ్చింది. కొత్తగా అమల్లోకి వచ్చిన ఈ-నామ్ విధానంతో దేశవ్యాప్తంగా ఒకే రకమైన మార్కెటింగ్ వ్యవస్థ అందుబాటులోకి వచ్చింది. దీని వల్ల కొనుగోలుదారుల మధ్య పోటీతత్వం పెరిగి అంతిమంగా రైతుకు లాభం జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈ జాతీయ మార్కెటింగ్ విధానంలో దేశవ్యాప్తంగా 585 మార్కెట్లను ఎంపిక చేశారు.**

కోట్లాదిమంది జీవనోపాధికి మూలమైన వ్యవసాయ రంగం అనేక సమస్యలతో సతమతమవుతున్నది. వ్యవసాయమంటేనే విష వలయంగా మారిపోయింది. ఆహారోత్పత్తులలో మన దేశం ఒకప్పుడు గర్వించదగ్గ స్థానంలో ఉండేది. కానీ కాలానుగుణంగా వస్తున్న పరిణామాల నేపథ్యంలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. దేశంలో ఇప్పటికీ మూడింట రెండొంతుల మంది ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో జీవిస్తున్నారు. కానీ ఈ రైతాంగమంతా గత్యంతరం లేని పరిస్థితుల్లో వ్యవసాయాన్ని వీడుతున్న దుస్థితి ఉన్నది. వ్యవసాయరంగం పట్ల పాలకుల నిర్లక్ష్యం కారణంగా రైతులంతా వ్యవసాయాన్ని వదిలి పట్టణాలకు వలస వెళ్తున్నారు.

పశ్చిమ దేశాలతో పోలిస్తే మన దేశంలో వ్యవసాయమే ఉపాధిగా ఉన్నవారి సంఖ్య అధికం. కానీ మన దేశీయ ఆర్థిక వ్యవస్థలో జాతీయ ఆదాయంలో వ్యవసాయం వాటా తగ్గిపోతోంది. ఫలితంగా వ్యవసాయంపై ఆధారపడే జనాభా ఎక్కువ, దానిపై వస్తున్న ఆదాయం తక్కువై వ్యవసాయం నష్టదాయకమైన ఆర్థిక కార్యకలాపంగా మారింది.

హరిత విప్లవ సమయంలో ఆహారోత్పత్తి గణనీయంగా పెరిగింది. కానీ తదనంతర కాలంలో ఇందులో వృద్ధి రేటు నిలిచిపోయింది. ఫలితంగా తలసరి ఆహారోత్పత్తి రేటు కూడా ఆశించిన స్థాయిలో పెరగలేదు. వ్యవసాయ అనుబంధ రంగాలు విస్తరించినా వ్యవసాయ వృద్ధిరేటులో మాత్రం ఆశించిన స్థాయిలో పెరుగుదల నమోదు కాలేదు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కొరత, తక్కువ ఉత్పాదకత, క్షేత్రస్థాయి ప్రణాళికల్లో లోపాలు, మార్కెటింగ్ సదుపాయాలు, వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేకపోవడం, నీటి కొరత లాంటి సమస్యలు వ్యవసాయ రంగాన్ని వేధిస్తున్నాయి. అధిక ద్రవ్యోల్బణం వల్ల వ్యవసాయ రంగంలో కూడా ఉత్పత్తి ఖర్చులు గణనీయంగా పెరిగాయి. ఈ పరిణామం వ్యవసాయ ఆర్థిక వ్యవస్థలో ప్రతికూలత చూపింది.

## గ్రామీణ ఆర్థిక వ్యవస్థ - వ్యవసాయ రంగ ప్రభావం

జాతీయ నమూనా సర్వే సంస్థ అంచనాల ప్రకారం భారత్‌లో 57.8 శాతం గ్రామీణ కుటుంబాలు వ్యవసాయ, సంబంధిత రంగాల్లో పనిచేస్తున్నారు. అయితే గ్రామీణ వ్యవసాయ సంక్షోభం కారణంగా చాలా మంది వ్యవసాయేతర కార్యకలాపాలవైపు దృష్టి సారిస్తున్నారు. నిజానికి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ

---

సీనియర్ జర్నలిస్టు, హైదరాబాద్.
E-mail : aditya.mudumbai@gmail.com

ఫలవంతంగా ఉండాలంటే, సేద్యం బాగుండాలి. వ్యవసాయం నుంచి చక్కటి ఆదాయం పొందుతూ వస్తు, సేవలను ఇబ్బంది లేకుండా కొనుగోలు చేయగల వాతావరణం ఏర్పడాలి. అప్పుడే గ్రామీణ ప్రాంతాల్లో డిమాండ్ పెరిగి దేశంలో వస్తు సేవల కొనుగోళ్లు ఊపందు కుంటాయి. అయితే జాతీయ ఆదాయంలో గ్రామీణ ఆర్థికం వాటా కేవలం 46 శాతమే కావడం ఆందోళన కలిగించే అంశం. కాగా దేశంలోని 68.8 శాతం మంది జీవనానికి పల్లెలే ఆధారంగా నిలుస్తు న్నాయి.

ఏటా లక్షలాదిమంది వ్యవసాయాన్ని వదిలిపెడుతున్నారు. పట్టణాలకు ఉపాధికోసం వెళ్లి నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. ప్రతి నిమిషానికి ముప్పై మంది గ్రామాలను వదిలి పట్టణాలకు వెళ్తున్నారని ఒక స్వచ్ఛంద సంస్థ చేసిన సర్వేలో తేలింది . 2001-2011 మధ్య కాలంలో దాదాపు 70 లక్షల మందికి పైగా రైతులు పట్టణాలకు వలస వెళ్లారు. పంటలు ఎండిపోవడం, వృథాగా ఉన్న పశువులు, తీసుకున్న లోన్లు తిరిగి చెల్లించలేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వలస తీవ్రతకు ఇది నిదర్శనం.

## వ్యవసాయ సంక్షోభం - పరిష్కార మార్గాలు

రైతు ఆదాయం 2022నాటికి రెట్టింపు చేస్తామంటున్న ప్రభుత్వం- ఆ లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొనే 2017-18, 2018-19 బడ్జెట్‌లలో సింహభాగం కేటాయింపులు జరిపింది. పంటల సాగు ద్వారా రైతుకు వస్తున్న ఆదాయం, మొత్తం ఆదాయంలో 40 శాతమేనని, 60 శాతానికి పైగా ఆదాయం వ్యవసాయేతర పనుల ద్వారా వస్తోందని జాతీయ నమూనా సర్వేలో వెల్లడైంది. ఈ నేపథ్యంలో గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, గ్రామీణాభివృద్ధి, పాడి పరిశ్రమ, ఉపాధి హామీ, సాగునీటి ప్రాజెక్టులు, పంటల బీమా, విద్యుదీకరణ, వ్యవసాయంతో ఉపాధి హామీ అనుసంధానం వంటి వాటికి తగినన్ని కేటాయింపులు జరిగాయి.

మిగతా రంగాలతో సమానంగా గౌరవప్రదమైన, ఆశాజనకమైన రంగంగా వ్యవసాయాన్ని తీర్చిదిద్దాలంటే, తగినంత ఆర్థిక మద్దతు అవసరం. ఈ దృష్ట్యా గత బడ్జెట్లకు భిన్నంగా కేంద్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి అధిక ప్రాధాన్యమివ్వడం హర్షించదగినది. రైతుల ఆర్థిక, సామాజిక, సంప్రదాయ జీవనం గ్రామాలతోనే ముడివడి ఉంది. గ్రామీణాభివృద్ధి- రైతాంగ అభివృద్ధి పరస్పర ఆధారితం. 2017-18 బడ్జెట్‌లో గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ, అనుబంధ రంగాలకు 24 శాతం నిధులు అదనంగా (రూ. 1.87 లక్షల కోట్లు) కేటాయించారు. ఇక 2018-19 బడ్జెట్‌లో వరి తదితర ఖరీఫ్ పంటలకు ఉత్పత్తి వ్యయం కన్నా 50 శాతం అధికంగా మద్దతుధర కల్పించేం దుకు చర్యలు చేపట్టేందుకు కేంద్రం ముందుకు వచ్చింది. అలాగే ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 11 లక్షల కోట్లు పంట రుణాలు ఇచ్చేందుకు కేంద్రం ముందుకు వచ్చింది. 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెండింతలు చేయడమే లక్ష్యంగా వ్యవసాయ శాఖ బడ్జెట్ కేటాయింపులను 13 శాతం అధికంగా అంటే రూ. 58,080 కోట్లకు పెంచారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనకు ఈ ఆర్థిక సంవత్సరం రూ. 13,000 కోట్లు కేటాయించారు.

## వ్యవసాయ సంక్షోభ నివారణకు కేంద్రం చర్యలు

1. రైతులకు వచ్చే ఆర్థిక సంవత్సరంలో రూ. 11 లక్షల కోట్ల మేర పంట రుణాల మంజూరు లక్ష్యం. గత ఆర్థిక సంవత్సరం కంటే ఇది రూ.లక్ష కోట్లు అదనం.
2. ఒక్కో జిల్లా పరిధిలో ఒక్కో తరహా పంట పండించేలా 'క్లస్టర్'ఆధారిత వ్యవసాయ ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు చర్యలు. ఇందుకోసం ప్రస్తుత పథకాల్లో మార్పులు చేర్పులు.
3. మత్స్య పరిశ్రమ, పశువుల పెంపకానికి మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ. 10,000 కోట్లతో ఇన్‌ఫ్రా ఫండ్ ఏర్పాటు.
4. జాతీయ వెదురు మిషన్‌కు రూ. 1,290 కోట్లు.. ఔషధ, సుగంధ ద్రవ్యాల మొక్కల పెంపకానికి రూ. 200 కోట్లు.
5. ఈ-నామ్ (జాతీయ వ్యవసాయ మార్కెట్) కింద ఈ ఏడాది మార్చి నాటికి దేశవ్యాప్తంగా ఉన్న మార్కెట్ల అనుసంధానం.
6. దేశవ్యాప్తంగా మెగా ఫుడ్‌పార్కుల ఏర్పాటు. ప్రస్తుతమున్న 42 మెగా ఫుడ్‌పార్కుల్లో అత్యాధునిక సదుపాయాల కల్పనకు చర్యలు. శీతల గిడ్డంగుల నిర్మాణం. 'ప్రధాన మంత్రి కిసాన్ సంపద యోజన' కింద రూ. 1,313 కోట్లు కేటాయింపు.
7. వ్యవసాయ మార్కెట్లలో మౌలిక సదుపాయాల కల్పనకు ఇన్‌ఫ్రా ఫండ్ కింద రూ. 2,000 కోట్లు కేటాయింపు. దేశవ్యాప్తంగా 22 వేల సంతలను గ్రామీణ వ్యవసాయ మార్కెట్లుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు.
8. వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్‌కు నిధులు అందించేందుకు ప్రత్యేకంగా 'ఆగ్రో-ప్రాసెసింగ్ ఫైనాన్షియల్'సంస్థల ఏర్పాటు.
9. మత్స్య పరిశ్రమ, పశువుల పెంపకం చేపట్టే రైతులకు కూడా కిసాన్ క్రెడిట్ కార్డుల మంజూరు.

## భూ ఆరోగ్య కార్డుల జారీ

భూ ఆరోగ్య కార్డును 2015 ఫిబ్రవరి 15న కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పథకం కింద దేశం లోని అన్ని భూ కమతాలకు ప్రతి రెండేళ్ళకొకసారి నేల ఆరోగ్య కార్డును ఇస్తారు. 2020 నాటికి వ్యవసాయ రంగంలో పెట్టుబడి తగ్గించి దిగుబడి పెంచాలనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి. భూసార పరీక్షలను తప్పనిసరి చేస్తు ప్రభుత్వం రైతులకు హెల్తుకార్డులను అందజేయాలని నిర్ణయించింది. విత్తనం నుంచి పంట కోసే వరకు పెట్టే పెట్టుబడి తగ్గించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. హెల్తు కార్డుల్లో ఉన్న వివరాల ఆధారంగానే రైతులు సాగు చేసిన పంటలకు

ఏదైనా తెగులు సోకినప్పుడు సంబంధిత అధికారులు ఆయా భూముల్లో ఏయే ఎరువులు వాడాలనేది తెలియజేస్తారు. వ్యవసాయ విస్తరణ అధికారులు సైతం మండలాల్లో రైతుల వారీగా వివరాలు రికార్డుల్లో రాస్తున్నారు. దీనిని బట్టి ప్రతి రైతుకు హెల్తుకార్డు అందజేసేలా వారు చర్యలు తీసుకుంటున్నారు.

**ప్రధానమంత్రి కృషి సించాయి యోజన :**

కేంద్ర ప్రభుత్వం రూ.50 వేల కోట్ల వ్యయంతో బృహత్తర నీటిపారుదల పథకానికి ఆమోదం తెలిపింది. దీనికి 'ప్రధానమంత్రి కృషి సించాయి యోజన' (పీఎంకేఎస్‌వై)గా పేరు పెట్టారు. వ్యవసాయ రంగానికి సమృద్ధిగా నీటి సరఫరాతోపాటు వాటిని సమర్థంగా ఉపయోగించడం, వృథాను అరికట్టడానికి అమిత ప్రాధాన్యం ఇవ్వడం ఇందులోని ప్రధానాంశాలు. ఇందులో భాగంగా నీటి పొదుపుపై రైతులకు అవగాహన కల్పిస్తారు. తగిన సమయంలో తగినంత నీరు అందించే (ప్రిసిషన్ ఇరిగేషన్) విధానం ప్రవేశపెట్టారు. అలాగే మున్సిపల్ నీటిని శుద్ధీకరించి సాగు అవసరాలకు వాడుకోవడంపై సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తారు. నీటిని పెద్ద ఎత్తున నిల్వ చేసే ఉద్యమంలో అన్ని శాఖలు, విభాగాలు, సంస్థలు, పరిశోధన, ఆర్థిక సంస్థలను భాగస్తులను చేస్తారు. నీటిని పునర్వినియోగానికి అనువుగా తీర్చిదిద్దేలా ప్రోత్సహిస్తారు.

**సత్ఫలితాలు ఇస్తున్న వేప పూత యూరియా విధానం**

దేశంలో వేప పూత యూరియా వినియోగం రైతులకు మేలు చేస్తోంది. ఇన్నాళ్లూ రైతులకు సబ్సిడీపై సరఫరా చేస్తున్న యూరియాను పాల కల్తీ మొదలుకుని.. పారిశ్రామిక అవసరాల వరకు పక్కదారి పట్టిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో భూ సారాన్ని కాపాడుతూ దిగుబడులు పెంచే లక్ష్యంతో.. వ్యవసాయ అవసరాలకు వేప పూత ఉన్న యూరియా (ఎన్‌సీయూ) సరఫరాను 2015 నవంబర్ నుంచి కేంద్ర ప్రభుత్వం తప్పనిసరి చేసింది. తద్వారా అక్రమ వ్యాపారాలకు యూరియాను ముడి సరుకుగా వినియోగిస్తున్న అక్రమార్కులకు కళ్లెం వేయొచ్చని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. యూరియాను ముడి సరుకుగా వినియోగించుకుని 55 రకాలైన ఇతరత్రా రసాయన ఉత్పత్తులను తయారు చేసే వీలుంది. దీనిని ఆసరాగా చేసుకుని.. పారిశ్రామిక అవసరాలకు యూరియా తయారీ కంపెనీల నుంచి నేరుగా కొనుగోలు చేయాల్సిన రసాయన కంపెనీలు సబ్సిడీ యూరియాను పక్కదారి పట్టిస్తున్నాయి. దీంతో దేశవ్యాప్తంగా ఏటా సుమారు 50 లక్షల టన్నుల యూరియా పక్కదారి పడుతుండగా.. రూ. 3 వేల కోట్ల సబ్సిడీ సొమ్ము అక్రమార్కుల జేబుల్లోకి వెళ్తోంది.

సబ్సిడీ యూరియా సరఫరాలో అక్రమాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం వేపపూత యూరియా (ఎన్‌సీయూ) వినియోగాన్ని తెరమీదకు తెస్తూ.. నూతన యూరియా విధానాన్ని ప్రకటించింది. దేశంలో 26 ఎరువుల కంపెనీలు వేపపూత యూరియాను తయారు చేస్తుండగా.. ఫ్యాక్టరీ ఉత్పత్తి సామర్థ్యంలో 100 శాతం వేప పూత యూరియా తయారీకి కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. గతంలో కేవలం 35 శాతం వేపపూత యూరియా తయారీకి అనుమతి వుండగా ప్రస్తుత నిబంధనల ప్రకారం.. ఫ్యాక్టరీ ఉత్పత్తి సామర్థ్యంలో కనీసం 75 శాతం వేపపూత యూరియా తయారీని తప్పనిసరి చేసింది.

**ఈ-నామ్ :**

దేశంలో ఏ వ్యవసాయ మార్కెట్లో చూసినా సరుకు ఎక్కువగా వచ్చినప్పుడు కొనుగోలుదారులు సిండికేట్‌గా మారడం, ధరలు విపరీతంగా తగ్గించడం రైతులు గొడవకు దిగడం, రోడ్డెక్కి ఆందోళనలు చేపట్టడం పరిపాటిగా మారింది. అధికారులు రంగప్రవేశం చేయడం, వ్యాపారులతో చర్చలు నిర్వహించడం, నామ మాత్రంగా ధర పెంచడం, మళ్లీ యథాతథంగా కొనుగోళ్లు నడవడం ఏటా అన్ని మార్కెట్లలోనూ కనిపించే దృశ్యాలే. ఇలాంటి చర్యలకు అడ్డుకట్ట వేసేందుకు సైతం కేంద్రప్రభుత్వం నడుం బిగించింది.

దేశంలోని అన్ని మార్కెట్లను ఒకే తాటి కిందికి తెచ్చింది. ధర విషయంలో రైతులు మోస పోకుండా పంట ఉత్పత్తులను అమ్ముకునేలా నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్ (ఈ-నామ్) విధానాన్ని కేంద్రం అమల్లోకి తెచ్చింది. 2016 ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా దేశ వ్యాప్తంగా జాతీయ మార్కెటింగ్ విధానాన్ని ప్రారంభించారు. కొత్తగా అమల్లోకి వచ్చిన ఈ-నామ్ విధానంతో దేశవ్యాప్తంగా ఒకే రకమైన మార్కెటింగ్ వ్యవస్థ అందుబాటులోకి వచ్చింది. దీని వల్ల కొనుగోలుదారుల మధ్య పోటీతత్వం పెరిగి అంతిమంగా రైతుకు లాభం జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈ జాతీయ మార్కెటింగ్ విధానంలో దేశవ్యాప్తంగా 585 మార్కెట్లను ఎంపిక చేశారు.

గతంలో ఏ మార్కెట్ పరిధి లో లైసెన్స్ తీసుకుంటే ఆ మార్కెట్ పరిధిలోనే వ్యాపారం నిర్వహించుకునే నిబంధన ఉంది. ఇప్పుడు నామ్ విధానంలో మాత్రం లైసెన్స్ ఎక్కడ తీసుకున్నా. దేశవ్యాప్తంగా ఏ మార్కెట్లోనైనా కొనుగోళ్లు చేసేలా మార్పులు చేశారు. దీంతో ఇతర ప్రాంతాల వ్యాపారులు కూడా కొనుగోళ్లకు వస్తారు. దీంతో వ్యాపారుల్లో పోటీతత్వం పెరిగి అంతిమంగా రైతుకు మేలు జరుగుతుంది. ఈ తరహా కొనుగోళ్ల వల్ల మార్కెట్లలో కొందరు వ్యాపారుల గుత్తాధిపత్యానికి తెరపడింది. ఈ జాతీయ మార్కెటింగ్ విధానం అమలు ఆద్యంతం ఆన్ లైన్లోనే సాగుతుంది. ఈ-నామ్‌లో మార్కెట్ యార్డులను అనుసంధానం ద్వారా ఏకీకృత లైసెన్స్ విధానం, ఒకేసారి మార్కెట్ ఫీజు వసూలు, ఆన్‌లైన్ వ్యాపార సదుపాయం కలుగుతుంది. వ్యవసాయ ఉత్పత్తుల ప్రమాణాలను ఎలక్ట్రానిక్ వేదికలో ప్రదర్శించడం ద్వారా వేర్వేరు ప్రాంతాల నుంచి వ్యాపారులు ఆన్‌లైన్‌లో వేలంలో పాల్గొనే వీలుంది. దీనివల్ల పోటీ పెరిగి ఉత్పత్తులకు మంచి ధరలు వస్తున్నాయి.

*తరువాయి 58వ పేజీలో*

# NATIONAL FISHERIES DEVELOPMENT BOARD

## *Towards Blue Revolution*



**NFDB Office Building, Hyderabad**

The National Fisheries Development Board (NFDB) was established in 2006 as an autonomous organization under the administrative control of the Department of Animal Husbandry, Dairying & Fisheries, Ministry of Agriculture and Farmers Welfare, Government of India to enhance fish production and productivity in the country and to coordinate fishery development in an integrated and holistic manner

### Objectives:

- To bring major activities relating to fisheries and aquaculture for focused attention and professional management.
- To coordinate activities pertaining to fisheries undertaken by different Ministries / Departments in the Central Government and also coordinate with the State / Union Territory Governments.
- To improve production, processing, storage, transport and marketing of the products of capture and culture fisheries through implementation of Blue Revolution (BR) Schemes.

### NFDB Partners:

- State Governments/ Union Territories.
- Fisheries Organizations of Government of India.
- Fisheries Research Institutes of ICAR.
- State Agricultural Universities/ Fisheries Colleges.
- Fisheries Cooperatives and Federations.
- Fishers, Fish Farmers, NGOs, Private Sector.

### Projects Assisted under BR:

- Development of marine fisheries: motorization, FRP boats, insulated boxes, safety of fishermen, vessel monitoring system.
- Promotion of mariculture: sea cage farming, seaweed cultivation, bivalve and pearl culture.
- Development of infrastructure and post-harvest operations.
- Assistance for fish transport infrastructure.
- Development of freshwater and brackishwater aquaculture.
- Coldwater fisheries and aquaculture.
- Development of waterlogged areas for aquaculture.
- Utilization of inland saline/alkaline waters for aquaculture.
- Inland capture fisheries in village ponds, tanks, riverine fisheries conservation, construction of fish landing centres, fish seed rearing units, finfish/freshwater prawn/trout culture.
- Integrated development of reservoirs.
- Establishing fish feed mills/plants.
- Installation of cages/pens in reservoirs and open water bodies.
- Recirculation aquaculture systems (RAS).
- Stocking fish fingerlings in *Beels*/ *Mauns/* wetlands.
- Creation of portal for advisory services to farmers on mobile and internet.
- Fish seed production including development of brood banks.
- Cold chain development.
- Training/skill development to fish farmers/ stakeholders in all activities related to both marine inland fisheries.

NFDB

## National Fisheries Development Board

(Dept. of Animal Husbandry, Dairying & Fisheries, Ministry of Agriculture, Government of India)
Fish Building, Pillar No. 235, PVNR Expressway, SVPNPA Post, Hyderabad-500 052
Phone: 040-2400 0201 / 2401 5553, Fax: 040-2401 5568 / 24015552
Email: info.nfdb@nic.in, Website: http://nfdb.gov.in
Toll Free Number: 1800 425 1660

*56వ పేజీ తరువాయి...*

## గ్రామీణ రైతాంగ వికాసానికి ప్రభుత్వ పథకాలు

### ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన

అతివృష్టి, అనావృష్టి, అకాల వర్షాలు, కరువులతో తల్లడిల్లుతున్న రైతాంగానికి ఊరటనిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని తీసుకొచ్చింది. 2016 జనవరి 13న కేంద్ర క్యాబినెట్ దీనికి ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద ఖరీఫ్ ఆహార ధాన్యాలు, నూనె గింజల పంటలకు రైతులు బీమా కంపెనీలు నిర్ణయించిన ప్రీమియంలో కేవలం 2 శాతం చెల్లిస్తే సరిపోతుంది. అదేవిధంగా రబీ ఆహారధాన్యాలు, నూనె గింజల పంటలకు బీమా కంపెనీలు నిర్ణయించిన ప్రీమియంలో కేవలం 1.5 శాతం చెల్లిస్తే చాలు. మిగిలిన ప్రీమియాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమానంగా భరిస్తాయి. 2016 జూన్ నుంచి ఈ పథకం అమల్లోకి వచ్చింది. ప్రకృ తి వైపరీత్యాలవల్ల జరిగిన పంట నష్టానికి పూర్తి బీమా అందిస్తారు. వాణిజ్య, ఉద్యాన పంటలకు రైతులు 5 శాతం ప్రీమియం చెల్లించాలని నిర్ణయించారు.

**పథకంలోని ముఖ్యాంశాలు :**

- పొలంలో పంటకు జరిగిన నష్టంతో పాటు, విత్తనాలు వేయలేకపోవడం, పంటకోత తర్వాత జరిగే నష్టాలకు, వరద ముంపు వంటి విపత్తులకు బీమా వర్తిస్తుంది. పంట నష్టం జరిగిందని తెలియగానే బీమా మొత్తంలో 25 శాతాన్ని నేరుగా రైతుల బ్యాంకుల ఖాతాల్లో జమచేస్తారు.
- క్లెయిమ్ సెటిల్ కోసం పంటనష్టాన్ని అంచనా వేయడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుతారు. స్మార్ట్‌ఫోన్‌ల ద్వారా పంటకోత సమాచారాన్ని ఫొటోలు తీసి, అప్‌లోడ్ చేస్తారు.
- బ్యాంకు రుణాలు తీసుకున్నవారు పంట బీమా చేయడం ప్రస్తుతం తప్పనిసరి. కొత్త పథకం కింద రుణం తీసుకున్నవారూ, తీసుకోనివారూ తమ అభీష్టం మేరకు బీమా చేయించుకోవచ్చు.
- ప్రభుత్వ రాయితీపై గరిష్ట పరిమితి లేదు. ప్రీమియం 90 శాతం ఉన్నప్పటికీ ప్రభుత్వం భరిస్తుంది.
- వచ్చే మూడేళ్ళలో మొత్తం పంటల విస్తీర్ణంలో బీమా కవరేజీని 50 శాతానికి పెంచనున్నారు. ఇందుకు ఏడాదికయ్యే రూ. 17,600 కోట్ల వ్యయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తాయి.

**పశుపోషణకు కేంద్ర పథకాలు :**

రైతులు కేవలం వ్యవసాయం మీదే ఆధారపడితే వారికి ఆదాయం సరిపోవడం లేదు. అందుకే పశు పోషణ మరింత ఆకర్షణీయంగా ఉండేలా ప్రభుత్వం కొత్తగా నాలుగు పథకాలను ప్రవేశపెట్టింది. ■

---

## మీకు తెలుసా?

### దిశ



పది సంవత్సరములలోపు వయసుగల పిల్లలకు, నాలుగు రకాల వైకల్యాలు గల దివ్యాంగులను పాఠశాల విద్యకు, “దిశ” సిద్ధం చేస్తుంది. National Trust Act కింద ప్రారంభించిన ఈ సంస్థ ఆటిజం, Cerebral Palsy, మానసిక వైకల్యం మరియు ఒకటి కన్నా ఎక్కువ వైకల్యాలు గల బాలల సంక్షేమం కోసం పనిచేస్తుంది. పుట్టుకతోనే లోపాలు గల బాలలకు ప్రారంభం నుండి, వైద్య సేవలు, శిక్షణ, అలాంటి పిల్లలు గల కుటుంబాలకు అవసరమైన సేవలను అందిస్తుంది. ఈ పథకం కింద దివ్యాంగుల ఏ సంస్థ అయినా, దివ్యాంగుల తల్లితండ్రుల సంస్థ అయినా, ఏదేని స్వచ్ఛంద సంస్థ అయినా నేషనల్ ట్రస్ట్ వద్ద రిజిస్టర్ చేసుకోవచ్చు. అలా రిజిస్టర్ అయిన సంస్థలకు ప్రారంభానికీ, నిర్వహణకు అవసరమైన నిధులను ట్రస్ట్ అందచేస్తుంది. అలా సహాయం పొందిన సంస్థలు రోజుకు కనీసం నాలుగు గంటలైనా అలాంటి పిల్లలకు ఆశ్రయం కల్పించి, వారి వారి వయసుకు తగిన శిక్షణ అందించాలి. ఒక్కొక్క కేంద్రంలోనూ కనీసం 20-26 మంది పిల్లలకు ఆశ్రయం కల్పించాలి. ఈ కేంద్రాలు, పిల్లల ప్రత్యేక వైద్యులను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలి. పిల్లలకు తగిన విద్యాబుద్ధులు నేర్పించడానికి అవసరమైన సిబ్బందిని కూడా కేంద్రాలు నియమించుకోవాలి, వీరి జీతభత్యాలను ట్రస్ట్ అందచేస్తుంది. ఈ కేంద్రాలలో దివ్యంగా పిల్లల తల్లితండ్రులకు కూడా కౌన్సిలింగ్ సౌకర్యం ఉండాలి. పిల్లలను వారి ఇంటి నుండి తీసుకు రావడానికి అవసరమైతే తగిన వాహన సౌకర్యం కూడా కల్పించాలి.


యోజన పాఠకులకు పంపిణీదారులకు,
శ్రేయోభిలాషులందరికీ స్వాతంత్ర్యదినోత్సవ
శుభాభినందనలు
15th August
Happy
Independence Day

Publishing date 1 August 2018
Posting on 2 - 3 August 2018
Yojana (Telugu) August 2018

RNI Regd. No 37729/80
Regd. No. H/SD-512/2018-20




NMDC 60 DIAMOND JUBILEE ECO FRIENDLY MINER

NMDC: 60 years of excellence

NMDC
Going for
DIAMOND

NMDC has triumphantly entered the Diamond Jubilee year with a string of laudable achievements. The company's remarkable growth in these six decades is a testament to its strong fundamentals.

Your faith and support has enabled us to scale new peaks.

- Making NMDC one of the best performing Navratna PSEs of the country.
- Making NMDC the single largest and low cost producer of iron ore in India.
- Making us proud for being part of social and economic development in association with both State and Central Governments.
- NMDC sincerely thanks all its investors for showing confidence during its OFS which is subscribed by almost six hundred percent.

Celebrating its Diamond Jubilee year with immense pride, NMDC re-dedicates itself with a fresh zeal and renewed enthusiasm, energy and strategy to achieve greater heights in delivering value for all its Stakeholders.

**NMDC Limited**
(A Government of India Enterprise)
'Khanij Bhavan', 10-3-311/A, Castle Hills,
Masab Tank, Hyderabad-500 028
**website: www.nmdc.co.in**

@nmdclimited | @nmdclimited

Eco-friendly Miner

Printed & Published by Mrs. Sadhana Rout, Director General and Head on behalf of the Publications Division, Ministry of I & B, Govt. of India. and Printed at Prakhya Art Printers Pvt. Ltd. 1-8-724/A/31, Vegetable Market Street, Nallakunta, Hyderabad - 500 044. E-mail: print@prakhyaarts.com and Published at Yojana (Telugu), 205, 2nd Floor, C.G.O. Towers, Kavadiguda, Hyderabad - 500 080. Senior Editor: Vijayakumar Vedagiri, Tel: 040-27546314